శంభో మహాదేవ

# 2015 - 2016 - దినచర్య

## మార్చి - 2015

**22 –** వివాదాస్పదమైన విషయాలను పరిశీలించుకోవడానికి అనుకూలమైన రోజు.
**23 –** శుభకార్యాలకు సంబంధించిన ప్రయత్నాలకు మంచిరోజు.
**24 –** శ్రీ మహాలక్ష్మీదేవి కరుణాకటాక్షములు పొందడానికి మంచిరోజు.
**25 –** వృత్తి, విద్యాకోర్సులకు సంబంధించిన అంశాలకు అనువైన రోజు.
**26 –** సూర్య భగవానుడిని పూజించండి. సూర్యాష్టకం పఠించండి.
**27 –** శనీశ్వరునికి తైలాభిషేకం చేయించుటకు, కాలభైరవ తంత్రం ఆచరించుటకు మంచిరోజు.
**28 –** రామాయణ గ్రంథ పారాయణ ప్రారంభించుటకు, శ్రీ సీతారామకళ్యాణం చేయించుటకు విశేషమైన రోజు.
**29 –** ఆర్థికపరమైన లావాదేవీలకు అనుకూలమైన రోజు.
**30 –** రాజకీయ వ్యాపార సంబంధమైన ఆంతరంగిక సమాలోచనలకు మంచిరోజు.
**31 –** మధ్యవర్తి పరిష్కారాలకు అనుకూలమైన రోజు.

## ఏప్రిల్ - 2015

**01 –** ఔషధాలు సేవించడానికి ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకొనుటకు మంచిరోజు.
**02 –** మీకు నచ్చిన వ్యక్తిని ఆదర్శంగా తీసుకుని అదే బాటలో ప్రయాణించు యత్నములకు మంచిరోజు.
**03 –** మీ పరోక్షమునందు జరుగుతున్న పనులను గమనించుటకు, కఠినంగా ప్రవర్తించి హెచ్చరించుటకు మంచిరోజు.
**04 –** ప్రపంచశాంతికై దైవ ప్రార్థనలు చేయండి.
**05 –** ఉద్యోగము, విద్య ఇతర అప్లికేషన్స్‌కు అవసరమైన జత చేయాల్సిన డిడిలు చెల్లింపుకు మంచి రోజు.
**06 –** శ్రీ మహాలక్ష్మీదేవి కరుణాకటాక్షములు పొందడానికి మంచిరోజు.
**07 –** ఔషధ వ్యాపార ప్రారంభమునకు, చెడు వ్యసనాలు మానుకొనుటకు మంచిరోజు.
**08 –** శారీరక సౌందర్యం కొరకు ఆకర్షణ కలిగించు చిట్కాలను ఉపయోగించుటకు మంచి రోజు.
**09 –** వ్యతిరేక ప్రచారంను తిప్పికొట్టుటకు, ఎదుర్కొనుటకు అనువైన రోజు.
**10 –** గోప్యంగా ఆత్మీయ వర్గముల వారికి సహాయం చేయుటకు మంచిరోజు.
**11 –** రావాల్సిన ఋణ వసూలుకు ప్రయత్నించుటకు ఇవ్వవలసిన వారికి సర్దిచెప్పుటకు అనువైన రోజు.
**12 –** నూతనమైన వ్యాపార విషయములకు, భాగస్వాముల వ్యవహారములకు, విషయ చర్చలకు, పనులు పురమాయించుటకు మంచిరోజు.
**13 –** జల సంబంధమైన విషయాలు మరియు వ్యాపార ప్రయాణంలో జాగ్రత్త చేయుటకు మంచిరోజు.
**14 –** విజ్ఞాన సంబంధిత విషయములకు కళారంగములలో ఆధిపత్య యత్నములకు మంచి రోజు.
**15 –** ప్రజలకు హాని కలిగించే వ్యక్తులు, సంస్థలు మరియు ఇతరత్రా అంశముల పరిష్కారములకు అనువైన రోజు.
**16 –** సుదూర ప్రాంతముల యందున్న వారి కొరకు ఫోన్స్ ద్వారా సహాయం, సందేశం అందించుటకు మంచిరోజు.
**17 –** శివారాధనకు, శివాలయంలో రుద్రాభిషేకం చేయించుటకు అనువైన రోజు.
**18 –** స్థిరాస్తుల కొనుగోలుకు, సన్నిహితులకు బహుమతులను ఇవ్వడానికి అనుకూలమైన రోజు.
**19 –** హనుమాన్ చాలీసా పఠించండి. ముఖ్య విషయంలో మీ అభిప్రాయం నెగ్గుతుంది.
**20 –** ఇతరుల అభిప్రాయాలను ప్రకటించడానికి మీరు ఎలాంటి వ్యాఖ్యానాలు చేయవద్దు. ప్రత్యర్థి వర్గం తప్పును వెంటనే మీకు అనుకూలంగా మలచుకునే యత్నాలు చేయవద్దు.
**21 –** శ్రీ మహాలక్ష్మీదేవి కరుణాకటాక్షములు పొందడానికి మంచిరోజు.
**22 –** నమ్మకస్తులైన ఆంతరంగిక వర్గానికి ముఖ్య కార్యభారం అప్పజెప్పడానికి వాగ్దానాలు గుర్తు చేసి ఇతరుల ద్వారా ప్రయోజనాలు సాధించుకోవడానికి మంచి రోజు.
**23 –** వివాదాస్పద వ్యక్తులకు, మంచి మాటలు చెప్పి మీ దారికి తెచ్చుకోవడానికి చెడ్డమాటలు తిప్పికొట్టడానికి అనుకూలమైన రోజు.
**24 –** మరచిపోయిన మంచి విషయాలు గుర్తుకు తెచ్చుకోండి. ఉపయుక్తమైన ఆలోచన తడుతుంది.
**25 –** సాయంత్రం శుభకార్య చర్చలకు, వ్యవహారాలకు ఆర్థిక సహాయం గూర్చి ప్రయత్నాలకు మంచిరోజు.
**26 –** ముఖ్య నిర్ణయాలు వద్దు. మనోబలం వీలైనంతవరకు పెంచుకోవడం కొరకు దైవ ప్రార్థన ఉత్తమము.
**27 –** రాత్రి ప్రయాణాలను వాయిదా వేయడం మంచిది.
**28 –** గతంలో వదిలేసిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించుటకు మంచిరోజు.
**29 –** గతంలో ప్రయత్నించి వదిలి వేసిన ఉన్నత విద్యా ప్రయత్నాలను పునః ప్రారంభించుటకు మంచిరోజు.
**30 –** మీ అవసరాలకు ఉపయోగపడే వ్యక్తులతోటి మీ పై అధికారుల, పెద్దల తోటి సంబంధ, బాంధవ్యాలను పెంపొందించుకోవడానికి మంచి రోజు.

**సముద్రంలోని అలలనైనా నియంత్రించవచ్చుకానీ మనస్సులో మెదిలే కోరికలను నియంత్రించడం చాలా కష్టం.**

## మే - 2015

**01 –** సింహాచలం, యాదగిరి గుట్ట, అహోబిలం క్షేత్ర దర్శనం చెప్పదగినవి.
**02 –** కొనుగోళ్ళకు సంబంధించిన చర్చలకు అనుకూలం.
**03 –** బుద్ధపూర్ణిమ. స్త్రీలకు సంబంధించిన విషయాలకు దూరంగా ఉండటం మంచిది. కలువ పూలతో లక్ష్మీదేవి అమ్మవారిని పూజించవలసిన రోజు.
**04 –** ఉపయోగపడే ప్రయోగాలు, రాయబారాలకు అనుకూలం.
**05 –** జలసంబంధిత విషయాలకు అనుకూలం. వాహన మార్పుకు ఈ రోజు వద్దు.
**06 –** న్యాయపోరాటానికి, అవినీతి విషయాలు వెలుగులోకి తేవడానికి అనుకూలం.
**07 –** వాగ్దానాలు, హోదాలు తీసుకోవడానికి అనుకూలం.
**08 –** దైవకార్యాలకు, కష్టతరమైన పనులు సాధించడానికి అనుకూలం.
**09 –** దీర్ఘకాలం గుర్తుండిపోయే పనులు చేయడానికి అనుకూలం.
**10 –** స్వల్పకాలిక ప్రయోజనాలు సాధించడానికి మంచిరోజు.
**11 –** పిల్లలు, స్త్రీలు, వృద్ధుల విషయాలపై మంచి నిర్ణయాలు అమలు చేయడానికి అనువైన రోజు.
**12 –** ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకుల ద్వారా మీ పనులు సాధించుకోవడానికి మంచిరోజు.
**13 –** శ్రీ హనుమజ్జయంతి మంచి పనులు, ఆరోగ్య సూత్రాలు పాటించడానికి దైవ కార్యాలకు విశేషించి శ్రీ ఆంజనేయస్వామివారికి ఆకుపూజ, హనుమాన్ చాలీసా ప్రారంభించడానికి అనుకూలమైన రోజు.
**14 –** మీ వర్గాన్ని బలోపేతం చేసుకోవడానికి జారిపోయే వర్గాన్ని చేజారకుండా చూసుకోవడానికి అనుకూలం.
**15 –** రావాల్సిన ప్రయోజనాలకు, అందవలసిన సొమ్ముకై ప్రయత్నాలు ముమ్మరం చేయడానికి అనుకూల కాలం.
**16 –** శివారాధనకు, శివాలయంలో రుద్రాభిషేకం చేయించుటకు అనువైన రోజు.
**17 –** మారు బేరానికి సంబంధించిన లావాదేవీలకు ఉత్తమమైన రోజు.
**18–** ఔషధ మొక్కలు, వనమూలికలకు సంబంధించిన విషయాలకు అనుకూలమైన రోజు.
**19 –** బిల్లుల చెల్లింపులో మీ వాదన వినిపించడానికి కంప్లయింట్స్ ఇవ్వడానికి, నష్టం భర్తీ చేసుకునే యత్నాలకు అనుకూలం.
**20 –** మొండి వాళ్ళకు నచ్చజెప్పడానికి అనుకూల కాలము.
**21 –** ప్రయాణాలు, రాయబారాలు, రహస్య సంప్రదింపులకు అనుకూలం.
**22 –** ప్రకటనలకు, ప్రచారానికి, భూ విక్రయ విషయములకు అనుకూలం.
**23 –** శ్రీ ఆంజనేయ స్వామివారికి ఆకుపూజ, హనుమాన్ చాలీసా ప్రారంభించడానికి, శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారికి పాలాభిషేకం చేయించుటకు మంచి రోజు.
**24 –** కాలయాపన చేయడానికి అందుకు అవసరమైన వ్యూహరచనకు మంచిరోజు.
**25 –** ప్రయోజనం చేకూర్చే దూరప్రాంత లేఖలకు మంచిరోజు.
**26 –** కార్యక్రమాలు, మీ నిర్ణయాలు సక్రమంగా అమలు జరిగే విధంగా జాగ్రత్త వహించడానికి అనుకూలమైన రోజు.
**27 –** వివాదాస్పద విషయాలకు దూరంగా ఉండుట, నిర్ణయాలు తెలియజేయకపోవడం మంచిది.
**28 –** రాజకీయనాయకులను కలవడానికి, ముఖ్యమైన చర్చలు జరుపడానికి మంచిరోజు. లిఖిత పూర్వకంగా వద్దు.
**29 –** ప్రజా సమీకరణకు, ఉద్యమములకు, వాస్తవాలు తెలియజేసే ప్రజా చైతన్యం కలిగించడానికి అనువైన రోజు.
**30 –** వైరి వర్గాన్ని ఎండగట్టడానికి, పరోక్షంగా మీ పరపతిని పెంచుకోవడానికి అనువైన రోజు.
**31 –** ఇక వృధా అనుకొని మధ్యలో ఆపేసిన పనులను ప్రారంభించుటకు ఫలితాలను, సాధించడానికి అనుకూలమైన రోజు.

## జూన్ - 2015

**01 –** మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి, చిన్ననాటి మిత్రులతో గడపడానికి మీకు ఇష్టమైన పుణ్యక్షేత్రాలను సందర్శించుకొనడానికి అనుకూలమైన రోజు.
**02 –** సాంకేతిక విద్య, న్యాయ విద్య మొదలగు విషయాలపై నిర్ణయాలు తీసుకోవడానికి అనుకూలమైన రోజు.
**03 –** ముఖ్యమైన పనులకు, దైవకార్యాలకు అనుకూలం. అనవసరమైన వ్యక్తులకు మీ కార్యక్రమాలు తెలియజేయవద్దు.
**04 –** అపనిందలకు భయపడకుండా ఇతరుల విమర్శలకు తగిన సమాధానం చెప్పడానికి అనుకూలమైన రోజు.
**05 –** కార్యక్రమాలను, ముఖ్యమైన విషయాలను సక్రమంగా నడిపించగల వ్యక్తులను ఎంచుకొనడానికి అనుకూలమైన రోజు.
**06 –** సభలు, సమావేశాలు, బహిరంగ చర్చలకు అనుకూలమైన రోజు. శనికి తైలాభిషేకం చేయించండి.
**07 –** విద్యాసంబంధమైన, ఆర్థిక సంబంధమైన విషయాలకు అందుకు సంబంధించిన చర్చలకు అనుకూలమైన రోజు.
**08 –** వ్యక్తిగత ప్రాముఖ్యతను పెంచుకొనడానికి చేసే ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.
**09 –** మీ పరోక్షంలో మీపై నేరాలు చెబుతున్న వారిని గమనించి వారిపై తగిన చర్యలు తీసుకొనడానికి అనుకూలమైన రోజు.
**10 –** పిల్లలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి అనుకూలమైన రోజు.
**11 –** ముఖ్యమైన విషయాల గురించి వయోవృద్ధులతో చర్చించుటకు అనుకూలమైన రోజు.
**12 –** ముఖ్యమైన వ్యవహారాలను త్వరితగతిన పూర్తి చేయడం వలన మేలు కలిగే రోజు.
**13 –** సంతాన విషయమై శ్రద్ధ తీసుకొనడానికి, సమీక్షించడానికి అనుకూలమైన రోజు.

**14 –** శివారాధనకు, శివాలయంలో రుద్రాభిషేకం చేయించుటకు అనువైనరోజు.
**15 –** సెంటిమెంటుకు సంబంధించిన కార్యక్రమాలు పాటించడానికి, ప్రారంభించడానికి అనుకూలమైన రోజు.
**16 –** అమ్మకానికి సంబంధించిన చర్చలు వాయిదా వేయండి. కొనుగోలుకు ప్రాధాన్యత నివ్వండి.
**17 –** జమాఖర్చులు, పద్దులు సరిచూసుకోండి. అధికారుల వల్ల ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించండి.
**18 –** శుభకార్యాలకు సంబంధించిన విషయాలలో మీ అభిప్రాయాలు వెల్లడించడానికి అనుకూల మైన రోజు.
**19 –** ముఖ్యమైన నిర్ణయాలు వద్దు. వీలైనంత మనోబలం పెంచుకోండి. ఎదుటివారి వివరాలు సంపూర్ణంగా గ్రహించండి.
**20 –** సమాచార లోపాలను సవరించుకోవడానికి, లేఖలు వ్రాయడానికి, చిన్నచిన్న తప్పులను సవరించుకోవడానికి అనుకూలమైన రోజు.
**21 –** ప్రభుత్వ సంబంధమైన అనుకూల ఉత్తర్వులు సాధించటానికి అనుకూలమైన రోజు.
**22 –** ముఖ్యమైన వ్యక్తులను ఏకాంతంగా కలవడానికి, సమస్యల పరిష్కారానికి చేయు చర్చలకు అనుకూలమైన రోజు.
**23 –** స్త్రీలకు సంబంధించిన వివాదాలలో తలదూర్చవద్దు.
**24 –** సహోదర వర్గం సహాయ సహకారాలతో ముఖ్య నిర్ణయాలు తీసుకోవడానికి అనుకూలమైన రోజు.
**25 –** వివాహాది శుభకార్య చర్చలు వాయిదా వేయవలసిన రోజు.
**26 –** భద్రకాళీ అమ్మవారిని పూజించండి. గృహంలో వ్యాపార ప్రదేశంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.
**27 –** విడిపోయిన వ్యక్తులను కలవడానికి అందుకు చేసే పనులకు అనుకూలమైన రోజు.
**28 –** ముఖ్యమైన పనులకు, దైవకార్యాలకు అనుకూలం. అనవసరమైన వ్యక్తులకు మీ కార్యక్రమాలు తెలియజేయవద్దు. మంచిపని అయినా గోప్యంగా ఉంచండి.
**29 –** వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి అనుకూలమైన రోజు.
**30 –** మీకు లభించవలసిన సౌకర్యాలు సాధించుకొనడానికి పరపతి ఉపయోగించుటకు అనుకూలమైన రోజు.

## జూలై - 2015

**01 –** దుర్వ్యసనాలకు స్వస్తి చెప్పి క్రమశిక్షణాయుతమైన చర్యలను అమలు చేయడానికి అనుకూలమైన రోజు.
**02 –** వ్యాపారపరమైన చర్చలు జరపడానికి, ఆర్థిక లావాదేవీలకు అనుకూలమైన రోజు. విష్ణుసహస్రనామ పారాయణ చేయవలసిన రోజు.
**03 –** గోప్యముగా అభ్యర్థనలను, రాయబారములను చేయటానికి అనుకూలమైన రోజు.
**04 –** ముఖ్య ప్రయాణాలను వీలైతే వాయిదా వేసుకోండి. నమ్మకస్తులను ఆ కార్యక్రమాలకు పంపవచ్చు.
**05 –** శ్రీ మహాగణపతికి పాలాభిషేకం చేయించండి. రహస్య సమాచారం రాబట్టడానికి అనుకూలమైన రోజు.
**06 –** నూతన సిబ్బందిని నియమించుకొనుటకు, బాధ్యతలను అప్పజెప్పుటకు, మార్పులకు మంచిరోజు.
**07 –** గురువులను సత్కరించవలసిన రోజు. ఎగుమతి, దిగుమతి వ్యాపారములలో గల వారు వారి భాగస్వాముల నిజాయితీని పరిశీలించుకొనుటకు మంచిరోజు.
**08 –** పొరపాటులను చేయవద్దని హెచ్చరించుటకు, రహస్య రాజకీయ సమాలోచనలకు మంచిరోజు.
**09 –** దానధర్మాలు చేయడానికి మంచిరోజు.
**10 –** సుదూరప్రాంత విషయములలో నిర్ణయాలు తీసుకొనుటకు మంచిరోజు.
**11 –** శ్రీ మహాగణపతికి పాలాభిషేకం చేయించండి. రహస్య సమాచారం రాబట్టడానికి అనుకూలమైన రోజు.
**12 –** శుభకార్యాలకు సంబంధించి ఆత్మీయులతో నిర్ణయాలు చేయడానికి అనుకూలమైన రోజు.
**13 –** ఋణసంబంధమైన విషయాలకు, అందుకు సంబంధించిన చర్చలకు అనుకూలమైన రోజు.
**14 –** మాట వినని వారికి, న్యాయము చేయుటకు ఇష్టపడని వారికి చిట్టచివరి ప్రయత్నముగా విషయములను వివరించుటకు మంచిరోజు.
**15 –** రాజకీయపరమైన చర్చలకు, అనారోగ్య నివారణ చర్చలకు, నిర్ణయములకు మంచిరోజు.
**16 –** సహోదర వర్గంతో విషయ వ్యవహారాలను పరిష్కరించుకోవడానికి అనుకూలమైన రోజు.
**17 –** వ్యాపారపరమైన విషయాలకు, ముఖ్యమైన అధికారులను కలవడానికి అనుకూలమైన రోజు.
**18 –** పూరీ జగన్నాథుని దర్శించుకోవడం అత్యంత పుణ్యదాయకం.
**19 –** ఆంతరంగిక జనసమీకరణకు అనుకూలమైన రోజు.
**20 –** మీ మీద వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వటానికి అనుకూలమైన రోజు.
**21 –** ఆభరణాలు, డాక్యుమెంట్స్ భద్రత గురించి జాగ్రత్త వహించవలసిన రోజు.
**22 –** పలుకుబడి ఉపయోగించి పనులు సాధించుకోవడానికి అనుకూలమైన రోజు.
**23 –** ముఖ్యమైన పనులకు, దైవకార్యాలకు అనుకూలం. అనవసరమైన వ్యక్తులకు మీ కార్యక్రమాలు తెలియజేయవద్దు. మంచిపని అయినా గోప్యంగా ఉంచండి.
**24 –** విందులు, వినోదాల ద్వారా పరిచయాలు బలపరచుకోవడానికి అనువైన రోజు.
**25 –** వివాదాస్పదంగా ఉన్న, అనుమానాస్పదంగా ఉన్న లెక్కలను పరిశీలించుకోవడానికి అనుకూలమైన రోజు.

**26 –** యోగాభ్యాసాలు, ఆరోగ్యం పెంపొందించుకొనేందుకు చేసే ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.

**27 –** విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి. రాయబారం నడిపి వివాదాలు తెర దించడానికి అనుకూలమైన రోజు.

**28 –** కుటుంబ వ్యవహారాలను పరిశీలించి, అవసరమైన నిర్ణయాలు తీసుకోవడానికి అనువైన రోజు.

**29 –** దూరప్రాంత ప్రయాణ యత్నాలకు, వ్యాపార సంబంధమైన విషయాలు చర్చించడానికి

**30 –** ప్రత్యర్థుల వ్యూహానికి ప్రతి వ్యూహం రచించడానికి అనువైన రోజు.

**31 –** ప్రత్యర్థుల వ్యూహములను న్యాయబద్ధంగా అధికారుల ద్వారా తిప్పికొట్టుటకు మరియు ప్రతివ్యూహములు అమలు చేయుటకు మంచిరోజు.

## ఆగస్టు - 2015

**01 –** శ్రీ మహాగణపతికి పాలాభిషేకం చేయించండి. రహస్య సమాచారం రాబట్టడానికి అనుకూలమైన రోజు.

**02 –** కళాసాంస్కృతిక అంశాలకు అనుకూలమైన రోజు.

**03 –** రహస్య పద్దులకు, పంపకాలకు భాగస్వామ్య విషయాలకు అనుకూలమైన రోజు.

**04 –** ఇరువర్గాలతో చర్చించి విషయాలను సానుకూలపరచడానికి అనుకూలమైన రోజు.

**05 –** ముఖ్యకార్యక్రమాలు, శుభకార్యాలు ప్రారంభించడానికి అనుకూలమైన రోజు.

**06 –** ముఖ్యమైన విలువైన వస్తువుల కొనుగోలుకు అనుకూలమైన రోజు.

**07 –** శుభకార్యాలకు సంబంధించి మీకు అందిన సమాచారం సరియైనదో ! కాదో ! తెలుసు కోవడానికి అనుకూలమైన రోజు.

**08 –** నమ్మకద్రోహం చేసిన వారిపై కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి, వైరివర్గంలోని భేదాభిప్రాయాలను సానుకూలంగా మలచుకోవడానికి మంచి రోజు.

**09 –** నమ్మకద్రోహం చేసిన వారిపై కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి, వైరివర్గంలోని భేదాభిప్రాయాలను సానుకూలంగా మలచుకోవడానికి మంచి రోజు.

**10 –** మీకు రావలసిన, గుర్తింపు ఇవ్వని అధికారులతో ముఖాముఖి చర్చించి విషయం పరిష్కరించుకోవడానికి అనుకూలమైన రోజు.

**11 –** కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టులు, మీకు రావలసిన బిల్లులు మొదలగు విషయాల గురించి ప్రయత్నించడానికి అనుకూలమైన రోజు.

**12 –** శివాలయంలో రుద్రాభిషేకం చేయించండి. శివానుగ్రహం పొందండి. ఆర్థికపరమైన అంశాలకు, ఋణాలకు, అనుకూలమైన రోజు.

**13 –** అలవాట్లలో ఆరోగ్య సూత్రాలలో మార్పులు చేసుకోవడానికి అనుకూలమైన రోజు.

**14 –** ఆంతరంగిక సిబ్బందిని నియమించుకోవడానికి, ఇతరులు చేస్తున్న దుబారాను అరికట్టడానికి అనుకూలమైన రోజు.

**15 –** ఇష్టంలేని బాధ్యతలను విరమించుకోవడానికి అందుకు సంబంధించిన నిర్ణయాలు ప్రకటనలు చేయడానికి అనుకూలమైన రోజు.

**16 –** సహోదర వర్గం విషయాలకు, సానుకూల చర్చలకు అనుకూలమైన రోజు.

**17 –** దీర్ఘకాలికంగా వేధిస్తున్న అసాంఘిక వ్యక్తుల దుశ్చర్యల గురించి ఉన్నతాధికారులకు తెలియజేయడానికి అనుకూలమైన రోజు.

**18 –** శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి పాలాభిషేకం చేయించండి. వ్యాపారపరమైన రహస్యాలు బయటపడకుండా రహస్యమైన నిర్ణయాలు, పద్ధతులు అమలు చేయడానికి అనుకూలమైన రోజు.

**19 –** స్త్రీలతో ఉన్నటువంటి విభేదాలు పరిష్కరించుకోవడానికి, కుటుంబంలో ఐకమత్యత సాధించడానికి అనుకూలమైన రోజు.

**20 –** శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి పాలాభిషేకం చేయించండి. ఆదిత్య హృదయము, సూర్యాష్టకం పఠించవలసిన రోజు.

**21 –** వస్తుభద్రత, ఆభరణాల భద్రత, ఇన్సూరెన్సు విషయాలు పునఃపరిశీలించడానికి అనుకూల మైన రోజు.

**22 –** ఆహారధాన్యాలకు సంబంధించిన విషయాలు చిరకాలం గుర్తుండే మంచిపనులు చేయడానికి అనుకూలమైన రోజు.

**23 –** సమర్థులైన స్త్రీలకు కొన్ని బాధ్యతలు అప్పగించడానికి అనుకూలమైన రోజు.

**24 –** పేదలకు, వృద్ధులకు అనాథాశ్రమాలకు సహాయ సహకారాలు అందించవలసిన రోజు.

**25 –** ముఖ్యమైనటువంటి కరస్పాండెన్స్‌కు అనుకూలమైన రోజు. ఆర్థికపరమైన అంశాలు అంచనాలకు అనుకూలమైన రోజు.

**26 –** మీ ఇబ్బందులను ఏకరువు పెట్టి ప్రయోజనాలు సాధించుకొనడానికి అనుకూలమైన రోజు.

**27 –** సాంస్కృతిక, రాజకీయ, జలసంబంధిత విషయాలకు, విదేశీయాన విషయాలకు అనుకూల మైన రోజు.

**28 –** వరలక్ష్మీవ్రత సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించవలసిన రోజు. నూతన వ్యాపార ప్రారంభానికి అనుకూలమైన రోజు.

**29 –** శనికి తైలాభిషేకం చేయించండి. సంతాన విషయమై శ్రద్ధ తీసుకొనడానికి, సమీక్షించడానికి అనుకూలమైన రోజు.

**30 –** స్త్రీలకు సంబంధించిన వివాదాలలో తలదూర్చవద్దు.

**31 –** ప్రజా సంబంధములను పెంచుకొనుటకును, ఆకర్షణ ప్రధానమైన కార్యక్రమములకు, అన్ని యత్నములను చేయుటకును మంచిరోజు.

## సెప్టెంబరు- 2015

**01 –** ఆరోగ్య సూత్రాలు పాటించడానికి దైవ కార్యాలకు విశేషించి శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఆకుపూజ, హనుమాన్‌చాలీసా ప్రారంభించడానికి అనుకూలమైన రోజు.

**02 –** శ్రీమహాగణపతికి పాలాభిషేకం చేయించండి. రహస్య సమాచారం రాబట్టడానికి అనుకూలమైన రోజు.

**03 –** సెంటిమెంట్‌కు వ్యతిరేకంగా ఏ పనీ చేయవద్దు, పెండింగ్‌లో ఉన్న కరస్పాండెన్స్‌లపై దృష్టి సారించుటకు అనువైన రోజు.

**04 –** ఫిర్యాదులు, అర్జీలు పునః పరిశీలించుటకు వాటిపై తగిన నిర్ణయం తీసుకొనుటకు అనువైన రోజు.

**05 –** శ్రీ కృష్ణుడిని అర్చించుటకు గీతాపారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ చేయడానికి అత్యుత్తమైన రోజు.

**06 –** స్పెక్యులేషన్, నూతన కార్యక్రమాలలో భాగస్వాములను చేర్చుకొనుటకు అనువైన రోజు.

**07 –** చెరుకురసంతో శివార్చన ఉత్తమం. రాయబారం నడిపి వివాదాలు తెరదించడానికి అనుకూలమైన రోజు.

**08 –** నూతన అవకాశాల కోసం ప్రయత్నించుటకు అనువైన రోజు.

**09 –** ఋణం ఇవ్వద్దు. వివాదాస్పద వ్యవహారాలు మరింత జటిలం చేయక స్వయంగా పరిష్కరించుకొనడానికి అనువైన రోజు.

**10 –** ఇతరులకు వస్తు, వాహనాలు ఇవ్వద్దు. చేతికి వచ్చిన కాగితాలను తీసుకొనడానికి వాయిదా వేయవద్దు.

**11 –** శివారాధనకు, శైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుటకు అనువైన రోజు. సముద్రశాంతికై శివుని ప్రార్థించవలసిన రోజు.

**12 –** అదనపు ఆదాయ మార్గాల అన్వేషణకు, ప్రయత్నాలకు అనువైన రోజు. శాంతి భద్రతలకై ప్రార్థనలు.

**13 –** న్యాయ పోరాటానికి, అవినీతి భాగవతాలు వెలుగులోకి తేవడానికి అనువైన రోజు.

**14 –** వీసా ప్రయత్నాలకు – విదేశీ వ్యవహారాలను చర్చించుటకు అనువైన రోజు.

**15 –** బంధుమిత్రుల పురోగతికి సంబంధించి సమాచారం సేకరించడానికి మంచిరోజు.

**16 –** విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి. దానధర్మాలు చేయడానికి, వైష్ణవాలయాలను సందర్శించడానికి మంచిరోజు.

**17 –** "అన్ని కార్యక్రమములు, విజయవంతము కావాలి" అని శుభసంకల్పముతో గణపతిని పూజించుటకు మంచిది. మంత్రోపదేశము ఉన్నవారు గణపతి చతురావృత్తి తర్పణ చేయవలెను.

**18 –** మీ వర్గాన్ని బలోపేతం చేసుకోవడానికి జారిపోయే వర్గాన్ని చేజారకుండా చూసుకోవడానికి అనుకూలం.

**19 –** శనికి తైలాభిషేకం చేయించండి. (సర్వరక్షా చూర్ణంతో స్నానం చేయండి).

**20 –** సుదర్శన కవచ పారాయణ ఆరంభించుటకు అనువైన రోజు.

**21 –** ఆత్మరక్షణ కొరకు తంత్రములు అనుసరించటానికి అనువైన రోజు. (సర్వరక్షా చూర్ణంతో స్నానం చేయండి).

**22 –** వృత్తి, ఉద్యోగాలలో తగు జాగ్రత్తలు తీసుకొనడానికి మంచి రోజు.

**23 –** సెంటిమెంట్‌గా భావించే విషయాలను అమలు పరచి సాంప్రదాయాలను పాటించవలసిన రోజు.

**24 –** నదీ స్నానం చేయుటకు మంచిరోజు.

**25 –** నూతన కార్యక్రమాలు ప్రారంభించుటకు, అదిత్య హృదయ పారాయణకు అనువైన రోజు.

**26 –** శనికి తైలాభిషేకం చేయించండి. కాలభైరవాష్టకం పఠించండి.

**27 –** వాహనాల అమ్మకాలను, ఋణాలు ఇవ్వడం వాయిదా వేయడం మంచిది. భూ సూక్తం పఠించాలి.

**సెప్టెంబరు 28 మహాలయా పక్షాలు ప్రారంభం. సెప్టెంబరు 28 నుండి అక్టోబరు 12వ తేదీ మహాలయా అమావాస్య వరకు శాస్త్రపరంగా సూచనలు చేసే స్వేచ్ఛ లేదు. దేశ శాంతికి, ప్రపంచ శాంతికి, దైవ ప్రార్థనలు చేయడానికి సమయం కేటాయించండి.**

## అక్టోబరు - 2015

**13 –** దేవీ నవరాత్రులు ప్రారంభం. కనకదుర్గ పారాయణ, చండీ హోమం చేయుటకు ఉత్తమమైన రోజు.

**14 –** వెంటనే ఫలితాలు వెలువడే కార్యకలాపాలుగాని, వ్యాపార విషయాలకు గాని అనుకూలమైన రోజు.

**15 –** వాహనాల విషయంలో ఒక నిర్ణయం తీసుకోవడానికి, కుటుంబ సభ్యుల ఆరోగ్యం గురించి జాగ్రత్తలు వహించడానికి మంచిరోజు.

**16 –** కోర్టు వ్యవహారాలలో ఒక స్థిర నిర్ణయం తీసుకోవడానికి, సహకార సంఘాలతో పనులు పూర్తి చేసుకోవడానికి మంచిది.

**17 –** ఆభరణాలను, విలువైన వస్తువులను జాగ్రత్త పరచుకోవడానికి, వ్యక్తిగత అవసరాలకు కావలిసినవి సమకూర్చుకోవడానికి అనుకూలమైన రోజు.

**18 –** సాంకేతిక విద్యా విషయాలలో ఆసక్తి కనబరుచుటకు విద్యావిషయమై నిర్ణయాలకు మంచిది.

**19 –** సరస్వతీ పూజ చేయవలసిన రోజు. విజ్ఞాన పరమైన పరిశోధనలు చేయడానికి మంచిరోజు.

**20 –** నూతన పరిచయాలను, స్నేహాలను, వృద్ధి పరచుకోడానికి అనుకూలమైన రోజు.

**21 –** శ్రీ భద్రకాళీ, కనకదుర్గ అమ్మవారి పూజకు ఉత్తమమైన రోజు.

**22 –** ఆయుధ పూజకు, శమీ పూజకు, నూతన కార్యక్రమములు ప్రారంభించడానికి మంచిరోజు.

**23 –** దుర్గాదేవిని పూజించుటకు, శత్రుబాధలు తొలగించుకొనుటకు మంచిరోజు.

**24 –** దూర ప్రాంత ప్రయాణం నిమిత్తం చేసే కార్యకలాపాలకు, అందుకు సంబంధించిన వ్యవహారాలకు మంచి రోజు.

**25 –** ఎగుమతి, దిగుమతి వ్యాపారాలలో ఉన్నవారు తమ కార్యకలాపాలను చక్కదిద్దుకోవడానికి మంచి రోజు.

**26 –** శరీర ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకోవడానికి, ఔషధ సేవలకు మంచిరోజు.

**27 –** శుభకార్యాల గురించి చర్చించడానికి మంచిరోజు.

**28 –** నూతన వ్యక్తులకు మీ అభిప్రాయాలను, నిర్ణయాలను చెప్పడానికి నిర్భయంగా చర్చించడానికి మంచిరోజు.

**29 –** నిజానిజాలను బయట పెట్టడానికి మీ శక్తి సామర్థ్యాలను రుజువు చేసుకోవడానికి మంచి రోజు.

**30 –** నేడు చేసే దానం, జపం మొదలయిన సాంప్రదాయ సత్కర్మలన్నీ అక్షయం అవుతాయి.

**31 –** శ్రీ మహాగణపతికి పాలాభిషేకం చేయించండి. రహస్య సమాచారం రాబట్టడానికి అనుకూలమైన రోజు.

## నవంబరు- 2015

**01 –** నూతన వ్యక్తులకు మీ అభిప్రాయాలను, నిర్ణయాలను చెప్పడానికి, నిర్భయంగా చర్చించడానికి అనుకూలమైన రోజు.

**02 –** మీ వర్గాన్ని ఉత్తేజ పరచడానికి అనువైన రోజు.

**03 –** విదేశాలలోను, దూర ప్రాంతాలలోను నివసించే మీ బంధువులు, ఆప్తులను మీ కష్ట సుఖాలను తెలుసుకొని లేఖల ద్వారా సహాయం అర్థించడానికి మంచిరోజు.

**04 –** దూర ప్రాంత ప్రయాణం నిమిత్తం చేసే పనులకు, పత్రాలు, అందుకు సంబంధించిన వ్యవహారాలకు మంచి రోజు.

**05 –** ఇక వృధా అనుకొని మధ్యలో ఆపేసిన పనులను ప్రారంభించుటకు ఫలితాలను, సాధించడానికి అనుకూలమైన రోజు.

**06 –** మీ అవసరాలకు ఉపయోగపడే వ్యక్తులతోటి మీ పై అధికారుల, పెద్దలతోటి సంబంధ, బాంధవ్యాలను పెంపొందించుకోవడానికి మంచి రోజు.

**07 –** పనివారి తీరును సహచరుల కార్యకలాపాలను గమనించి అవసరమైన మార్పులు చేయడానికి అనుకూలమైన రోజు.

**08 –** ముఖ్య నిర్ణయాలు వద్దు. మనోబలం వీలైనంతవరకు పెంచుకోవడం కొరకు దైవ ప్రార్థన ఉత్తమము.

**09 –** చెరుకురసంతో శివార్చన ఉత్తమం. శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి అర్చనకు కూడా విశేషమైన రోజు.

**10 –** శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి అర్చనకు కూడా విశేషమైన రోజు. విధి విధానంగా చండీ హోమం చేయడానికి, శక్తి లేనివారు శక్తి కొలది దేవీ పూజ చేసి, సంవత్సర పూజా ఫలితాన్ని పొందడానికి అనువైన రోజు.

**11 –** అర్ధరాత్రి దీప పంక్తులతో శత సహస్ర కమలములతో శ్రీసూక్త విధానంగా మహాలక్ష్మీదేవి పూజ చేసి మహాలక్ష్మి అనుగ్రహమును పొందుటకు మంచిరోజు.

**12 –** శివాలయంలో రుద్రాభిషేకం చేయించుటకు మంచిరోజు.

**13 –** స్త్రీల ఆరోగ్యము గురించి జాగ్రత్తలు పాటించుటకు, నూతన వైద్య విధానాలను అమలు పరచుటకు మంచిరోజు.

**14 –** వాహనాల అమ్మకాలను, ఋణాలు ఇవ్వడాన్ని వాయిదా వేసుకోవడం మంచిది.

**15 –** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని అర్చించి ముఖ్య కార్యాలు ప్రారంభించడం వలన శుభం కలిగే రోజు.

**16 –** చిన్న పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే స్వల్పకాల వ్యవధి వ్యాపారాలను ప్రారంభించడానికి ఒప్పందాలకు మంచిరోజు.

**17 –** శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారికి పాలాభిషేకం చేయించుటకు మంచి రోజు.

**18 –** ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టుటకు పూజలు, వ్రతాలకు అవసరమైన వస్తు సామాగ్రిని కొనుగోలు చేయడానికి మంచిరోజు.

**19 –** శనికి తైలాభిషేకం చేయించండి. కాలభైరవాష్టకం పఠించండి.

**20 –** మనసులోని విషయాన్ని అసంతృప్తిని, కోపాన్ని, వ్యక్తం చేయవద్దు. మర్యాద పూర్వక కలయికకు, లేఖలకు మంచిరోజు.

**21 –** వ్యక్తిగత సిబ్బందిని నియమించుటకు, భూ సంబంధమైన విషయాలు పరిశీలించుటకు మంచి రోజు.

**22 –** వేలము, తోటల మీద నిర్ణయము తీసుకొనుటకు, అవసరమైన వస్తువులను కొనుగోలు చేయుటకు మంచి రోజు.

**23 –** వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండుటవలన మంచి జరిగే రోజు.

**24 –** రాత్రి ప్రయాణాలను వాయిదా వేయడం మంచిది.

**25 –** శివారాధనకు, శైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుటకు అనువైన రోజు. సత్యన్నారాయణ స్వామివారి వ్రతం చేయుటకు విశేషమైన రోజు. గురువులను సత్కరించ వలసిన రోజు.

**26 –** శివారాధనకు, శైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుటకు అనువైన రోజు.

**27 –** విద్యా సంబంధిత విషయాలకు, నూతన కోర్సులకు అప్లికేషన్స్ పెట్టుటకు అనువైన రోజు.

**28 –** అనవసరమైన పత్రములు, కాగితములు, బిల్స్ మున్నగు వాటిని దహనము చేయుటకు లేదా రూపు మాపుటకు అనువైన రోజు.

**29 –** శ్రీ మహాగణపతికి పాలాభిషేకం చేయించండి. రహస్య సమాచారం రాబట్టడానికి అనుకూలమైన రోజు.

**30 –** శివార్చనకు, రుద్రహోమానికి విశేషమైన రోజు.

## డిసెంబరు - 2015

**01 –** వృత్తిలో అధికార సమస్యలకు నివారణోపాయాలు యోచించటానికి అనువైన రోజు.

**02 –** కుటుంబవ్యవహారాలలో ఇతరుల జోక్యం అరికట్టడానికి అనువైన రోజు.

**03 –** ఆగిపోయిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించుటకు, దైవ కార్యాలకు మంచి రోజు.

**04 –** కొనుగోళ్ళకు మంచిది కాదు. అమ్ముడుపోని వాటిని అమ్మకానికై యత్నాలకు మంచిది.

**05 –** శివారాధనకు, శైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుటకు అనువైన రోజు. సముద్రశాంతికై శివుని ప్రార్థించవలసిన రోజు.

**06 –** రచన, సాంస్కృతిక, కళా సంబంధిత విషయాలకు అనుకూలమైన రోజు.

**07 –** ఇష్టం లేని వారితో సంబంధ, బాంధవ్యాలు తెంపుకొనుటకు, సోమరిపోతులను సాగనంపుటకు మంచిరోజు.

**08 –** నిర్మాణ సంబంధమైన చర్చలకు అనుకూలమైన రోజు.

**09 –** సంధిని కుదుర్చుకొనుటకు రాయబారం నడిపించడానికి మంచి రోజు.

**10–** కుటుంబ వ్యవహారాలలో ఇతురుల జోక్యం అరికట్టడానికి మంచిరోజు.

**11 –** గురు చరిత్ర పారాయణ చేయడానికి,సద్గురువులను సందర్శించి వారి ఆశీస్సులు తీసుకొనడానికి మంచి రోజు.

**12 –** ఉద్యోగంలో బదిలీల కొరకు ప్రయత్నించుటకు, నూతన ఉద్యోగ ప్రయత్నాలకు మంచిది.

**13 –** కాంట్రాక్టు పనులకు అడ్వాన్స్ స్వీకరించుటకు అనువైన రోజు.

**14 –** ఆభరణాలు, విలువైన వస్తువులు జాగ్రత్త పరచుకొనుటకు అనువైన రోజు.

**15 –** మీ అవసరాలకు అవసరమైన వ్యక్తులతో, పెద్ద మనుషులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకొనుటకు మంచి రోజు.

**16 –** పటిష్టమైన నిర్ణయాలు తీసుకొనడానికి అనువైన రోజు.

**17 –** శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారికి పాలాభిషేకం చేయించుటకు మంచి రోజు.

**18 –** స్త్రీల ఆరోగ్యం గురించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య వ్యవహారం గూర్చి వైద్య విధానాన్ని సమీక్షించుటకు, కుటుంబంతో అంతరాలు పెరగకుండా చూచుటకు మంచిరోజు.

**19 –** శనికి తైలాభిషేకం చేయించండి. కాలభైరవాష్టకం పఠించండి.

**20 –** వాహన సంబంధిత విషయాలలో లాభనష్టాల బేరీజును అంచనా వేయుటకు, భూమి, సంబంధిత విషయాల్లో అంచనాలు వేయుటకు మంచిది.

**21 –** మీరు గతంలో ప్రయత్నించిన సాంకేతిక ఉద్యోగాల కోసం తిరిగి ప్రయత్నించుటకు అనువైన దినం.

**22 –** గతంలో కాదని తిరస్కరించబడిన ప్రతిపాదనలను పునః పరిశీలించమని అభ్యర్థించుటకు మంచిరోజు.

**23 –** రామాయణ, భారతాది గ్రంథములను పూజించుటకు, పారాయణ ప్రారంభించుటకు, విష్ణు సహస్రనామ పారాయణకు అనువైన రోజు.

**24 –** అంచనాలు వేయుటకు, మనసులో వస్తు సామాగ్రికి సంబంధించిన విలువ బేరీజు వేయుటకు మంచిది.

**25 –** వ్యక్తిగత అవసరాలకు కావాల్సిన వస్తువులు సమకూర్చుకొనుటకు మంచిరోజు.

**26 –** సువర్ణ జలంతో, రుద్రాక్ష జలంతో రుద్రాభిషేకం చేయుటకు మంచిరోజు.

**27–** అన్ని రకాల శుభకార్యాలకు, నూతన వ్యవహారాలకు మంచిరోజు.

**28–** స్పెక్యులేషన్‌కు సంబంధించిన విషయాలు, ఎగుమతి, దిగుమతులకు సంబంధించిన వ్యవహారాలను సరిచూసుకొనుటకు మంచిరోజు.

**29–** శ్రీ మహాగణపతికి పాలాభిషేకం చేయించండి. రహస్య సమాచారం రాబట్టడానికి అనుకూలమైన రోజు.

**30–** ప్రత్యర్థుల వ్యూహములను న్యాయబద్ధంగా అధికారుల ద్వారా తిప్పికొట్టుటకు మరియు ప్రతివ్యూహములు అమలు చేయుటకు మంచిరోజు.

**31–** దేవాలయ, దైవ సంబంధిత సామాజిక ఉపయుక్తమైన అంశములను చేపట్టుటకు మంచి రోజు.

## జనవరి - 2016

**01 –** నూతన కార్యక్రమాలకు, దైవ సంబంధిత కార్యక్రమాలకు మంచిరోజు.

**02 –** మత సామరస్యానికి సంబంధించిన కృషి చేయండి. అలాంటి సంస్థల్లో సభ్యులుగా చేరండి.

**03 –** మీ శక్తికి మించిన పనిని చేయుటకు, మరొకరి సలహా (లేదా) కలుపుకొనుటకు అనువైన రోజు.

**04 –** నిపుణుల సలహాతో హక్కులను గురించి ప్రకటనలను ఇచ్చుటకు అనువైన రోజు.

**05 –** వృద్ధులు, పెద్దల సహాయంతో ముఖ్యవిషయాలను నేర్చుకొనడానికి, మంచి పద్ధతులు నేర్చుకొనడానికి అనువైన రోజు.

**06 –** వాహన, ప్రయాణ విషయములలోను, ఔషధములు ఉపయోగించు విషయములలో తగిన జాగ్రత్తలను పాటించటానికి అనువైన రోజు.

**07 –** విద్యా సంబంధిత సిబ్బందిని నియమించటానికి, వారి సామర్థ్యములను పరిశీలించడానికి అనువైన రోజు.

**08 –** సుదూరప్రాంతముల వారికి, విదేశాలలోని వారి నుంచి ఫోన్ ద్వారా సహాయము అర్థించుటకు అనువైన రోజు.

**09 –** విద్యా సంబంధిత విషయాలకు అనుకూలమైన రోజు.

**10 –** ముఖ్యులతో సంభాషణలు, చర్చలు, సత్కారము, భవిష్యత్ కార్యక్రమముల గురించి చర్చలకు అనువైన రోజు.

**11 –** మీకిష్టమైన పూజా విధానాన్ని నిర్వహించండి. ఉపదేశం ఉన్న మంత్రాలను పునశ్చరణ చేయండి.

**12 –** ఆహ్వానములను పంపుటకు, స్వాగత కార్యక్రమములకు, ధన దుబారాను పరిశీలించుటకు అనువైన రోజు.

**13 –** శారీరక సౌందర్య పోషణలకు, అలంకరణలకు సంబంధించిన వస్తువుల కొనుగోలుకు అనువైన రోజు.

**14 –** భోగి సాంప్రదాయ కార్యక్రమాలు చేయవలసిన రోజు.

**15 –** ఉత్తరాయణ పుణ్యకాలం, మకర సంక్రాంతి సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించండి.

**16 –** ఒకరి వస్తువులను మరొకరు వాడుకొనుట ద్వారా మనస్పర్థలు రాకుండా సమస్త జాగ్రత్తలు వహించుటకు అనువైన రోజు.

**17 –** పత్రికలను, పుస్తకములను చదువుట ద్వారా నూతన భవిష్యత్ ప్రణాళికలకు ఉపయుక్తమైన రోజు.

**18 –** పుణ్యక్షేత్రములను దర్శించడానికి,ఆధ్యాత్మిక గురువులను సందర్శించడానికి అనువైన రోజు.

**19 –** స్నేహితులు, సన్నిహితులు నడుపుతున్న వాహనములలో ప్రయాణించకుండా తప్పించు కొనుటకు అనువైన రోజు.

**20 –** వివాదాస్పద వ్యవహారముల పరిష్కారమును నూతన వ్యక్తులకు అప్పగించుటకు మంచి రోజు.

**21 –** ఇతరులకు సహాయము చేయుటకు, దాన ధర్మములు చేయుటకు అనువైన రోజు.

**22 –** స్వల్పకాలికమైనట్టి–విద్యా కోర్సులకు ఉపయోగపడే పరభాషను నేర్చుకొనడానికి అనువైన రోజు.

**23 –** ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా వేయుటకు మంచిరోజు.

**24 –** లోహము, ఖనిజము, రాతి సంబంధిత త్రవ్వకాలకు, ప్రణాళికలకు ప్రభుత్వ అనుమతి తీసుకొనడానికి అనువైన రోజు.

**25 –** ప్రభుత్వ నిర్ణయముల మీద అప్పీల్‌ను చేయుటకును, నోటీసులు ఇచ్చుటకు అనువైన రోజు.

**26 –** మీ వాదనలను, నివేదలను తెలియజేయడానికి, అవసరమైన అంశములను లిఖితము చేయుటకు అనువైన రోజు. ప్రపంచశాంతికై దైవ ప్రార్థన చేయవలసిన రోజు.

**27 –** ఓటమిని ప్రకటించుటకు, ఇవ్వలేమని మరియు చేయలేమని తెలియజేయుటకు అనువైన రోజు.

**28 –** ఫర్నీచర్ మరియు జనాకర్షణ సామాగ్రిని కొనుటకు అనువైన రోజు.

**29 –** అధికారులను, రాజకీయ నాయకులను, పండితులను కలుసుకొని ఉపయోగం పొందుటకు అనువైన రోజు.

**30 –** రావాల్సిన ఋణ వసూలుకు ప్రయత్నించుటకు, ఇవ్వవలసిన వారికి సర్ది చెప్పుటకు అనువైన రోజు.

**31 –** కోర్టు వ్యవహారాలలో ఒక స్థిరమైన నిర్ణయం తీసుకొనడానికి, సహకార సంఘాలతో పనులు పూర్తి చేసుకొనడానికి అనువైన రోజు.

## ఫిబ్రవరి – 2016

**01 –** కీర్తి ప్రతిష్టల గురించి ప్రయత్నించుటకు మంచిరోజు.

**02 –** సంధిని కుదుర్చుకొనుటకు రాయబారం నడిపించడానికి మంచిరోజు.

**03 –** ఎక్కువ స్థాయి వ్యక్తుల సహాయమును – అర్థించుటకు, మేలు పొందుటకు, అపకీర్తిని తొలగించుకునే యత్నములకు మంచిరోజు.

**04 –** వివాహ సంబంధమైన ఆర్థిక చర్చలకు మరియు ఎదుటివారి ఆంతర్యమును తెలుసుకునే యత్నములకు మంచిరోజు.

**05 –** ఇష్టంలేని పనులు ఓర్పుతో, నేర్పుతో చేయుటకు అనువైన రోజు.

**06 –** మీ స్థానమునకు ప్రత్యర్థుల వలన ముప్పు లేకుండా చేసుకునే చర్యలకు, రాజకీయ వ్యూహ రచనను చేయుటకు మంచిరోజు.

**07 –** ముఖ్య వ్యవహారాలను వాయిదా వేయుటకు, భద్రకాళీ అమ్మవారిని దర్శించుటకు మంచి రోజు.

**08 –** ప్రతిష్టను పెంచు సంఘముల యందు సభ్యులుగా చేరుటకు మంచిరోజు.

**09 –** దిగుమతి విషయములను, కొనుగోలు విషయములను చర్చించుటకు అనుకూలమైన రోజు.

**10 –** గాడి తప్పిన వారికి క్రమశిక్షణ, మంచి అలవాట్లు వాటి ఉపయోగాలు, అవసరమైన రీతిలో బోధించుటకు మంచిరోజు.

**11 –** గతించిన పెద్దల ఆత్మశాంతికై దానధర్మాలు చేయవలసిన రోజు.

**12 –** దూరప్రాంతం నుండి వచ్చిన లేఖలను పరిశీలించుటకు, మీరు దూరప్రాంతాలకు లేఖలు వ్రాయుటకు అనుకూలమైన రోజు.

**13 –** తక్షణ లాభాలు వచ్చే తాత్కాలిక వ్యాపారాలకు, వ్యవహారాలకు అనువైన రోజు.

**14 –** ప్రజా సంబంధములను – అభివృద్ధిపరచుకొనుటకు, విభేదాలను రూపుమాపి, మీ స్నేహ సంబంధాలను వృద్ధి చేయుటకు మంచిరోజు.

**15 –** శ్యామలాదండకము చదువుటకు సంగీత సాహిత్యాలలో పాండిత్యం ప్రసాదించమని అమ్మవారిని పూజించవలసిన రోజు.

**16 –** అంతర్గత వ్యాపార విషయములను చర్చించి మీ అభిప్రాయాలు అమలు జరిగేలా ప్రయత్నించుటకు మంచిరోజు.

**17 –** రాజకీయ నిర్ణయాలకు, వ్యూహరచనకు, స్త్రీలకు సంబంధించిన వ్యవహారాలకు అనుకూలమైన రోజు.

**18 –** నదీస్నానం, సముద్రస్నానం ఆచరించవలసిన రోజు.

**19 –** కోర్టు వ్యవహారాలలో స్థిర నిర్ణయం తీసుకొనుటకు, ముఖ్యమైన వాళ్ళతో చర్చించుటకు మంచిరోజు.

**20** – లెక్కలను పరిశీలించుకొనుటకు–అంతర్గతమైన పద్దులను మరియు రహస్య పత్రముల విషయంలో నిర్ణయాలు తీసుకొనుటకు మంచిరోజు.

**21** – నూతన వ్యవహారాలు, ప్రజాసంబంధాల వృద్ధికి, రాజకీయ వ్యవహారాలు చర్చించడానికి అనుకూలమైన రోజు.

**22** – వాయిదా వేసిన ముఖ్య కార్యాలు అమలు చేసే ఆలోచనకు ఉత్తమమైన రోజు.

**23** – కార్యవిజయానికి ఎవర్ని సంప్రదించాలో నిర్ణయించడానికి, సభలకు అనుకూలమైన రోజు.

**24** – ఎగుమతి–దిగుమతి వ్యాపారములలో గలవారు వారి భాగస్వాముల నిజాయితీని పరిశీలించుకొనుటకు మంచిరోజు.

**25** – ప్రత్యర్థుల వ్యూహములను – న్యాయ బద్ధముగా, అధికారుల ద్వారా త్రిప్పికొట్టుటకు మరియు ప్రతివ్యూహములను అమలు చేయుటకు అనువైన రోజు.

**26** – వ్యక్తిగత ఉపయోగార్థమైన వాటిని, ధన–కనక–వస్తు–వాహనములను రహస్యముగా భద్రపరచుకొనుటకు మంచిరోజు.

**27** – ఔషధ వ్యాపారములకు, ఔషధములకు సంబంధించిన విషయ వ్యవహారములకు అనుకూలమైన రోజు.

**28** – పూర్తిగా ఆశలు వదులుకొన్న కార్యక్రమాలను సానుకూలం చేయుటకు మంచిరోజు.

## మార్చి-2016

**01** – మీకున్న అన్నిరకాల స్తోత్రములను పరిశీలించి నిర్ణయాలు తీసుకోవడానికి అనుకూలమైన రోజు.

**02** – శివార్చనకు మంచిరోజు. సర్పసూక్తమహిత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించండి.

**03** – మీ వైరి వర్గం బలహీనతలను మీ ప్రమేయం లేకుండా తెలియజేయవల్సిన వాళ్ళకి తెలియజేయుటకు మంచిరోజు.

**04** – మీ ప్రతిష్ఠలను నిలబెట్టుకొనడానికి, మీ పరపతి పెంచుకొనడానికి, తాత్కాలిక రాజీమార్గాలు కుదుర్చుకొనడానికి అనుకూలం.

**05** – ప్రజాసంబంధాలు వృద్ధి చేసుకొనడానికి, ప్రకటనలు ఇవ్వడానికి అనుకూలమైన రోజు.

**06** – మీ మీద వచ్చే ఎలాంటి ఆరోపణలకైనా, అపనిందలకైనా సమాధానం చెప్పడానికి తగిన సాక్ష్యాధారాలను సిద్ధం చేసుకొనడానికి మంచిరోజు.

**07** – ఇతరుల ఆవేశాన్ని మీకు అనుకూలంగా మార్చుకొనడానికి మంచి రోజు.

**08** – బంధువుల ద్వారా మీరు అనుకున్న వ్యక్తులపై ఒత్తిడి తేవడానికి, సిఫారసు చేయించుకొనడానికి అనుకూలమైన రోజు.

**09** – అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. శుభప్రదం.

**10** – మీకు కావాల్సిన వ్యక్తులని దరిచేర్చుకోడానికి అందుకు సంబంధించిన సాంకేతిక ఇబ్బందులను తొలగించుకోడానికి మంచి రోజు.

**11** – ప్రెజెంటేషన్ కొరకు వస్తువులను కొనుగోలు చేయుటకు అనుకూలమైన రోజు.

**12** – రహస్య సమాలోచన చేయుటకు, అనుకూలమైన పనులు చేయుటకు మంచిరోజు.

**13** – మీ వ్యక్తిత్వాన్ని, ప్రతిష్టను పెంచే విధంగా అన్నిరకాల పనులు చేయడానికి మంచిరోజు.

**14** – నమ్మకస్తులని మీరు భావించే వారి కార్యకలాపాల పట్ల అశ్రద్ధ లేకుండా దృష్టి పెట్టుటకు మంచి రోజు.

**15** – విదేశీ(లేదా) సుదూర ప్రాంత సంబంధిత నిపుణులతో వ్యాపార సంబంధిత విషయాల గురించి చర్చించటానికి అనువైన రోజు.

**16** – అధికారులను, రాజకీయ నాయకులను, పండితులను కలుసుకొని ఉపయోగం పొందుటకు అనువైన రోజు.

**17** – నూతన వ్యాపార, రాజకీయ కార్యక్రమాలు ప్రారంభించుటకు మంచిరోజు. ప్రకృతి శాంతికై దైవ ప్రార్థన చేయండి.

**18** – అనవసరమైన వ్యక్తులకు మీ కార్యక్రమాలను తెలియజేయవద్దు. మంచి పని అయినా గోప్యంగా ఉంచండి. ప్రపంచ శాంతికై దైవ ప్రార్థన చేయండి.

**19** – బంధుమిత్రుల (లేదా) కుటుంబ సభ్యుల సాధక బాధకాలను తీర్చడానికి మంచిరోజు.

**20** – ఇతరుల బలాన్ని తక్కువగా అంచనా వేయకుండా జాగ్రత్త వహించాల్సిన రోజు.

**21** – నిపుణుల సలహాతో హక్కులను గురించి ప్రకటనలను ఇచ్చుటకు అనువైన రోజు.

**22** – పూర్తిగా అర్థం కాని సంఘటనలను, కాగితములను పరిశీలించుటకు అనువైన రోజు.

**23** – వాస్తవాలు తెలియజేయడానికి ఇవ్వలేమని, చేయలేమని తెలియజేయుటకు అనువైన రోజు.

**24** – రావాల్సిన ఋణం వసూలుకు ప్రయత్నించుటకు అనువైన రోజు.

**26** – మనస్సులో మాట నమ్మిన వారికి తెలియజేయటానికి, వారి సహాయాన్ని అర్థించటానికి అనువైన రోజు.

**27** – దైనందిన కార్యక్రమాలలో మార్పు చేసుకొని, వినోద కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చుట మంచిది.

**28** న్యాయపరమైన అంశాలు అనుకూలించడానికి విభిన్న కోణాలలో పరిశీలించడానికి అనువైన రోజు.

**29** ముఖ్యమైన నిర్ణయాలు వద్దు. మీకు అందిన సమాచారం ఇచ్చిన వ్యక్తుల నిబద్ధతను పరిశీలించండి.

**30** రచన, సాంస్కృతిక కళాసంబంధమైన విషయాలకు అనువైన రోజు. సాంకేతిక విద్యా విషయాలకు మంచిరోజు.

**31** పిల్లలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుటకు మంచిరోజు.

***

శంభో మహాదేవ

# నవగ్రహాల లక్షణాలు - ప్రభావాలు

## సూర్యుడు(రవి)

అదితి, కశ్యప మహర్షికి యువశ్వంతుడు జన్మించాడు. అదితి కశ్యపులకు పుత్రుడు అయినందున ఆదిత్యుడని, కశ్యపుడని అంటారు. ఈ ఆదిత్యులను ద్వాదశ ఆదిత్యులుగా చెబుతారు. కాబట్టి సృష్టిలో అనేక సూర్యమండలాలు ఉన్నాయి. ద్వాదశ ఆదిత్యుల పేర్లు 1. ఇంద్రుడు 2. ధాత 3. వర్జ్యన్యుడు 4.త్వష్ట 5. పూశుడు 6. ఆర్యముడు 7. వివశ్వంతుడు 8. భగుడు 9. అంశు మంతుడు 10. వరణుడు 11. మిత్రుడు 12. విష్ణువు. ఈ 12 మంది సూర్యులు సమస్త సృష్టి విధానానికి కారణ భూతులవుతున్నారు. సూర్యుని భార్య సంజ్ఞ. సంజ్ఞ తనకు మారుగా ఛాయను సృష్టించి కొంతకాలం భర్తకు దూరంగా ఉన్న సమయంలో సంజ్ఞకు సూర్యుని వల్ల శనీశ్వరుడు, సావర్ణుడు కలిగారు.



ఏకాదశ రుద్రులలో ఒకడైన సూర్యభగవానుడు నవగ్రహాలకు నాయకుడు. అధిపతి. కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రాలకు అధిపతి. సింహరాశ్యాధిపతి. సూర్యునకు అతి సమీపంలోకి గురు,శుక్ర గ్రహాలు వచ్చినప్పుడు మౌఢ్యమి ఏర్పడుతుంది. రాహువు, కేతుగ్రస్తమైనా రవి గ్రహణం ఏర్పడుతుంది. ఇది అరిష్ట సూచన. రవి దశ నడుస్తున్నవారు, సింహరాశి వారు కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రముల వారు శివాలయంలో శాంతి చేయించాలి. (సర్పసూక్త సహిత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని చేయించాలి.) ఆరోగ్యానికి, అధికారానికి దర్పమైన జీవితానికి, సమాజంలో భయభక్తులు గల మానవులుగా జీవించడానికి రవి కారకుడు. విష జ్వరాలకు, కంటిరోగాలకు రవి కారకుడు, మంజిష్ట మూలిక సూర్యగ్రహానికి ఇష్టమైనది. సూర్యారాధనలో తర్పణం ముఖ్యమైనది. ఉదయం, సాయంత్రం, సూర్యాస్తమయంలోపు సూర్యునకు అర్ఘ్య ప్రదానం (జలము) చేయాలి. బాధ్యత గలవాళ్ళు తప్పక చేయవలసిన కార్యము. సమస్త ప్రాణికోటి మనుగడకు సూర్యుడే కారకుడు. రవి గ్రహ ప్రభావం చేత జాతకునకు అనువంశికంగా వచ్చే ప్రయోజనాలు, దుర్నిమిత్తాలు సంభవిస్తాయి. తరతరాలుగా వస్తున్న సిరిసంపదలను అనుభవించడానికి సూర్యుడే కారకుడు. విశేష భూదాన గుణం సూర్యుని వల్ల సంప్రాప్తిస్తుంది. జాతకుడు తాను తిని పదిమందికి పెట్టగలడు. ఇదేవిధంగా అనువంశిక, వృత్తి, వైద్యము, పదవి, ప్రజాప్రాతినిధ్యం సూర్యగ్రహము వలనే సంప్రాప్తిస్తాయి. ఎదుటి వాళ్ళపై ఆధారపడి జీవించే మనస్తత్వము సూర్యుని వల్ల ఏర్పడదు. ఆత్మగౌరవానికి, అహంకారానికి, మితిమీరిన ఆత్మవిశ్వాసానికి రవియే కారకుడు. స్వయంకృతాపరాధాలు, చాలావరకు నష్టపరుస్తాయి. ఇష్టం లేని వాస్తవాలను వీళ్ళు గ్రహించరు. పొగడ్తలకు పొంగిపోవడం వీళ్ళ బలహీన లక్షణము. నిజాయితీపరులు, సత్యవాదులు వీళ్ళ పక్కన ఉండలేరు. భజన పరులకే చోటు ఉంటుంది. కుజ, గురు, చంద్ర, బుధగ్రహములతో మిత్రత్వము గలిగిన వాడు, శుక్ర, రాహు, కేతువులు, శత్రువులు కుమారుడైన శనితో బద్ధవైరము కలిగినవాడు, రాచరికానికి సూర్యుడు కారకుడైతే అందుకు విరుద్ధంగా ప్రజాస్వామ్యానికి శని కారకుడు.

మానవ జీవితంలో స్థిరమైన భావాలకు, సాంప్రదాయాలకు రవి కారకుడు. ఉన్నా లేకపోయినా బైటపడకుండా గంభీరంగా ఉంటారు. ఠీవిగా అనిపిస్తారు. విశేషమైన ఖర్చులు చేస్తారు. వీటిల్లో చాలా వరకు అపాత్రదానం అవుతాయి. వీళ్ళ పేరు మీద విద్యాసంస్థలు, చెరువులు, బావులు, అన్నదాన సత్రాలు, కళ్యాణ మండపాలు, సేవా సదనాలు ఉంటాయి. శక్తి సామర్థ్యాలను అనుసరించి వీరి స్థిరచరాస్తుల ద్వారా ఆదాయం దాని కదే రావాలి. గాని వీళ్ళు డబ్బుల కోసం వెంపర్లాడరు. సుదీర్ఘమైన రాజకీయ జీవితానికి రవి గ్రహమే కారణం. ఎన్నికల్లో అడ్డదార్లు తొక్కరు. అంతేగాక ప్రజలతో సంబంధాలు ఉంటాయి గాని వాళ్ళతో కలిసిపోరు. పూర్వీకుల నుండి వస్తున్న ప్రజాబలం వల్లనే గెలుస్తారు. వీళ్ళకై వీళ్ళు రాజకీయ, ప్రజా జీవితాన్ని వృద్ధి చేసుకోరు. రాజకీయ పదవిని కూడా ప్రభుత్వ ఉద్యోగం మాదిరి చేస్తారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. వంటి కేంద్ర సర్వీసులకు ఎంపిక అవడానికి సూర్యగ్రహం చాలా ముఖ్యమైనది. వీళ్ళు ఉద్యోగం నిజాయితీగా చేస్తారు. నేరస్తులను వ్యక్తిగత శత్రువులుగా భావిస్తారు. ప్రభుత్వ ధనాన్ని వృథా చేయరు. పై అధికారుల మాట, మంత్రుల మాట వినరు. తనకు తోచింది చేయడమే తప్ప ఇతరుల సిఫారసుల ప్రభావం వీళ్ళ మీద పనిచేయదు. భార్య విషయంలో కూడా వీళ్ళు స్వతంత్రంగానే వ్యవహరిస్తారు. భార్యాభర్తల మధ్య విభేదాలు ఉంటాయి. జ్యేష్ఠ సంతానం విషయంలో మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. వాళ్ళ అభిప్రాయాలకు విలువనిస్తారు. మొత్తం పోగొట్టుకొని అప్పుల పాలయినా వీళ్ళు చెక్కు చెదరరు. ఆదుకునే వాళ్ళు ఉంటారు. నూతన అవకాశాలు కలిసి వస్తాయి. వైద్యవృత్తిలో ఉన్నవారికి అనుకూలమైన సూర్యగ్రహ ప్రభావం చేత అపర ధన్వంతరిగా పేరు గాంచుతారు. వైద్య విధానంలో నూతన విషయాలు కనుగొంటారు. మూలికల మీద, చెట్లమీద మంచి పరిజ్ఞానం ఉంటుంది. అల్లోపతిలో కూడా అద్భుతంగా రాణిస్తారు. బీద కుటుంబంలో పుట్టినా కష్టపడి చదివి అధికార పదవి చేపట్టడానికి రవి గ్రహము కారణము. వీళ్ళకు కుల,మత ప్రాంతీయ తత్వములు అధికము అయితే దీని ప్రభావం వల్ల ఇతరులకు నష్టం చేయరు. నైపుణ్యాని కన్నా స్నేహానికి ప్రాధాన్యతనిస్తారు. గుప్త దానాలు చేస్తారు. కళాసాహిత్య రంగాలలో ప్రఖ్యాతి సాధిస్తారు. వీళ్ళు ఏ రంగంలో ఉన్నా ఆ రంగానికి న్యాయం చేస్తారు. కీర్తి గడిస్తారు. వృద్ధాప్యంలో కూడా ఆరోగ్యంగా ఉంటారు. జీవిత చరమాంకంలో అన్ని రకాల ఐహిక సుఖాలను పరిత్యజిస్తారు. ఆరోగ్యం కొరకు ఆరోగ్య స్థిరత్వానికి సూర్య కవచం పఠించండి.

***రవి (సూర్యుని) లక్షణాలు :***

క్రమశిక్షణకు, ఆరోగ్యానికి, టైమ్ పంక్చువాలిటీకి ఎక్కువగా ప్రాధాన్యతనిస్తారు. ఉన్నత స్థితి సాధించినా మరింత పురోగతి సాధించాలని సుఖం లేకుండా శ్రమ జీవితాన్ని గడుపుతారు. వ్యక్తిగత ప్రతిష్ఠకు ప్రాధాన్యతనిస్తారు. కులగౌరవం, వంశగౌరవం పట్ల ఎక్కువ శ్రద్ధ కలిగి

యుంటారు. ఇతర కుల, మత, వర్గాలను ద్వేషించే స్వభావం ఉండదు. ఆర్థిక విషయాల్లో గట్టి మనుషులుగా ప్రఖ్యాతి వహిస్తారు. చేసిన దానధర్మాలకు, మంచి పనులకు పెద్దగా ప్రచారం రాదు. చాలా కఠినంగా వ్యవహరించే వ్యక్తులుగా పేరు వస్తుంది. సన్నిహిత, సేవకావర్గం ఏ పని అయినా కొంత ఆలస్యంగానయినా చేయించుకో గలుగుతారు. వీళ్లను భయపెట్టి లొంగదీసుకునే యత్నాలు దాదాపుగా ఫలించవు. తాను నమ్మిన విషయాన్ని ఇతరులు నమ్మకపోయినా లెక్కచేయరు. నూటికి తొంభై సార్లు వీరి అంచనా చాలా విషయాల్లో నిజం అవుతుంది. పదిశాతం వైఫల్యం చెప్పుకోదగిన నష్టం కలిగిస్తుంది. బంధువుల వల్ల సన్నిహిత రక్త సంబంధీకుల వల్ల, పర స్త్రీల వల్ల నష్టం జరుగుతుంది. వృత్తి, ఉద్యోగులపరంగా కొంతకాలం అజ్ఞాత వాసం, అల్లులను ఆశ్రయించుట తప్పకపోవచ్చు. వైద్య, సాంకేతిక, వ్యాపార రంగాల్లో రాణిస్తారు. రాజకీయ రంగంలో ప్రారంభం నుండే ఆధిక్య స్థితి ఉంటుంది. ఉన్నత స్థానాలలో ఉండి సామాన్యులను దూరం చేసుకుంటారు. సామాన్య స్థితిలో ఉన్నప్పుడు ఉన్నత స్థానాలలోని వారికి దూరం అవుతారు. శిరోవేదన, పార్శ్వపు నొప్పి, కీళ్ళ నొప్పులు ఇబ్బంది కలిగిస్తాయి. సంస్థల స్థాపన, విస్తరణ ధ్యేయంగా కృషి చేస్తారు. లేక అనేక ఉద్యోగుల పట్ల, వారి వారి విధుల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉంటారు. ఇది నిత్య జీవితంలో ఉపయోగపడే అంశము. స్థాయి లేని వ్యక్తుల్ని మీకు పోటీగా నిలిపి వాళ్ళను బలవంతులను చేసి మీకు పోటీగా నిలపాలనే యత్నాలు అత్యున్నత స్థానాలలోని వ్యక్తులు చేస్తారు. ఇందుకు మీ సొంత ధనం ప్రోత్సాహం కూడా తోడు అవుతుంది. కొనుగోలు చేసిన ఆస్తులు వివాదాస్పదం కావచ్చు. స్వజనులు బాధ్యతలు వదిలేసి వెళ్ళిన తరుణంలో అన్నీ మీరొక్కరే అయి సరిదిద్దాల్సిన పరిస్థితి వస్తుంది. కఠినమైన కాలాన్ని అధిగమించిన తదుపరి స్వంతవాళ్ళే సమస్య అవుతారు. తృప్తి లేని మనుషులు అధికంగా విసిగిస్తారు. రవి, కుజ, రాహు, గురు మహర్దశలు బాగా రాణిస్తాయి. శనిదశ కూడా మంచిగానే ఉంటుంది. స్నేహితులు చేసే సహాయ సహకారాలు జీవితంలో మరిచి పోలేనివిగా ఉంటాయి. వ్యతిరేక ధోరణిలో ఆలోచన చేయనంతకాలం మేలు గుర్తుంటుంది. మహోన్నతమైన ఆశయ సాధన ఉంటుంది. దానికి తగిన కృషి కూడా ఉంటుంది. విదేశీ వ్యవహారాలు లాభించడం జీవితంలో చెప్పుకోదగిన అంశం. సిద్ధ గంధముతో శివార్చన, ఆంజనేయ స్వామి ఆరాధన వల్ల మరింత వృద్ధి సాధించ గలుగుతారు. మే నెల సాధారణంగా బాగుంటుంది. మీ ఉద్దేశ్యాలు మంచివే అయినా ఆచరణలో కొన్ని కష్టం అని గ్రహించండి. ప్రయోజనం లేని శ్రమకు దూరంగా ఉంటే జీవితంలో మరింత అభివృద్ధి సాధిస్తారు. సంతానంవల్ల మంచి ప్రఖ్యాతి వస్తుంది.

శ్లో॥ జపాకుసుమ సంకాశం, కాశ్యపేయం మహాద్యుతిం ॥
తమోరిం సర్వపాపఘ్నం, ప్రణతోస్మి దివాకరమ్ ॥

**మీ జాతకంలో రవి అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

## చంద్రుడు

క్షీరసాగర మథన సమయంలో లక్ష్మీదేవితో పాటు చంద్రుడు కూడా జన్మించాడు. కాబట్టే లక్ష్మీదేవి చంద్రుని సహోదరి అయ్యింది. ఔషధుల ఉత్పత్తికి చంద్రుడు కారకుడు. చంద్రుడు చతుషష్టి కళాకోవిదుడు. అయితే దురదృష్టవశాత్తు వ్యామోహం చేత గురువు బృహస్పతి భార్యని అక్రమంగా చెరపట్టాడు. ఆమెయే తార. వీరిద్దరికీ జన్మించిన కుమారుడే బుధుడు.



జలకారకుడు చంద్రుడు, మనస్సుకు కారకుడు చంద్రుడు. చతుష్షష్టి కళాకోవిదుడు చంద్రుడు. జాతకంలో చంద్రగ్రహం బలంగా ఉంటే దృఢమైన మనస్సు కలిగి ఉంటారు. లేకపోతే ప్రతి విషయానికీ డిప్రెషన్‌కు లోనవుతారు. భ్రాంతి – భయము – అభద్రతాభావం నెలకొంటుంది. క్షీణ చంద్రునికి కేంద్రాధిపత్యం రావడం మంచిది. చంద్రగ్రహము బలంగా లేదని విచారించాల్సిన అవసరం లేదు. రవితో కలిసిన అమావాస్య చంద్రుడు చాలా విషయాల్లో బలవంతుడు. అయితే మనస్తత్వం ప్రత్యేకంగా, స్వార్థం పాళ్ళు అధికంగా ఉంటాయి. మానసిక రోగాలు రావడానికి కారణం చంద్రగ్రహమే. భవిష్యత్‌లో ఈ చంద్రగ్రహ ప్రభావం వల్ల అంటే ఇతర క్రూర గ్రహాలతో కలవడం వల్ల సముద్రం మానవుల పాలిట దుఃఖముగా మారుతుంది. జల సంబంధమైన వివాదాలు అన్ని హద్దులనూ దాటిపోతాయి. జల ఉపద్రవాలు ప్రపంచానికి పెను సవాలుగా నిలుస్తాయి. శని చంద్రుల కలయిక వల్ల క్రికెట్‌లో అసాధారణమైన ప్రజ్ఞ–ప్రఖ్యాతి లభిస్తాయి. చంద్రబుధులు కేంద్రకోణాలలో సంబంధం కలిగి ఉంటే చదరంగంలో గొప్పగా రాణిస్తారు. ఈ చంద్రుడు కర్కాటకరాశికి అధిపతి. రోహిణి, హస్త, శ్రవణం చంద్రగ్రహ నక్షత్రాలు. భూమి మీద ఉన్న సమస్త జలాలపై సంపూర్ణ నియంత్రణ కలిగినవాడు. చెరువులు, బావులు తవ్వేటప్పుడు ముహూర్త చక్రంలో చంద్రుడు లగ్నంలో ఉంటే చాలా మంచిది. తెలుపు రంగుకు, స్వచ్ఛమైన, ఆకర్షణీయమైన నుదురు, చక్కని పలువరుసకు చంద్రుడే కారకుడు.

మహాలక్ష్మీదేవి పూజవల్ల, రుద్రాభిషేకం చేయడంవల్ల చంద్రగ్రహ అనుకూల ఫలితాలు పొందవచ్చు. లలితకళల్లో ముఖ్యంగా నాట్యానికి, మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో నిపుణతకు చంద్రుడే కారకుడు. అంతరిక్ష పరిశోధనలు, నౌకలో ఉద్యోగం, కెప్టెన్సీలకు ఈ గ్రహమే కారకుడు. గజ ఈతకు కూడా చంద్రగ్రహమే కారణం. ఈ గ్రహం అనుకూలత వల్ల ఈతలో నేర్పరితనం వస్తుంది. భౌగోళిక, ఆధ్యాత్మిక సిద్ధాంతాలను చంద్రగ్రహ జాతకులు నిర్దేశిస్తారు. తమ సిద్ధాంతాన్ని అందరూ పాటించే విధంగా దేశంలో మార్పులు తెస్తారు. మనం చాంద్రమానాన్ని అనుసరిస్తాము. అందుకే మనం చెప్పే పలికే కాలంలో కూడా స్వస్తిశ్రీ చాంద్రమానేన అని చెప్పుకుంటాము. జన్మలగ్నాత్ చంద్రుడు 6, 8, 12 స్థానాల్లో యోగకారకుడు కాదు. (కొన్ని ప్రత్యేక పరిస్థితులలో తప్ప) ఇందువల్ల జలగండం, ద్విచక్ర వాహన గండం ఏర్పడుతుంది.

చంద్రగ్రహం ప్రతికూలంగా ఉంటే భార్యాభర్తల మధ్య విభేదాలు వస్తాయి. వివాహానికి కూడా అడ్డంకులు వస్తాయి. దీనికి పరిహారంగా మహాపాశుపత హోమం చేయాలి. చంద్రగ్రహ దశాకాలము పది సంవత్సరాలు. 10 వేలు జపం చేసి చంద్రగ్రహప్రీత్యర్థం కిలోన్నర బియ్యం దానంగా ఇవ్వాలి. ఇందువల్ల చంద్రగ్రహ దోషం తొలగిపోతుంది. చంద్రగ్రహం అనుకూలంగా ఉంటే జాతకంలో చిన్నప్పటి నుండే పిల్లలు హుషారుగా ఉంటారు. చంద్రగ్రహం బాగాలేకపోతే మానసిక వికలాంగులవు తారు. కొన్నివేల జాతకాల్లో పైన చెప్పిన లక్షణాలన్నీ పరిశోధనాత్మకంగా ఋజువయ్యాయి. మూల గ్రంథాలలో లేని విషయాలు కూడా పరిశోధనలో వెల్లడైనాయి. నిర్మొహమాటంగా మాట్లాడటం, ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం, ద్వంద్వార్థాలుగా మాట్లాడటం చంద్రగ్రహ జాతకుల లక్షణాలు. రాజకీయరంగంలో రాణిస్తారు. లలితకళా సంబంధమైన వ్యాపారాలలో, సినిమాలలో రాణిస్తారు. ఆస్మావంటి రోగాలు బాధిస్తాయి. ధనం సంపాదిస్తారు. గాని మూడువంతులు సద్వినియోగం కాదు. అపాత్రదానం చేస్తారు. రహస్యంగా ఆలోచన చేసి పనికిమాలిన వాటిల్లో ధనాన్ని పెట్టుబడిపెట్టి నష్టపోతారు. స్నేహితులు అన్ని విధాలుగా లాభపడి చివరకు విరోధం పెట్టుకుంటారు. కుటుంబ సభ్యుల మాట వినకపోవడం, పైపైన ఆడంబరాలకు మోసపోవడం తరచుగా జరుగుతుంది. లౌకిక ప్రవర్తన వల్ల, వాక్చాతుర్యం వల్ల, మంచితనం వల్ల గండాలను గట్టెక్కుతారు. వివాదాలు, తగాదాలు చిలికి చిలికి గాలివాన కాకుండా జాగ్రత్త పడతారు. బాధ్యత పట్ల గౌరవం, భయం, ఉన్నన్నాళ్లు వీళ్ళని ఎవ్వరూ ఏమీ చేయలేరు. కుటుంబానికి దూరంగా లేని జీవితాన్ని గడిపితే, వీళ్ల జీవితం తెగిన గాలిపటం అవుతుంది. కూల్‌డ్రింక్స్, జలరవాణా, మందుల వ్యాపారంలో, హోటల్ బిజినెస్‌లో రాణిస్తారు. మంచి పరిపాలనా దక్షత కలిగి ఉంటారు. పొరపాటున కూడా వీళ్ళ జీవితంలో మద్యం ప్రవేశించకూడదు. మద్యం అలవాటైతే జీవితాంతం అది అంటిపెట్టుకునే ఉంటుంది. చివరకు మింగేస్తుంది. చంద్రగ్రహ జాతకులు మంచి భక్తి, అనుష్ఠానము కలిగి ఉంటారు. సనాతన సాంప్రదాయాల పట్ల భయభక్తులతో జీవిస్తారు. పుత్రసంతానం పట్ల ప్రేమ అధికం.

***చంద్రగ్రహ లక్షణాలు :***

మనోధైర్యం అధికంగా ఉంటుంది. జల సంబంధమైన విషయాలు ఇబ్బంది కలిగిస్తాయి. అవే జీవితంలో పురోభివృద్ధికి కూడా కారణం అవుతాయి. ప్రతి విషయంలో పోరాటం ఎక్కువగా ఉంటుంది. ప్రతి చిన్న పనికీ ఒకటికి నాలుగు సార్లు కష్టపడాల్సి వస్తుంది. సన్నిహిత వర్గంలో నిజాయితీ పరులు ఉన్నంతకాలం వృత్తి ఉద్యోగ, వ్యాపారులకు ఇబ్బంది ఉండదు. రాజకీయ రంగంలో రాణిస్తారు. మహాలక్ష్మీదేవి పూజ వల్ల చాలా ఆటంకాలను అధికమించగలరు. లలితకళలపై మంచి అవగాహన, ప్రవేశం ఉంటుంది. కళా సంబంధిత వ్యాపారాలలో కూడా రాణిస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. ప్రారంభంలో కొన్ని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. రాణించలేమని భావించిన రంగాల్లో రాణిస్తారు. హాస్యం పట్ల ప్రత్యేకమైన అవగాహన ఉంటుంది. కార్యనిర్వహణకు చక్కని ఉపాయాలు, పథకాలు ఏర్పరచుకుంటారు. తొందరపాటు వల్ల నష్టపోయే అవకాశం ఉంది. నిష్కారణ శత్రువర్గం ఎప్పుడూ పొంచి యుంటుంది. ఊపిరితిత్తుల ఆరోగ్యంపైప్రత్యేక శ్రద్ధ అవసరం. బినామీ పేర్లమీద చేసే వ్యాపారాల్లో ద్రోహం ఎదురవుతుంది. టెండర్లు, ప్రింటెడ్ పనులు, చేతి వృత్తులకు సంబంధించిన కాంట్రాక్టులు అధికంగా లాభిస్తాయి. ధనం స్థిరం చేసుకోవడం సమస్య అవుతుంది. ఆస్తుల సంరక్షణకు సంపాదించడానికి పడినంత శ్రమపడాల్సి వస్తుంది. ప్రజాకర్షణ బాగుంటుంది. నిందలు, పుకార్లు ప్రజల్లో ఉంటాయి. కానీ ప్రభావం చూపలేవు.

క్రీడా సంఘముల విషయ వ్యవహారాలు లాభిస్తాయి. పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తారు. చిన్నచిన్న సంఘటనలు, సరదాగా మాట్లాడిన మాటల వల్ల అధికంగా నష్టపోతారు. సన్నిహిత వర్గాన్ని మితిమీరి ప్రోత్సహించడం వల్ల చివరకు వాళ్ళ వల్లనే అధికపోటీ ఏర్పడుతుంది. వివాదాలు ముదరకుండా ఆదిలోనే పరిష్కరించుకోవడం శ్రేయస్కరం. పంతాలు, పట్టింపులు దీర్ఘకాలంలో లాభించవు. పట్టువిడుపు లౌకిక ప్రవర్తన వల్ల చెప్పుకోదగిన ప్రయోజనం కలుగుతుంది. బంధువులతో విబేధాలు చాలా కాలం కొనసాగుతాయి. అనుకున్న వివాహం ఒకటి చేసుకునేది మరొకటి అవుతుంది. శనిగ్రహ అనుకూల స్థితి ఉన్న వార్కి అనుకున్న వివాహం అవుతుంది. వివాహ జీవితంలో ఒడిదుడుకులు తప్పకపోవచ్చు. సంబంధ బాంధవ్యాలు లేని వారు చేరదీసి ఆశ్రయం ఇస్తారు. ప్రోత్సాహాన్నిస్తారు. జీవితంలో ఇది మలుపుగా మారుతుంది. విదేశీయానం, విదేశీ విద్య, ఉద్యోగం, సాంకేతిక విద్య మొదలైనవి లాభిస్తాయి. భాగస్వామ్య, వ్యాపార వ్యవహారాలు వ్యక్తిగతంగా అసంతృప్తికి దారితీస్తాయి. అనువంశిక ఆస్తి మిగలడం, అనుమానం, స్వార్జితం నిలబడుతుంది. ఎన్ని ఆటంకాలు ఎదురయినా బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు. చట్టపరమైన సమస్యలు ఏ మాత్రం సంబంధం లేని విషయాలు ఇబ్బంది కలుగజేస్తాయి. దైవానుగ్రహం, మేధస్సు, అప్రతిష్ట రాకుండా కాపాడుతుంది. ఉన్నత స్థానాన్ని నిలబెట్టుకోవడానికి చాలా కష్టపడతారు. భోగభాగ్యాలు ఉన్నప్పటికీ ఉనికిని గత జీవితాన్ని మరచిపోరు. అహంభావం లేని వ్యక్తులుగా పేరు తెచ్చుకుంటారు. రవి, చంద్ర గ్రహణాల ప్రభావం ఈ రాశి వారిపై ఉంటుంది.

**శ్లో॥** దధిశంఖ తుషారాభం । క్షీరోదార్ణవ సంభవం ।
నమామి శశినం సోమం । శంభోర్మకుట భూషణమ్॥

**మీ జాతకంలో చంద్రుడు అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా?**
**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి**
**శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

## బుధుడు

బుధునికి బ్రహ్మదేవుని వల్ల గ్రహాధిపత్యం ఇవ్వబడింది. దేవతలకు గురువు బృహస్పతి ఇతని వల్ల విద్యను అభ్యసించడానికి, యువకుడైన చంద్రుడు శిష్యునిగా చేరాడు. బృహస్పతి భార్య తార. ఈమె మహా సౌందర్యవతి. రాక్షసులకు గురువైన శుక్రాచార్యుడు సమ్మోహనం సృష్టించి పుత్రసమానుడైన చంద్రుడికి తారను మోహించేలా చేశాడు. చంద్రుడు గురుపతిని తల్లితో సమానంగా ఆరాధించాడు. కానీ అతని ప్రయత్నాలన్నీ వ్యర్థమైనవి. తార చంద్రుణ్ణి వశం చేసుకుంది. ఆ తేజో రూపమే బుధగ్రహంగా రూపం దాల్చింది. తారాచంద్రుల అక్రమ విలాసాలకు ఫలితంగా జన్మించిన బుధుని బృహస్పతి అంగీకరించలేదు. అతడు తన పుత్రుడు కాదు అన్నాడు. తార కూడా బుధుడు తనయుడు కాదని తేల్చి చెప్పింది. బ్రహ్మదేవుడు ఆ బాలకునికి యోగ విద్యను అనుగ్రహించి గ్రహాధిపత్యం ప్రదానం చేశాడు. బ్రహ్మదేవుడు ఇతని గొప్ప బుద్ధిని సూచించి బుధుడని నామకరణం చేశాడు. బుధుడు అన్ని శాస్త్రాల్లో పండితుడు. కాంతి గల శరీరం గలవాడు. బుధగ్రహానికి అధిదేవత, ప్రత్యధి దేవతా శ్రీమన్నారాయణుడు. ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్రములకు అధిపతి. మిథున, కన్యారాశులకు అధిపతి.



**ఆత్మహత్యలకు కారణమైన గ్రహమేది ?**

మానవులు జీవితం పట్ల మాధుర్యం పెంచుకుంటారు. ఆత్మహత్య ఏ కారణము చేతనైనను అది మానసిక దౌర్బల్యమగును. బుద్ధి వక్ర మార్గాన్ని బట్టినదిగా నిర్ణయించాలి. మనఃకారకుడు "చంద్రుడు", బుద్ధి కారకుడు "బుధుడు". బుద్ధికారకుడైన బుధుడే ఆత్మహత్యకు కారకుడు.

నవగ్రహములలో ఆయుఃకారకుడు 'శని' బలహీనుడై జాతకము నందున్న అట్టి జాతకునికి అల్పాయుర్దాయమని సాధారణ ప్రమాణము. ఆయుఃస్థానమైన అష్టమము 8వ స్థానమున శనియున్న పరిపూర్ణ ఆయుర్దాయము. శని వీక్షించిననూ పరిపూర్ణ ఆయుర్దాయమే, జన్మలగ్నాత్ చంద్రలగ్నాత్ శని బలహీనుడైన ఆయుర్ భంగము అని సాధారణమైన ప్రమాణము. కాలధర్మానికి, ఆత్మహత్యలకి చాలా వ్యత్యాసం ఉంది. ఆత్మకారకుడైన "రవి" ఆత్మహత్యకు కారకుడు కాదు. నవగ్రహములలో ఆత్మహత్యకు ప్రేరేపించని వాడు – "రవి ఒక్కడే". రవి పౌరుషం, అభిమానం కలిగిన క్షత్రియ గ్రహము. ఆత్మహత్యా యోగాన్ని ఇవ్వడు. రాజదండనకు కారకుడు.

1. **బుధునకు రాహుగ్రహ సంబంధముచే –** పురుగుమందులు త్రాగుట, ఎత్తు నుండి దూకుట, విష పూరితమైన ఇంజక్షన్స్, నాటు మందులు మ్రింగుట.
2. **బుధునకు చంద్రగ్రహ సంబంధముచే –** బావిలో దూకుట, నదిలోకి దూకుట, సముద్రంలోకి దూకుట,
3. **బుధునకు –కేతుగ్రహ సంబంధముచే –** పుణ్యక్షేత్రములో ఆత్మహత్య చేసుకొనుట, నిద్రమాత్రలు మింగుట, పొటాషియం సైనైడ్ మింగుట, పాదరసం మింగుట.
4. **బుధునకు శనిగ్రహ సంబంధముచే –** రైలు కింద తలబెట్టుట, వాహనాలకు ఎదురుపోవుట, కత్తితో పొడుచుకొనుట, ఉరివేసుకొనుట.
5. **బుధునకు – కుజగ్రహ సంబంధముచే –** కంఠము తెగక్రోసుకొనుట, నిప్పు అంటించుకొనుట, పిస్టల్‌తో పేల్చుకొనుట.
6. **బుధునకు–శుక్రగ్రహ సంబంధముచే –** అనాయాస మరణము దేనివలన ప్రాప్తించునో దానితో ఆత్మహత్య, మత్తుపదార్థాలు ప్రధానమైనవి. వాహనం స్పీడుగా స్వయంగానే నడిపి యాక్సిడెంట్ చేసుకొనుట వలన.
7. **బుధునకు– గురుగ్రహ సంబంధముచే–** ఊపిరి బిగబట్టుట వలన, ప్రాణాయామం ద్వారా జీవ సమాధి, చితిపేర్చుకొని అగ్ని సంస్కారం చేసుకొనుట.

ఇతర గ్రహసంబంధములేని యెడల బుధుడు ఆత్మహత్య బుద్ధి పుట్టించును గాని అందుకు ధైర్యము నివ్వడు. ఆయుఃకారకుడైన శని బలహీనుడై బుధునికి దుష్టగ్రహ సంబంధముండి అరిష్ట దశ జరుగుచున్నప్పుడు ఇలాంటి ఆత్మహత్య యోగం సంభవం. రాహువు జాతకమందు బలవంతుడైయున్న ఆత్మహత్యా యత్నము విఫలమగును.

**ఒక్కొక్క గ్రహం వలన ఒక్కొక్క సంఘటన –** ఆత్మహత్యకు కారణమవుతుంది.

రాహువు యోగములోనున్న యెడల ఆత్మహత్య విఫలమగును. బుద్ధికారకుడైన బుధుడు ఆయుఃకారకుడైన శని యోగవంతముగా నున్నయెడల ఇట్టి దుర్యోగము ప్రాప్తించదు. ఈ రెండు గ్రహముల స్థితి బాగులేని యెడల ఏదేని సమయంలో చిన్న కారణమైనా ఆత్మహత్యకు ప్రేరేపించును. దశాబలం బాగుగాలేనప్పుడు దుష్ట మృతికి పాల్పడుదురు. శనిగ్రహ యోగము కొరకు–రుద్రాభిషేకం, మరియు రుద్ర పాశుపత హోమం చేయించాలి." బుధుని" ప్రీతి కొరకు విష్ణు సహస్రనామ పారాయణ చేసిన యెడల సంఘటనలు తట్టుకొని నిలద్రొక్కుకోగలరు.

తదుపరి శుభయోగములు పొందే అవకాశం ఉండవచ్చు. తాత్కాలికమైన ప్రబల దుర్యోగమే ఈ "ఆత్మహత్య". మహర్షుల పుస్తకముల ననుసరించి ఇట్టి దుర్యోగములు సులభముగా తప్పించుకొనవచ్చు. "బ్రతికి ఉండిన సుఖంబులు బడయవచ్చునను" రీతిన మనోధైర్యము కలిగి అపమృత్యు యోగమును మానవుడు తప్పించుకొనగలడు. రాబోయే సంవత్సరములలో మనదేశంలో, ప్రపంచంలో ఆత్మహత్యల శాతం పెరుగుతుంది.

బుధుడు సామాన్య గ్రహము. గోచారంలో సూర్యునితో కలిసి గాని, దగ్గరగా గాని ఉంటాడు. అఖండమైన మేధస్సు, జ్ఞాపకశక్తి, చాణక్య నీతి, గణితంలో ప్రజ్ఞ. పరిపాలనా దక్షత, పక్షపాత ధోరణి, ఆర్థిక వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించుట, తన తెలివితేటలతో సంస్థను అత్యున్నత స్థానానికి తీసుకొని వెళ్ళగలడు. బుధుని జాతకుడు చార్టెడ్ అకౌంటెంట్ కావాలన్నా, యమ్.బి.ఏలో రాణించాలన్నా, వ్యాపారం వృద్ధి చెందాలన్నా ఈ గ్రహము అనుకూలత తప్పనిసరి


(బుధుడు బాగా ఉన్నాడా లేదా అనునది జాతకం పరిశీలించి తెలుసుకోవచ్చు) ఇమిటేషన్ వస్తువులను తయారు చేయగలరు. పైరసీలు, డూప్లికేట్స్ చేయడంలో మహాప్రజ్ఞావంతులు. ఇతరులను అనుసరించి వాళ్ళనే దాటిపోయి వీళ్లు ఒక సంస్థగా, సందర్భోచితంగా ప్రవర్తించడం వీళ్ళకు వెన్నతో పెట్టిన విద్య. తడుముకోకుండా అబద్ధాలు చెప్పగలరు. గణితంలో మాయాజాలం వీరి ప్రత్యేకత. సాధారణంగా దురలవాట్లకు దూరంగా ఉంటారు. ఆహార ప్రియులు, ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్రాలకు బుధుడు అధిపతి. బుద్ధి కారకుడు బుధుడు. సమాజంలో జీవించడానికి అవసరమైన లక్షణాలు ఈ బుధగ్రహం వల్లనే సంప్రాప్తిస్తాయి.

***బుధగ్రహ లక్షణాలు -***

వీరు హాస్య ప్రియులు, వ్యవహార సంబంధమైన విషయాలను కూడా తమదైన పద్ధతిలో తెలియజేసి, ఇతరుల్లో మార్పు తేవాలని, తాము అనుకున్నది సామరస్యంగా సాధించుకోవాలని చూస్తారు. సందర్భాన్ని బట్టి మాట్లాడడంలో నేర్పు ఉంటుంది. భవిష్యత్ ప్రణాళిక చక్కగా నిర్మించుకుంటారు. ఉన్నత స్థానాలలోని వారు, బంధువర్గం, స్వకులస్థులు ముఖ్యమైన ప్రతి సందర్భంలోనూ ద్రోహం చేస్తారు. చిన్నతనం నుండే కష్టసుఖాలు, ఎత్తుపల్లాలు చూస్తారు. జీవితంలో ఎంతో అనుభవం ఎన్నో రంగాల పట్ల స్పష్టమైన అవగాహన చిన్న వయస్సులోనే ఏర్పడుతుంది. వివాహం, సంతాన ప్రాప్తి ఊహించిన ఇబ్బందులు ఎదురు కాకుండా నడిచిపోతాయి. మాట తప్పే మనుషులు ఉపయోగించుకొని ప్రత్యుపకారం చేయని వాళ్ళు జీవితంలో అధికంగా కష్టం కలిగిస్తారు. అనువంశికంగా సంప్రాప్తించాల్సిన ఆస్థి అనుకున్నంత చేతికి రాదు. ఇతరుల ధనం మీద, స్వజనుల ఆస్థి మీద పెద్దగా ఆశ, ఆసక్తి ఉండదు. స్వార్జితం పైనే ఎక్కువ దృష్టి ఉంటుంది. పథకం రచించడంలో, అమలు చేయడంలో మంచి నేర్పరితనం ఉంటుంది. ఎవ్వరైనా తోడు లేకపోతే కార్యక్రమాలు చేపట్టడానికి వెనుకాడతారు. ఇది చెప్పుకోదగిన నష్టం కలిగిస్తుంది. సామాజిక భావాలు ఆదర్శంగా ఉంటాయి. ఎక్కువ మందికి నచ్చవు. అవకాశాల్ని సద్వినియోగం చేసుకునే సామర్థ్యం కలిగి ఉంటారు. రాజకీయరంగం పట్ల అమితమైన ఆసక్తి ఉంటుంది. శుక్రదశ, శనిదశ యోగవంతమైన కాలము. మంచి ఫలితాలు సాధిస్తారు. జీవితంలో జరిగిన అవమానాలు నిరాదరణ భవిష్యత్తుకు పునాది అవుతాయి. తాను పడిన కష్టాలు ఇతరులు పడకూడదని భావిస్తారు. శత్రువుల్ని దెబ్బతీయడానికి ఎంతగానో యోచిస్తారు. సమయం చిక్కినప్పుడు ప్రతీకారం తీర్చుకోరు. సంతాన సంబంధిత విషయంలో అనుబంధం ఎక్కువగా ఉంటుంది. కాని ఆలోచనలను సంతానం మీద బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయరు. వీరి ఆలోచనలను, సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని ఇతరులు తిరస్కరించే అవకాశం వుంది. సమస్యలు సృష్టించి పరిష్కరించే వ్యక్తులు ఆంతరంగికులు కావడం జరుగుతుంది. ప్రభుత్వపరంగా, చట్టపరంగా ఉన్న లోటుపాట్లను, లోపాలను అందరికంటే సులువుగా గ్రహిస్తారు. కొంత ధనం చేతికి అందితే దాని ద్వారా మంచి అభివృద్ధి, అందుకు సంబంధించిన మార్గాలను చక్కగా అన్వేషించి వినియోగం చేసుకోగలరు. లెక్కలు అన్నీ కాగితం మీద లేకపోయినా అన్నీ గుర్తుంటాయి. వివాదాస్పద విషయాలకు దూరంగా ఉంటారు. సమస్య వస్తే పారిపోయే తత్వం ఉండదు. ప్రతిఘటన అధికంగా ఉంటుంది. వృత్తి వ్యాపార రహస్యాలు కాపాడుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ ఉంటుంది. స్త్రీల వల్ల అపకారం జరుగుతుంది. (స్త్రీలకు-పురుషులకు) అందరినీ ఐకమత్యంగా ఉంచడానికి గ్రూపు రాజకీయాలు రూపుమాపడానికి అధికంగా కృషిచేస్తారు. వ్యక్తి గత కుటుంబ విషయాల్లో ఇతరుల మితిమీరిన జోక్యం కాలక్రమేణా ఇబ్బంది కలిగిస్తుంది. జీవితంలో రెండు రకాల వృత్తి ఉద్యోగాల్లో ప్రావీణ్యత ఉంటుంది. ప్రధానంగా ఆశ పెట్టుకున్న విద్య కన్నా మధ్యలో నేర్చుకున్నదే జీవితానికి ఉపయోగపడతాయి. అయినవాళ్లు, సన్నిహితుల వలననే ఇబ్బందులు కలుగుతాయి. మనసుకు పట్టనట్లుగా వ్యవహరించి గతాన్ని మర్చిపోతే జీవితంలో ఉన్నత స్థానాలు అందుకుంటారు.

**హిట్లర్‌ది ఆత్మహత్యే**

వివాదాస్పదమైన హిట్లర్ మరణం- ఆత్మహత్య వల్లే సంభవించినది.
ఇందుకు వారి జాతకచక్రమందలి గ్రహస్థితి సుస్పష్టముగా తెలియజేయుచున్నది.




శ్లో॥ ప్రియంగు కలికాశ్యామం। రూపేణా ప్రతిమం బుధం।
సౌమ్యం సత్వ గుణోపేతం। తం బుధం ప్రణమామ్యహమ్॥

**మీ జాతకంలో బుధుడు అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా?**
**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి**
**శ్రీ ములుగుసిద్ధాంతిగారిని సంప్రదించండి.**

## గురువు (బృహస్పతి)

గురు శుక్రులు ఇద్దరూ ప్రజాపతి పుత్రులే! మరీచి ప్రజాపతి పుత్రిక సురూప. ఈమెను అంగీరస మహర్షికి ఇచ్చి వివాహం చేశాడు. మరీచి ప్రజాపతి గురువు మరో ప్రజాపతి పుత్రిక తారను వివాహం చేసుకున్నాడు. ఇంద్రునికి అన్ని విధాలా తోడ్పడటం, అవసరమైన సమయాలలో సలహాలను ఇచ్చి దేవతలను ఆదుకోవడం బృహస్పతి యొక్క కార్యక్రమాలు. బృహస్పతి మహా మేధావి. "అందుకే ఎవరైనా తెలివిగా ప్రవర్తిస్తే వాడు బుద్ధిలో బృహస్పతిలాంటి వాడురా!" అంటారు. అనేక శుభకార్యాలకు, అన్ని రకాల ముహూర్తాలకు బృహస్పతి బలం చాలా ప్రధానమైనది. గురువు రాశి మారినప్పుడల్లా ఒక్కొక్క నదికి పుష్కరాలు సంప్రాప్తిస్తాయి.



నవగ్రహాలలో అతి ముఖ్యమైన గ్రహము గురువు. ఈ గురుగ్రహమును బృహస్పతి అని కూడా పిలుస్తారు. ఈ గురువు ధన కారకుడు. జీవితంలో స్థిరత్వానికి, మంచి హోదా కలిగిన ఉద్యోగానికి, ఉన్నతాధికారి కావడానికి (ఐ.ఏ.యస్, ఐ.పి.యస్.) ఓ రకమైన అందానికి ఈ గ్రహమే కారణము. సమస్త శుభకార్యాలకు గురు గ్రహబలం కలిగిన ముహూర్తం చాలా అవసరం. గురుబలం లేని ముహూర్తం ప్రాధాన్యతలేనిది. ధనకారకుడు గురువే అయినప్పుడు ఈ గ్రహ ప్రాధాన్యత చెప్పడం ఎంత చెప్పినా తక్కువే. ధనమూల మిదం జగత్ అన్నారు. కనుక ఈ గ్రహం ప్రాధాన్యత తిరుగులేనిది అనడంలో ఆశ్చర్యం లేదు. తరతరాల విద్యా, విజ్ఞాన పాండిత్యాలు, సనాతన సాంప్రదాయాలు, చెదరని, తరగని స్థిరాస్తులు లభించడానికి గురువే కారణం. అనువంశిక అధికారానికి, దర్పానికి, కీర్తిప్రతిష్ఠలకు ఈ గ్రహమే కారణం. భోజన ప్రియత్వం ఉంటుంది. పరిశోధనలు చేయడానికి, సమాజంలో మంచిని పెంచడానికి అబద్ధాలను సహించ లేకపోవడం, కులమత, ప్రాంతీయ అభిమానాలు ఈ గ్రహం వల్లనే సంప్రాప్తిస్తాయి. సువర్ణ కారకో గురుః. బంగారానికి గురువు అధిపతి. ఈ గ్రహసంచార ఇతర విశేషాలను బట్టి బంగారం ధర నిర్ణయించడం జ్యోతిష శాస్త్రవేత్తలు చేస్తుంటారు. బంగారం ధర విపరీతంగా పెరుగుతుందని శ్రీ వికృతినామ సంవత్సర పంచాంగంలో (గత సంవత్సరం 2010-11) వ్రాయడం జరిగింది. పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర నక్షత్రాలకు బృహస్పతి అధిపతి. సిద్ధాంతపరమైన విభేదాలు కుల, మత సంబంధమైన విషయాలకు గురువే కారణము. గురుగ్రహ జాతకులు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తాను నమ్మే సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటారు. సమాజంలో ఛాందసులుగా కూడా భావించబడతారు. అపారమైన శాస్త్ర పరిజ్ఞానము, జ్ఞానశక్తి, అష్టావధానం వంటివి గురుగ్రహ అనుకూలత వల్ల సంప్రాప్తిస్తాయి. న్యాయవాదులుగా కోట్లు గడించడానికి ఈ గ్రహ బలమే ప్రధానము. న్యాయమూర్తులుగా మంచి ప్రఖ్యాతి సాధిస్తారు. సంచలనాత్మక తీర్పులు ఇస్తారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తన స్థానానికి న్యాయం చేస్తారు. వృత్తి, ఉద్యోగ విషయాల్లో వీళ్ళకు అందరూ సమానమే. ఎవ్వరికీ ప్రత్యేక గుర్తింపు వెసులుబాటు ఉండదు. తన మేధస్సుతో, సలహాలతో దేవతలను అనేక సందర్భాలలో రక్షించిన దేవ గురువు బృహస్పతి. గురుగ్రహ జాతకులు మంచి వాక్పటిమ-తేజస్సు కలిగి ఉంటారు.

నిజాయితీ, సామర్థ్యం, పరిజ్ఞానం వీళ్ళ జీవితంలో ఓ భాగంగా నడుస్తుంది. ఉన్నంతలో ఇతరులకు సహాయం చేయడం, ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోకుండా తగిన మేరకు సలహాలు ఇస్తారు. నిర్ణయాలు తీసుకునే బాధ్యత వాళ్ళకే వదిలేస్తారు. వివాదాస్పద అంశాల జోలికి వెళ్ళరు. తెలిసో, తెలియకో కుటుంబ సభ్యులు, సంతానం కష్టాల్లో ఇరుక్కున్నా జోక్యం చేసుకోరు. తన మాట కాదన్న వాడిని జీవితాంతం శత్రువులుగానే చూస్తారు. ధనం దానికదే వస్తుంది. వీళ్ళ క్రమశిక్షణాయుతమైన పద్ధతులు, జీవన విధానం ఆచరించాలంటే కలియుగంలో సాధ్యపడదు. త్రేతాయుగం నాటి భావాలు, క్రమశిక్షణ వీళ్ళు పాటించగలరు. దేశభక్తి, దైవభక్తి, వృత్తి ఉద్యోగాల పట్ల అంకిత భావం ఉంటుంది. ఇన్ని మంచి గుణాలు ఉన్నా వీళ్ళకు కుటుంబ పరంగా మనశ్శాంతి ఉండదు. భార్యతో విభేదాలు, సంతానంతో తెగదెంపులు సంభవిస్తాయి. కుటుంబ సభ్యుల వల్ల పరువు-ప్రతిష్ఠలు దెబ్బతింటాయి. పరువు-ప్రతిష్ఠలకు ఇబ్బంది కలుగుతుంది. సంతానం, కుటుంబ సభ్యులు, భార్య ప్రతిష్ఠ దెబ్బతీయడంలో చేయకూడని పనులు చేసి ఇబ్బందులు పెడతారు.

సంతానం పండిత పుత్రః పరమ శుంఠః అను సామెతను నిజం చేస్తారు. బంధువుల ఎదురుగుండా వినయ విధేయతలు నటించి కావలసిన పనులు చక్కబెట్టుకుంటారు. పక్కకు వెళ్ళి తిట్టుకుంటారు. సహోదర, సహోదరీ వర్గానికి ధర్మబుద్ధితో వీళ్ళు చేసే సహాయం పూర్తి వ్యతిరేక ఫలితాలనిస్తాయి. కుటుంబ సభ్యులు సృష్టించే హీన చరిత్రలో బంధువులు భాగస్వాములవుతారు. స్వంత వాళ్ళను-పరాయి వాళ్ళను ఒకే గాట కట్టివేయడం వీళ్ళకు కలిసిరాని అంశంగా మారుతుంది. మనస్సులో మాట ఇతరులకు తెలియదు. పైకి మాట్లాడే మాటలే ప్రామాణికం అవుతాయి. ఈ లౌకిక సత్యాన్ని గ్రహించలేక ఇబ్బంది పడతారు. 16 వేలు గురుగ్రహ జపం-శనగలు దానం ఇవ్వాలి. నిత్యం వైష్ణవ దేవతార్చన చేయాలి.

మంచి లాభాలు, పేరు సంపాదిస్తారు. సక్రమంగా సాగిపోతున్న వ్యవహారాల్లో నూతన ప్రయోగాలు చేసి ఇబ్బందులు కొని తెచ్చుకుంటారు. భూమి సంబంధిత వ్యాపార వ్యవహారాలు కలసివస్తాయి. ఆస్థి విలువ పెరగడమే ధనవంతులు కావడానికి కారణం అవుతుంది. వ్యాపార కూడలి ప్రదేశాలు అద్దెకు ఇచ్చి అమ్మే అదృష్టాన్ని జారవిడుచుకుంటారు. సంతానం వల్ల కుటుంబ ప్రతిష్ట పెరుగుదల ఎలా ఉన్నా వాళ్ళ స్థితి మాత్రం బాగుంటుంది. వాళ్ళ మనస్తత్వం, పద్ధతులు ఏవిధంగా ఉన్నా అదృష్టం కలసి వస్తుంది. జీవిత ప్రారంభంలో తెలిసీ తెలియక చేసిన నిర్ణయాలు, పనులు మంచిగా మలుపు తిరుగుతాయి. చిన్న పాటి వ్యక్తుల కూటమిని బలోపేతం చేస్తారు. జీవితంలో ఘన విజయాలు సాధిస్తారు. అసమర్థులను జాలిపడి అందలం ఎక్కిస్తారు. ఆ అసమర్థులే అఖండులై మీకు బలమైన ప్రత్యర్థులుగా తయారవుతారు. పోటీ లేని చోట కూడా మీ మంచితనం వల్ల పోటీ దారుల్ని మీరే కొని తెచ్చుకుంటారు. ఇతరుల ఎత్తులను చాలా తేలికగా చిత్తు చేయబడిన శక్తి ఉంటుంది. స్వయం కృతాపరాధాలను మాత్రం సరిదిద్దుకోలేరు. సొమ్ము, పదవి, ప్రయోజనాలు కొన్ని సందర్భాలలో మీరు కోల్పోయినా ఇతురులు మీ వల్లనే వాటిని పొందారన్న పేరు సమాజంలో వినిపిస్తుంది. హస్తవాసి మంచిదని అందరూ మెచ్చుకుంటారు. ఫిబ్రవరి, అక్టోబరు నెలల్లో ప్రారంభించే వ్యాపార, వ్యవహారాలు బాగుంటాయి.

భాగస్వామ్యంలో కొంతకాలం మాత్రమే లాభపడతారు. ప్రకృతి సంబంధమైన వైపరీత్యాల వల్ల కొంత కష్టకాలం ఎదుర్కొంటారు. సహోదర, సహోదరీ వర్గం బాధ్యతలు, బాధలు మోయాల్సివస్తుంది. ఇందువల్ల మరొక ఆత్మీయ వర్గం దూరమవుతారు. పై అధికారుల వల్ల క్రిందిస్థాయి సిబ్బంది వల్ల ఏక కాలంలో సమస్యలు వస్తాయి. ఋణాలకు సంబంధించిన విషయాల్లో అసత్య ప్రచారాలు చోటు చేసుకుంటాయి. కోర్టు వ్యవహారాలలో నెగ్గుతారు. ఆత్మీయవర్గం ద్రోహం చేస్తే తప్ప ఏ విషయంలోను ఓటమి ఉండదు.

వృత్తి ఉద్యోగాల పరంగా, ఆధ్యాత్మికంగా అనేకరంగాలలో అనుభవం సాధిస్తారు. మనుషుల మనస్తత్వం తెలుసుకొనడంలో విజయం సాధిస్తారు. ఎవరు ఏ సందర్భంలో ఏ విధంగా ప్రవర్తిస్తారో చక్కగా అంచనా వేయగలరు. మీకంటే వెనుక వచ్చిన వాళ్ళు మిమ్ములను దాటి ముందుకు పోయినా వాళ్ళకన్నా ఆధిక్యాన్ని దీర్ఘకాలంలో సాధించగలుగుతారు. పెద్దలు స్థిరాస్థులు కొన్ని పోగొట్టినా స్వయం శక్తితో తిరిగి సాధించుకోగలుగుతారు. జీవితంలో పరాయి వాళ్ళ వలన ఇబ్బందులు రాకుండా జాగ్రత్త పడగలరు. శత్రు వర్గంపై మీరే విజయం సాధిస్తారు. పగవాళ్ళ వలన ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తారు. ఎటొచ్చీ స్వంత వాళ్ళ వలన ఎదురయ్యే సమస్యల విషయంలోనే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పడమర, దక్షిణం, ఉత్తరం దిశలు అనుకూలము. కుబేర కంకణ ధారణ వల్ల ఆర్థిక, వృత్తిపరమైన స్థిరత్వం కలుగుతుంది.

శ్లో॥ దేవానాంచ ఋషీణాంచ। గురుం కాంచన సన్నిభం।
బుద్ధిమంతం త్రిలోకేశం। తం నమామి బృహస్పతిమ్॥

**మీ జాతకంలో గురువు అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా?**
**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి**
**శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

## శుక్రుడు

కాలము అనే మూడు అక్షరముల ముచ్చటైన పదము. అనన్య సామాన్యమైన అనూహ్య సంఘటనలకు, చారిత్రక సంఘటనలకు సాక్షీభూతమైనది. ఒకటేమిటి సమస్తం కాలగమనాన్నే అనుసరించి ఉంటాయి. శుక్రుడు జమ్మిచెట్టుకు తలక్రిందులుగా వేలాడుతూ.. పరమేశ్వరుని గురించి రెండువేల సంవత్సరాలు తపమాచరించాడు. శుక్రుని భక్తికి మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై శుక్రుడు కోరిన మృత సంజీవిని విద్యను ఉపదేశం చేశాడు. భృగువు అను శుక్రాచార్యుడు కాలపాశం వలన కలిగిన మృత్యువు నుండి ప్రాణిని పునర్జీవునిగా చేయగలిగిన మహోన్నత మంత్రబలము శుక్రాచార్యుని ఆధీనం. సమవర్తి (యముడు) లెక్కలు గట్టి యమపాశంతో క్షణకాలమున



ప్రాణముగైకొనినను తృటికాలంలో అదే ప్రాణిని బ్రతికించగల మంత్రబల సంపన్నుడు శుక్రుడు. ఈ శుక్రుని ఆరాధించడం వలన అపమృత్యుభయం ఉండదు. ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో తులతూగుతారు. ముఖ్యంగా శుక్రునికి అధిదేవత అయిన మహాలక్ష్మీదేవిని ఆరావళి కుంకుమతో పూజించండి. భారద్వాజ గోత్ర మణిపూస అయిన శుక్రుని కూతురు దేవయాని పట్ల విశేషమైన ప్రేమ కలిగినవాడు, తపస్సులో బ్రహ్మతో సమానుడు. శుక్రుని అధిదేవత మహాలక్ష్మీదేవి. శుక్రదోషాలు పోవాలంటే భృగుపాశుపత హోమం చేయాలి. శుక్రుడు కాలానికి కొత్త భాష్యం చెప్పిన మృత్యుంజయుడు. అనేక మంది రాక్షస రాజులు, చక్రవర్తులు తమ రాజ్యాలను ప్రాణాలను పోగొట్టుకున్నా రాక్షసుల యొక్క మంత్రిగా శుక్రుని యొక్క స్థానం సుస్థిరంగా ఉంది.

విలాసవంతమైన జీవితం మానవుడు గడపడానికి స్త్రీ వివాహ సౌఖ్యానికి, సుఖనిద్రకు, ఖరీదైన విలాస వస్తువుల సేకరణ, అధునాతనమైన భవంతి, బహు వాహనములు, ఎండ వేడిమి తెలియకుండా దశాబ్దాలు జీవితం గడుపుట, నూతన వస్త్రములు, నవనాగరికతకు తగినట్లుగా వేషభాషలు, సౌందర్య ఆరాధన, ఇలాంటివన్నీ శుక్రగ్రహ ఆధీనములో ఉండును. ఒక్కమాటలో చెప్పాలంటే సర్వ ఐహిక సుఖకారకుడు శుక్రుడు. జన్మ చక్రములో శుక్రుడు తానున్న స్థితిననుసరించి తన మిత్రగ్రహములైన శని, బుధ, రాహువుల ననుసరించి తన ప్రభావాన్ని తన యోగాన్ని జాతకునికి ఇస్తాడు. భరణి, పుబ్బ, పూర్వాషాఢ శుక్ర నక్షత్రములు, వృషభరాశి, తులారాశి శుక్రగ్రహ స్వంతరాశులు, మీనరాశి, శుక్రునకు ఉచ్ఛక్షేత్రము, కన్యారాశి నీచక్షేత్రము. స్త్రీ సంతానమునకు శుక్రుడే కారకుడు. పురుష జాతకంలో కళత్ర కారకుడు స్త్రీ జాతకంలో భర్తృ కారకుడు " శుక్రుడు".

ఈ శుక్రజాతకులు తమ జీవితమందు స్త్రీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చెదరు. వీరి జీవితంలో యోగ అవయోగములు ప్రధానమైన సంఘటనలు, స్త్రీలపై ఆధారపడి యుండును. భార్య, ప్రేయసి, స్నేహితురాళ్లు, గ్రహస్థితిని బట్టి ఎవరో ఒకరు జీవితంలో ప్రధానమైన మంచి మార్పులకు కారకులగుతారు. సర్వసాధారణమైన జాతకుడు. వివాహానంతరము అత్యంత గొప్ప స్థితిని పొందుట, ధనము, సౌందర్యము కలిగిన స్త్రీ భార్యగా లభించుట శుక్రగ్రహ ప్రభావమే. ప్రేయసి ద్వారా రెండో వివాహం లేక స్నేహితురాళ్ళ ద్వారా సామాన్యమైన జీవితం గడుపుచున్న వారు అసాధారణమైన అదృష్టవంతులగుటకు కారణమగుచున్నది. ఈ రకమైన యోగము శుక్రుడు, యోగకారకుడైన పక్షంలో తన అధియోగాన్ని జాతకునకు తన వింశోత్తరి దశలలో ఇచ్చుచున్నాడు. శుక్ర గ్రహజాతకులు ప్రత్యేకమైన విలక్షణమైన, పదుగురిలో గుర్తింపు పొందే విధంగా వాళ్ళ ప్రవర్తన, వేష భాషలు, రూపము కలిగియుంటారు. వీరు అలంకరణకు ప్రాధాన్యతనిస్తారు. ఉన్నదానికన్నా మరింత చక్కగా కనబడేలా ఉండడానికి ప్రయత్నిస్తారు. ఇందుకోసం ప్రత్యేక శ్రద్ధ, సమయం కేటాయిస్తారు. బాధలు బైటికి చెప్పరు. డాంబికము అధికమయి భంగమగును. ఇందుకు శుక్రుని శాపమే కారణము. ఈ జాతకులు మద్యం సేవించిన పిమ్మట ఒళ్ళు అదుపు తప్పి నోటికి వచ్చినట్లుగా మాట్లాడి, అసభ్యంగా ప్రవర్తించి, విలువ, గౌరవం పోగొట్టుకుంటారు. ఆ పరిస్థితిలో కూడా మనస్సులోని రహస్యాలు మాత్రం బయటపడవు. (చంద్ర, రాహు గ్రహ జాతకులు, శనిగ్రహ జాతకులు ఎంత మద్యం సేవించినా తొట్రుపడక నిగ్రహంతో ఉంటారు.)

శుక్రజాతకులకు గ్రూపులు కట్టడం, రాజకీయాలు లేని చోట కూడా రాజకీయాలు నడపడం, తాను ఎంత ఉన్నత స్థితిలో ఉన్నప్పటికీ, ఏ చిన్నపిల్లాడి వల్లనయినా తనకు కీడు జరుగుతుందనే భయంతో వాళ్ళని అణగ ద్రొక్కడం, తన సలహా పాటించని వారి పతనం కోరుకోవడం, ఒకే సలహా ఇద్దరికి ఇవ్వడం, వాళ్లు గొడవపడుతుంటే తన స్వలాభం చూసుకోవడం, పిచ్చుక మీద బ్రహ్మాస్త్ర ప్రయోగం, తన పరోక్షంలో సమాజం తన గురించి ఏమి చెప్పుకుంటుందో నిత్యం వాకబు చేయడం, నిఘాలు వేయడం, యదార్ధం చెబుతామని ఎవరైనా,“ మీ గురించి చెడుగా మాట్లాడుతున్నా”రని హితవు చెబితే వాళ్ళ మీద పగ పెంచుకోవడం, భజనపరులను చేరదీయడం, వాళ్ళను ప్రోత్సహించడం, శత్రువులను-తన అనుచర, మిత్ర గణంతో చక్కని వ్యూహంతో ఉమ్మడిగా ఎదుర్కోవడం, తన అవసరాల కొరకు తన స్థాయి దిగజార్చుకొని పరులను పొగడడం, సన్మాన, సత్కార సభలు జరపడం, తనకు మళ్ళీ జరిపించుకొనడం వీరి దైనందిన జీవితంలో ఒక భాగం. తన ప్రాధాన్యత తగ్గకుండా ఉండడానికి ఏదో ఒకటి అవసరం లేకపోయినా చేస్తారు. తాంబూలం పట్ల మక్కువ, సినీకళాకారులుగా, డైరెక్టర్లుగా రాణించాలంటే జాతకంలో శుక్ర గ్రహస్థితి ముఖ్యమైనది.

గంభీరమైన కంఠం, లేక కృత్రిమంగా గంభీరముగా మాట్లాడటము, అన్యభాష యందు ప్రవేశము, భార్యపై అనురాగం, మనస్సులో భయం, సెంటిమెంట్, ఫాల్స్ ప్రిస్టేజి, ఏదో ఒక గుర్తింపు ఉండే స్థానం “అతి చిన్నదైనా సరే” లేకపోతే వీరు మనుగడ సాగించలేరు. రాజకీయ రంగంలో కొంతకాలం మాత్రమే రాణించగలరు. వీరి అతి జాగ్రత్త చేటు తెస్తుంది.

పరస్త్రీలతో రహస్య ప్రవర్తనము, ప్రతి విషయము గుప్తంగా ఉంచుట, డామినేటింగ్ నేచర్, శారీరక శ్రమ చేయకుండుట, మేధస్సుతోనే మంత్రాంగం, కాలర్ నలగకుండా సౌఖ్యమైన వృత్తి, ఉద్యోగాలు వీరికి సంప్రాప్తిస్తాయి. తల్లితో, సహోదరీ వర్గంతో అనుబంధం ఎక్కువ. సోదరులతో ఉండదు. ఆడవాళ్ళతో కలిసిపోయి వాళ్ళకు తగినట్లుగా ప్రవర్తించుట, జనులు హేళన చేసిన యెడల అదీ ఓ గుర్తింపుగా భావించి పొంగిపోవడం, స్త్రీ దేవతా భక్తి, పిసినారి తనము, దానహీనత, స్వప్రయోజనాలు ఇమిడి ఉన్న దానాలు మాత్రమే చేయుట, సామాన్యుల కష్టాలపై సామాజిక న్యాయంపై చులకన, లెక్కలేనితనము, తన స్థాయివారిని కించపరచడం, తనకన్నా అధికుల్ని కాకాపట్టడం, పూల మొక్కలు పెంచడం, కళాత్మకమైన వస్తు సేకరణ, అలంకరణ, ఓర్పు తక్కువ, టైమ్ పంక్చ్యువాలిటీ లేకుండుట, పుస్తకము వెనుక నుండి చదువుట (పూర్తిగా చదువరు) ఒకేసారి రెండుమూడు పనులు చేయుట, రెండు రకములు అంటే “నిక్‌నేమ్” సమాజంలో కలిగి యుండుట, చెప్పిన సమయానికి రారు. తమ అమేయ మేధస్సుతో ఎదుటివారి మనస్సులో మాట గ్రహించగల్గుట, తడుముకోకుండా అబద్ధాలు చెప్పడం, తమ సౌఖ్య విలాస జీవితాన్ని క్రమబద్ధమైన వ్యూహంతో సంతానాన్ని, భార్య ద్వారా నడిపించి, ఉన్నత స్థితికి తీసుకొనిరాగలగడం వీరి యోగ కారక లక్షణాలు, సమస్త ధర్మాలు-కర్మలు-ప్రపంచం వేరు. తన కూతురు పట్ల అనురాగం వేరు. వీరికి ఉన్న పుత్రికా వాత్సల్యం చెప్పనలవికానిది. కొడుకుల పట్ల సామాన్యమైన అనుబంధమే.

జాతక చక్రప్రకారం శుక్రుడు, శత్రు, నీచక్షేత్రములలోనున్న యెడల కళత్ర వియోగము శుక్రస్థితి బాగున్ననూ, యోగించినచో, కళత్ర భంగము కలదు. ద్వికళత్ర యోగము, త్రికళత్ర యోగము, ప్రేమ వివాహము అందువల్ల అపఖ్యాతి, అవయోగము అన్యస్త్రీ బానిసత్వము, వ్యసనము, బద్ధకము పరాకాష్టకుచేరి స్త్రీ సంపాదన మీద జీవించుట, వృత్తి, ఉద్యోగం లేకుండా, డాంబికముగా, బిజీగా తిరుగునట్లుగా నటించుట, నీచక్షేత్ర శుక్రస్థితిచే, భార్యతో అన్యోన్యత లేకుండుట, ప్రేమ వివాహ వైఫల్యము, వివాహము శాపంగా అన్ని కష్టాలకు ప్రధాన బిందువుగా మారడం, భార్య వేరొకరితో వెళ్ళిపోవుట, విడాకులు రాకుండుట, స్త్రీలు జీవితాన్ని పాడుచేయుట, చౌకబారు సెంటులు వాడుట, పెంట ప్రోగులు ఊడ్చుట, నీళ్లు పట్టడం, వంట వృత్తి, చిల్లర గుడ్డల వ్యాపారం, వాహనాన్ని పదేపదే తుడుచుకోవడం, చిన్నచిన్న గుడ్డలతో (వస్త్రములతో) సంకోచం లేకుండా నలుగురిలో తిరగడం వంటి లక్షణాలు, యోగాలు సంప్రాప్తిస్తాయి. స్త్రీ జాతకంలో యోగకారక శుక్రుని ఫలితంగా అతి సౌందర్యవతి, చక్కని పలువరుస, నొక్కుల జుట్టు, అహంభావము, శారీరక బలహీనత కలిగియుండుట, ఉన్నత విద్య, వైద్యవృత్తి, సినిమానటి, మోడలింగ్ గర్ల్‌గా రాణించగలరు. భర్తపై ఆధిపత్యం, సంతానానికి వీరిపట్ల గౌరవం, భయం ఉంటుంది. దానశీలత లక్షణాలు, శుక్రగ్రహ, గృహిణి లక్షణాలు విలక్షణంగా ఉంటాయి. భర్త, పిల్లలపైన నియంత్రణ సాధించి బద్ధకంతో పనిచేయక, అనారోగ్య లక్షణాలు వల్లెవేస్తుంటారు. సమాజసేవ, సాహిత్య, సాంస్కృతిక సేవ లాంటి కార్యక్రమాల్లో మాత్రం ఉత్సాహంగా పాల్గొంటారు. (అందుకు రోగం ఉండదు.)

భర్తను అత్తమామల నుండి విడదీయడం, వేరు కుంపటి బెట్టడం, ముందుచూపులేని, అర్థంలేని సామాన్లు కొని డబ్బు నాశనం చేయుట, భర్తకు తెలియకుండా అప్పులు చేయుట, కోడళ్లను వేధించడం, స్వజాతిపట్ల ఏవగింపు, నడుంనొప్పి, రక్తస్రావము, పచ్చకామెర్లు, లోబీపి వీరి రోగ లక్షణాలు. భర్త, పిల్లల వల్ల సౌఖ్యం, గౌరవం. పుట్టినింట్లో సామాన్య స్థితి, వివాహానంతరము గొప్ప స్థితి, రుచికరమైన వంటలు చేయలేకపోవుట, సంకుచిత స్వభావం, మంచి జ్ఞాపకశక్తి వీరి లక్షణాలు. (శుక్రగ్రహ సంక్షిప్త లక్షణాంశ ప్రస్తావనా పర్వము సమాప్తము).

***శుక్ర గ్రహ లక్షణాలు***

జీవితాన్ని పోటీగా తీసుకుంటారు. జీవిత ప్రారంభంలో ఎదురయిన ఘట్టాలకు కుంగి పోకుండా ఉపాయంతో మంచి లక్ష్యాలను సాధించాలన్న పట్టుదలతో ముందుకు సాగుతారు. తమ ఆలోచనా విధానాన్ని చెప్పరు. ఇతరుల కుయుక్తులు వీరిపై ప్రభావం చూపవు. ఎత్తులకు పైఎత్తులు వేయడంలో అందెవేసిన చేయి. మేథావులుగా గుర్తింపు పొందుతారు. అత్యున్నత స్థానాలను అధిరోహిస్తారు. ప్రజాకర్షణ ఎక్కువగా ఉంటుంది. ప్రజల అభిమానంతో ముడిపడిన వృత్తి, ఉద్యోగ, వ్యాపార, వ్యాపకాల్లో బాగా రాణిస్తారు. ఆర్థిక క్రమశిక్షణ బాగా పాటిస్తారు. స్థిరాస్తుల వృద్ధి జరుగుతుంది. అనువంశికంగా వచ్చిన వ్యాపారాలను మార్పుచేసి అభివృద్ధి చేస్తారు. అలంకార ప్రియులు, ఎక్కువమంది అభిరుచి ఎలా ఉంటుందో తేలిగ్గా తెలుసుకోగలరు.

కళా, సాహిత్య రాజకీయ రంగాల్లో రాణిస్తారు. యవ్వన ప్రాయంలో అదృష్టం కలిసి వస్తుంది. జీవితంలో అనేక సుఖాలు అనుభవిస్తారు. తరతరాలకు ఆదర్శంగా నిలుస్తారు. బంధువర్గంతో విభేదాలు ఉంటాయి. ఈ విభేదాలు దీర్ఘకాలం కొనసాగుతాయి. ఏ విషయంలోనూ రాజీ లేకుండా శ్రమించే మనస్తత్వం ఉంటుంది. అన్ని విషయాల్లో కూతురికి మాత్రం మినహాయింపు ఉంటుంది.

వ్యక్తిగత సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకునే ప్రయత్నాలు చేస్తారు. ఓ స్థాయికి వచ్చినా పాత అలవాట్లు, క్రమశిక్షణ పోవు. ఆత్మీయులతో విభేదాలు వస్తాయి. గతం మరచిపోయి ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటారు. డిశంబరు మాసంలో నిర్ణయాలు కాస్త జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. విదేశీయాన ప్రయత్నాలు లాభిస్తాయి. సాంకేతిక విద్యారంగంలో రాణిస్తారు. మంచి మార్గదర్శక, దర్శకత్వ ప్రతిభ కలిగి ఉంటారు. నూనె, అపరాలు, విత్తనాలు, యంత్ర, వాహన సంబంధమైన వ్యాపారాల్లో రాణిస్తారు. ముఖ్యంగా శని మహర్దశ రాజయోగాన్ని ఇస్తుంది. ఈ రాజయోగం వాళ్ళకే పరిమితం కాదు. ఆ దశలో కలిగిన సంతానానికి కూడా వర్తిస్తుంది. జీవితంలో ప్రధానంగా నిందారోపణలు బాధ కలిగిస్తాయి. వైరివర్గం సిద్ధాంతాలను, భేదాభిప్రాయాలను పక్కనుంచి వీరి విషయం వచ్చేటప్పటికి ఏకం అవుతారు. వైరివర్గంలో ఐకమత్యత లేనంత కాలం ఇబ్బంది లేదు. స్వంత వర్గం బెదిరిపోకుండా జాగ్రత్త వహిస్తారు. ఆంతర్యాన్ని గ్రహించే ప్రయత్నాలు చేయరు. స్వజనుల అసమ్మతికి తగిన కారణం కనుగొనడంలో విఫలం చెందుతారు. ఉన్నత స్థానంలోని వారి వల్ల అన్యాయపు తీర్పులు అమలులోకి వస్తాయి. ముఖ్యంగా బాల్యంలో ఉన్నత స్థానాలలోని వారి వల్ల కుటుంబానికి అపకారం జరుగుతుంది. న్యాయపరమైన అంశాలు జీవితంలో ప్రాధాన్యత సంతరించుకోకుండా జాగ్రత్త వహించాలి. సాహసోపేతమైన నిర్ణయాలు కలిసివస్తాయి. ఆత్మీయ వర్గంతో సన్నిహిత వర్గంతో విబేధాలు ఇబ్బంది కలిగిస్తాయి. విలాసవంతమైన జీవితానికి లేక వస్తు సామాగ్రికి ఎక్కువగా ఖర్చు చేసే మనస్తత్వం కలిగి ఉంటారు. పడమటి, దక్షిణ దిక్కులు లాభిస్తాయి. శుక్రమౌఢ్యమి కాలంలో జాగ్రత్త వహించాలి. దీపావళి అమావాస్య నాడు లక్ష్మీదేవి పూజ కలిసి వస్తుంది. ప్రజాబలం, సంఘంలో మంచిపేరు, సన్నిహిత సహచర వర్గం అండదండలు అనుసరించి నడిచే వర్గము ఉంటారు. అత్యున్నత స్థానంలోని వారితో పోరాటం చాలా సందర్భాలలో తప్పకపోవచ్చు. మేధస్సు, స్వీయవిద్య, సాంకేతిక పరిజ్ఞానం, అక్కరకు వస్తాయి. బాల్యంలో మిశ్రమ ఫలితాలు.

శ్లో॥ హిమకుంద మృణాలాభం దైత్యానాం పరమం గురుం
సర్వశాస్త్ర ప్రవక్తారం తం భార్గవం ప్రణమామ్యహమ్॥

**మీ జాతకంలో శుక్రుడు అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా?**
**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి**
**శ్రీ ములుగుసిద్ధాంతి గారు రచించిన శుక్రుడు పుస్తకమును పరిశీలించగలరు మరియు**
**సిద్ధాంతిగారిని సంప్రదించగలరు.**

## శని

**శ**నైః శనైః చరః – శనైశ్చరః మెల్లిగా సంచరించువాడు అని అర్థము. నవగ్రహములలో శనైశ్చరుని స్థానము ప్రత్యేకమైనది. ఫలితాలు వ్యక్తిగతంగాని, ప్రాంతీయపరంగా, ప్రపంచపరంగా ఇవ్వగలిగిన గ్రహము. అవి శుభఫలితాలు అయినా–అశుభఫలితాలు అయినా విపరీతంగా ఉంటాయి. రుద్రాంశ–కాలభైరవ ఉపాసన, ప్రత్యధిదేవత ఈశ్వరుడు. ఏకాదశ రుద్రులలో ఒకడైన సూర్యునకు–ఛాయకు (సంజ్ఞ) జన్మించినవాడు. సావర్ణి, వైవస్వత, యముడు, సత్యాఖ్యుడు, దస్రుడు ఇతని సోదరులు. యమి సోదరి, సావర్ణి, వైవస్వతుడు మనువులుగాను, సత్యాఖ్యుడు, దస్రుడు అశ్వనీ దేవతలుగాను, శనైశ్చరుడు నవగ్రహములలో ఒకడిగా యున్నారు. యమి విరాగియై యమునా నదిగా ప్రవహిస్తున్నది. శనికి తన తల్లి ఛాయ పట్ల గొప్ప భక్తి. తండ్రితో ప్రబల ద్వేషము గలవాడు. రాజ గ్రహములతో ప్రబల విరోధం గలవాడు. రాజరికానికి వ్యతిరేకి. నియంతృత్వానికి వ్యతిరేకి. వేదాంతి, తపస్వి, శ్రమ జీవితము, వైరాగ్యము, సమధర్మము శనిగ్రహ లక్షణాలు. తమ్ముడు తనవాడయినా న్యాయం అందరికీ సమానమేనన్న వర్తన కలిగినవాడు. ప్రపంచంలో అనేక ఖండాలలో రాజరికం నశించి ప్రజాస్వామ్యం రావడానికి ఈ గ్రహ సంచార ఫలితాలే కారణము. ప్రజా సంబంధాలు, ప్రజాదరణ, ఖండాంతర ఖ్యాతి–అధికారము, సాంకేతిక విద్యలు, ఉద్యమాలకు నాయకత్వం వహించుట, జీవితాశయ సాధనకు అన్ని సౌఖ్యాలకు, త్యాగం చేయుట, కాలం కొరకు వేచి యుండుట సామూహికంగా మేలు జరగాలని పోరాడుట–శనిగ్రహ లక్షణాలు. అన్నింటికీ మించి శని ఆయుర్దాయానికి కారకుడు. జాతకంలో ఎన్ని మంచి యోగాలున్నా ఆయుర్దాయం లేకపోతే ప్రయోజనం ఏమిటి? మానవుడు అనేక రంగాల్లో అత్యున్నత స్థితి, భోగభాగ్యాలు అనుభవించడానికి, శాశ్వత కీర్తివంతుడు కావడానికి శని కారకుడు. శని స్వతంత్రించి విశేష రాజయోగం ఇవ్వగలడు. శని దుష్ప్రభావాలు మాత్రమే ఇస్తారన్న ప్రచారం సరియైనది కాదు. ఉత్తరాభాద్ర, పుష్యమి, అనూరాధ నక్షత్రాలకు శని అధిపతి. కుంభ, మకర రాశులకు శని అధిపతి. ఏలిననాటి శని నడుస్తున్నప్పుడు ఎన్నో బాధలు వస్తాయని, దివాలా తీస్తారని, సర్వనాశనం జరుగుతుందని, కొందరు ప్రచారం చేస్తుంటారు. ఇది పూర్తిగా తప్పుడు ప్రచారం. వాస్తవ జీవితంలో ఇలా జరగడం లేదు. ఏలిననాటి శని కాలంలో రాజయోగం పట్టిన వాళ్ళు అనేక మంది ఉన్నారు. కోటీశ్వరులైన వారున్నారు. దేశానికి ప్రధాన మంత్రులు అయినవారున్నారు. ఐ.ఏ.యస్., ఐ.పి.యస్., ఐ.ఐ.టి వాటికి ఎంపికైన వారున్నారు. ఒకటేమిటి అనేక రంగాలలో తిరుగులేని ఆధిపత్యం సాధించిన వారు ఉన్నారు.



ఆయుష్కారకుడైన శని బలాన్ని పరిశీలించిన తర్వాత జాతకాలలో ఇతర అంశాలు పరిశీలించాలి. ఆయుర్దాయము లేకున్నప్పుడు ఎన్ని యోగాలు ఉన్నా ప్రయోజనం ఏమిటి? విశేషమైన జనాకర్షణ,

రాజకీయ అధికారము, ప్రజా సంబంధాలు స్వయం శక్తి, ఆయుర్దాయము, రహస్య జీవనము, సన్యాసము, నైతిక ధర్మము, దానధర్మములు, చట్ట ఉల్లంఘన, ఈశత్వము, ప్రాప్తి, ప్రతీకారము మొదలగు విషయాలు శనైశ్చరుని స్థితిననుసరించి, జాతకునికి సంప్రాప్తిస్తాయి. ప్రకృతి వైపరీత్యములు, విశేష జననాశనము, ప్రజా ఉద్యమాలు శని సంచార స్థితిననుసరించే ఉంటాయి. జన్మనక్షత్రవశాత్ కొన్ని దశలు మానవుడికి వస్తాయి. మరి కొన్ని గ్రహదశలు అసలు రావు. నడిచిన అన్ని దశలు యోగకారమైనవి. అయితే అష్టైశ్వర్యములు సుఖసంపదలు పొందగలడు. జీవితంలో కష్టం అనేది తెలియదు. ఎవ్వరికైననూ ఏల్నాటి శని ప్రభావం తప్పదు. శని దశ అంతర్దశ, ఏల్నాటి శని దశాకాలములలో శని స్వతంత్రించి మహరాజయోగాన్ని, సిరి సంపదల్ని, రాజకీయ అధికారాన్ని, గొప్ప విద్యావంతుడు గాను, వ్యాపారవేత్తగాను, కళాకారునిగాను యోగము నిచ్చుచున్నాడు. సామాన్యులు అత్యంత అదృష్టవంతులగుట సంభవించుచున్నది. అనేక వేలమంది జాతకాల్లో జరుగుతున్న సంఘటనలలో ఇది స్పష్టంగా తెలుస్తోంది. ఏల్నాటి శని కాలంలో శని మహర్దశలో, లేక అంతర్దశలో ఎందరో మంత్రులు, ధన అధికార మదాంధులు, సామాన్య మానవుడు సైతం అనుభవించని దుర్భర కష్టాలు అనుభవించి నహుషభ్రష్టత నొందినారు. ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యము లభించడానికి శని కారకుడగుచున్నాడు. ఆగర్భ దరిద్రులు గొప్ప ధనవంతులుగాను, సామాన్యమైన వ్యాపారులు బిజినెస్ మాగ్నెట్స్‌గాను, మేధావులుగాను, రాజకీయానికి అర్థం తెలియనివాళ్ళు మంత్రులుగాను, గ్రామ పంచాయితీకి కూడా గెలవలేనివారు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి అగుట, ఇతర గ్రహ సంబంధం లేకుండా స్వతంత్రించి రాజయోగాన్ని ఏ రంగంలోనైనా ఇవ్వగల సమర్థుడు శని. సాధారణంగా జన స్రవంతిలో తనకు ఏ బాధకలిగినా శని పట్టిందని, గిట్టని వ్యక్తులను, శత్రువులను శనిలాగా దాపురించాడని నిందించడం, శని దశ అంటే మంచిది కాదనే ఉద్దేశం ఉంది. ఇది పూర్తిగా తప్పు అభిప్రాయం. శని సంబంధమైన విషయాలు తెలియని వారి భ్రమ, తెలియక చేస్తున్న వాచాదోషం. ఈ కలియుగంలో నవగ్రహాలలో శనికి మించి అధిక శుభయోగం ఇవ్వగల గ్రహం మరొకటి లేదు. జాతకచక్రమందు తానున్న స్థితిని అనుసరించి, వివిధ రంగాలలో యోగాన్ని తన దశలో, అంతర్దశలో, ఏల్నాటి శని దశకాలంలో ఇస్తాడు. శని నిష్పక్షపాతి, సమవర్తి. జనాభా సమతుల్యతను కాపాడతాడు. జన్మలగ్నవశాత్ శని యోగకారకుడైన అధిక శుభాన్ని ఇస్తున్నా, భావాన్ని మాత్రం కాపాడడు. ఇదే నిష్పాక్షిక యోగం అని పిలువబడుతుంది. తాను స్థితి పొందిన భావానికి తన లక్షణాలు సమన్వితంగా ఫలితాన్నిస్తాడు. సాధారణమైన వ్యక్తికి జాతకరీత్యా యోగకారకుడైనచో అధికారాన్ని, సేవకుల్ని, వాహనాల్ని, సిరిసంపదల్ని ఇచ్చి తానున్న భావం సరిగాలేనప్పుడు, జాతకుడు తనకంటే పెద్దదైన స్త్రీని పెళ్ళి చేసుకోవడం, లేక కులాంతర వివాహం చేసుకుని అయిన వాళ్ళకు శత్రువై దూరంగా జీవిస్తాడు. భార్యావియోగాన్ని పొందిన జాతకుడు, ఏకాంతమైన జీవితం, అనేక మంది సేవకుల మధ్య ఉండి కూడా ఒంటరితనం అనుభవిస్తారు. ఇది కళత్ర విషయంలోనే గాదు, ఏ భావానికైనా, సహోదరులు, దాయాదులు, బంధువులు, ధైర్యసాహసాలు, పరువు–ప్రతిష్ఠలు, సంతానం, ఆరోగ్యం, పదవి, కీర్తి–కోర్టు వ్యవహారాలు దేనిమీదనైనా తన ప్రభావం, యోగాన్ని వృద్ధి చేసి భావాన్ని దెబ్బతీస్తాడు. (స్థితి సరిగ్గా లేనప్పుడు) బలహీనంగా ఉన్నప్పుడు బలహీనుడైనా, బలవంతుడైనా యోగాన్ని ఇచ్చే విషయంలో సమర్థుడే. తానున్న భావాన్ని వృద్ధి చేస్తాడా, చెడు చేస్తాడా అనేది జాతకుని వ్యక్తిగత జాతకచక్రంలో స్థితిని బట్టి ఉంటుంది. యోగభావాలను వేరు వేరుగా పరిశీలించాలి. శనిగ్రహ జాతకుడు, నైతిక ధర్మానికి ప్రాధాన్యతనిస్తాడు. వీరు చేసిన మేలు మరువరు. పదేపదే కృతజ్ఞతలు తెలుపుతుంటారు. అపకారం చేసిన వాళ్ళకు పదింతలు చెరుపు చేయనిదే వాళ్ళు విశ్రమించరు. కుంభ, నిక్షిప్త భుజంగమువలె సమయం కొరకు వేచి, ఓర్పు వహించి దెబ్బతీస్తారు. శత్రువుల పట్ల క్షమాగుణం ఉండదు. వీరి జ్ఞాపకశక్తి వీళ్ళ శత్రువులకు శాపం. బిడ్డలకన్నా, కూతురు, కొడుకు వరుసైన వారిపై వీరికి ఆపేక్ష ఎక్కువ. వృద్ధుల పట్ల, స్త్రీల పట్ల శ్రద్ధ వహించి కులమత భేదాలు లేకుండా ప్రవర్తిస్తారు. దేవుళ్ళను మార్చరు. ఒకే దేవుడు లేక దేవతారాధన చేస్తారు. వీరి స్వయంకృతాపారాధం, విపరీతమైన నమ్మిక చెడు చేస్తాయి. దాంపత్య సౌఖ్యము తక్కువ (నియంత్రణ తగ్గి సహజ మిత్ర గ్రహాలు నైసర్గిక శత్రువులైనప్పుడు) ప్రత్యర్థులు వీరిని ఏమి చేయలేరు. పట్టుదల, ప్రతీకార వాంఛ అధికము. విద్యయందు నేర్పరితనము, నిద్రలేమిని భరిస్తారు. అన్నపానాదులు లేక శ్రమించెదరు. విశ్రాంతిని దురదృష్టంగా భావిస్తారు. శని దశలో లేక ఏలినాటి శని నడుస్తున్నప్పుడు అధికమైన శుభ సంబంధిత రాజయోగము లేక తత్ సమానమైన యోగాన్ని అనుభవిస్తారు. శని కాలభైరవ ఉపాసకుడు.

***శని సాధారణ లక్షణాలు –***

ఈ రాశి కాలపురుషుడి కర్మ స్థానం చాలా ముఖ్యమైనది. రాశిలో సూర్యభగవానుడు ప్రవేశించినప్పుడు ఉత్తరాయణ పుణ్యకాలం వస్తుంది. శ్రీ వేంకటేశ్వర స్వామివారి జన్మ నక్షత్రం శ్రవణం మకరరాశిలోనిదే. జీవితంలో ఎదురయ్యే సంఘటనల ఆధారంగా అపార అనుభవాన్ని మేధస్సును సొంతం చేసుకుంటారు. ఎక్కువగా వింటారు, అదే విధంగా మాట్లాడతారు. మంచి మాటకారితనం ఉంటుంది. ఎదుటి వాళ్ళు మోసం చేయనంత వరకూ ఇతరులను మోసం చేద్దామన్న ఆలోచనే రాదు. బంధుప్రీతి,స్నేహితుల ఎడల అవ్యాజమైన అనుబంధం వీరి లక్షణం. బలహీనతకూడా. పక్కవాళ్ళ మాటలు విని వాస్తవాలు తెలుసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటారు. ఇది విమర్శలకు దారితీస్తుంది. తన లోపం ఏమిటో తెలుసుకున్నాక చేసిన పొరపాటును తిరిగి చేయరు. తన తప్పును అంగీకరించడానికి వెనుకాడరు. అందరిని సమభావంతో ప్రేమగానే చూస్తారు. తాను ద్వేషించే వ్యక్తులను అభిమానించే వారిని కూడా శత్రువులుగానే చూస్తారు. ఇందువల్ల వ్యక్తిగత ప్రయోజనాలు, సంబంధాలు దెబ్బతింటాయి. అయినా పద్ధతి మార్చుకోరు. సాత్విక స్వభావం, మాటమీద నిలబడే తత్వం ఉంటుంది. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది. సంతానం వాళ్ళ అభీష్టం మేరకు నడచుకొనక కొన్ని సందర్భాలలో ఇబ్బందులకు గురి చేస్తారు. నైతిక బాధ్యతలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. నమ్మిన వాళ్ళ

కోసం పరిశ్రమిస్తారు. చిన్నతనం నుండి ఎక్కువగా శ్రమపడి ఉన్నతమైన ఆశయాలు చిన్నతనంలోనే ఏర్పరచుకొని అవి సాధించడానికి కృషి చేస్తారు.

అనుకున్న వాటిని ఏదో రకంగా సాధిస్తారు. పట్టుదల, అంతర్గత ప్రతీకార వాంఛ, పోటీతత్వం ఎక్కువగా ఉంటుంది. సాధారణమైన శరీర సౌష్ఠవం. అమితమైన జ్ఞాపకశక్తి ఉంటుంది. రచనా, వ్యాసాంగములు, పుస్తక రచన, పరిశోధన, నటన, కళా సంబంధమైన వృత్తి, ఉద్యోగాలలో విశేషమైన నిపుణత ఉంటుంది. అంటే వీళ్ళు చేసే ఏ పనికీ ఇతరులు ప్రత్యామ్నాయం అని చెప్పలేని విధంగా ఉంటుంది. అయితే వీళ్ళ మేధస్సు, ఆలోచనలు శ్రమ ఎక్కువ కాలం దోచుకోబడతాయి, లేక వెలుగులోకి రాకపోవడం జరుగుతుంది. ధనార్జనే ధ్యేయంగా జీవించరు. ధనం ఏదో రూపంలో సర్దుబాటు అయి అవసరాలు గడుస్తాయి. అభిమానించే ప్రజానీకం, నమ్మిన అనుచర వర్గం ఉంటారు. కుల, మత, వర్గాలకు అతీతంగా వారి ప్రవర్తన ఉంటుంది. స్త్రీల వలన అదృష్టం కలిసి వస్తుంది. దాంపత్య జీవితంలో టీ కప్పులో తుపాను వంటి సంఘటనలు ఏర్పడతాయి. అంతకుమించి వీరికి ఇబ్బంది కలగదు. చాలామందికి తండ్రి వల్ల మేలు జరుగదు. జీవితంలో ఉన్నత స్థితికి ప్రజాభిమానే కారణం అవుతుంది. దైవానుగ్రహం కలిగిన వ్యక్తులుగా చెప్పవచ్చు. బంధువర్గం కన్నా బయటి వారి సహాయ సహకారాలు బాగా అందివస్తాయి. ఊహలు నిజం అవుతాయి. అంచనాలు వేయడంలో పొరపాట్లు దాదాపుగా జరగవు. శని దశ, శుక్ర దశ, బుధ దశ యోగవంతమైనది. ఆధ్యాత్మిక విషయాల్లో అంకిత భావం ఉంటుంది. సమాజసేవ, సామాజిక న్యాయాన్ని దైవంతో సమానంగా భావిస్తారు. జీవిత మధ్య కాలంలో మోకాళ్ళ నొప్పులు, కీళ్ళనొప్పులు వంటివి ఇబ్బంది పెడతాయి. ప్రధాన సంబంధాల ఆధారంగా వృద్ధి చెందే వృత్తి, వ్యాపార విషయాలు కలిసివస్తాయి.

శ్లో॥ నీలాంజన సమాభాసం । రవిపుత్రం యమాగ్రజమ్ ।
ఛాయామార్తాండ సంభూతం । తం నమామి శనైశ్చరమ్ ॥

**మీ జాతకంలో శని అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా?**
**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి**
**శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

## రాహు-కేతువులు

సింహిక కశ్యపుని భార్య, ఆమె కుమారుడు రాహువు. మహా విష్ణువు మోహినీ రూపం ధరించి, అమృతాన్ని దేవతలకు మాత్రమే పంచుతున్నప్పుడు ఆ విషయాన్ని గ్రహించిన రవి, చంద్రులు విష్ణువుకు రాహువు మాయను తెలియజేస్తారు. రాహువును అంతమొందించడానికి మహా విష్ణువు సుదర్శన చక్రాన్ని ప్రయోగిస్తాడు. అప్పటికే అమృతం సేవిస్తున్న రాహువు తనపై ప్రయోగించిన సుదర్శన చక్రాగ్ని జ్వాలలకు భయపడి మహాసర్పంగా మరల కామరూపం చెంది అనంత విశ్వంలో అగ్నిజ్వాలలు వెదజల్లుచూ సర్పరూపంలో దూసుకుపోతున్నాడు రాహువు. అయినా సుదర్శన చక్రము విడవక వెంబడించి సర్పరూపుడైన రాహువును రెండు ముక్కలుగా ఖండించింది. అమృత పానము చేత రెండు ముక్కలుగా ఖండింపబడినను రాహువు జీవించియే ఉన్నాడు. పట్టువిడవని రాహువు అర్ధ శరీరంతో సత్య లోకానికి వెళ్ళి బ్రహ్మదేవునికి సాగిలపడి నమస్కరించి జరిగినది వివరిస్తాడు. అమృతపానం చేసిన తను దేవతలతో సమానమని తనకు న్యాయం చేసి వారితో సమానమైన స్థితిని కల్పించమని వేడుకుంటాడు. అందుకు బ్రహ్మదేవుడు అమృతపానం చేసిన నీవు దేవతలతో సమానమైన వాడివే! కనుక గ్రహాధిపత్యం ప్రసాదిస్తున్నాను. ఛాయా గ్రహాలుగా నీ దేహంలోని రెండు భాగాలు రాహు-కేతువులు అను నామధేయాలతో వక్రగతిన సంచరిస్తూ భాసిల్లుతాయని వరప్రదానం చేశాడు బ్రహ్మ.



అనన్య సామాన్యమైన మాయా పాటవాన్ని ప్రదర్శించి అందరినీ ఆశ్చర్య చకితులను చేసిన నీవు కలియుగంలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంటావని రాహువుకు బ్రహ్మ సెలవిచ్చాడు. రాహు-కేతువుల నక్షత్రాలను అప్పుడే నిర్ణయించి గ్రహాధిపత్యం ప్రధానం గావించాడు. అందుకు రాహువు పరమానందభరితుడై "ఓ చతురాననా!" నీవు దయతో చేసిన ఉపకారం ఎప్పటికీ మరువను. ఛాయారూపంలో మా విధులను నీ ఆజ్ఞానుసారం నిర్వర్తించగలము. ఈ అనంత విశ్వంలో మా స్థానాలను నిర్ణయించాలి. స్థిరత్వం చేకూర్చమని ప్రార్థిస్తున్నాను అని అన్నాడు రాహువు బ్రహ్మతో. అందుకు ప్రతిగా బ్రహ్మ మేషం మొదలకుని మీనం వరకు అన్ని స్థానాలలో మీరు యధేచ్ఛగా సంచరించండి. మీరు ఏ స్థానంలో ఉంటే ఆ స్థానాన్ని స్వస్థానంగా భావించి మీ ఫలితాలు మీరు ఇవ్వండి. మీ ఇష్టానుసారంగా ఉచ్ఛస్థితిని, నీచ స్థితిని నిర్ణయించుకోండి అని బ్రహ్మ వరప్రదానం చేశాడు. అమృతయోగం, విషయోగం ఇచ్చుటకు రాహు-కేతువుల కోరికను అంగీకరించాడు. ఈ విధంగా రాహు-కేతువులు గ్రహాధిపత్యం పొంది బ్రహ్మదేవుడు తను కల్పించిన గ్రహాధిపత్యాన్ని ఇతర గ్రహాలకు వివరించారు. వారి క్షేత్రములయందు సంచరించుటకు ఆ క్షేత్ర సంచార కాలమున తమ స్థితిని బట్టి ఫలితాలు స్వతంత్రించి ఇచ్చుటకు అనుమతిని కోరారు. రవి,చంద్ర, బుధ, కుజ, శుక్రులు తమ ఆమోదాన్ని తెలిపారు. వృషభము రాహువుకు ఉచ్ఛక్షేత్రముగా ఇవ్వడానికి శుక్రుడు, వృశ్చికము కేతువులకు ఉచ్ఛ క్షేత్రములుగా ఇవ్వడానికి కుజుడు అంగీకరించాడు. బుధుడు కన్యరాశి స్వక్షేత్రముగా రాహువుకు ప్రదానం చేశాడు. గురువు మీనరాశిని కేతువుకు స్వక్షేత్రములుగా ఇచ్చాడు. ఇక శని క్షేత్రాలైన మకర, కుంభరాశుల్లో సంచార విషయంలో రాహు-కేతువులకు సమస్యలు ఎదురైనవి. మకర కుంభములలో స్వతంత్రించి ఫలితాలు ఇవ్వడానికి శని అంగీకరించలేదు. అంతేగాక మకర, కుంభరాశులకు సంచరించడానికి సైతం శని అంగీకరించలేదు. ఏ రాశిలో అయినా తమతో సంబంధం ఉన్న యెడల తను ఇచ్చే ఫలితాలకు లోబడి ఉండాలని, తనను అనుసరించే ఫలితాలు ఇవ్వాలని వారి స్వతంత్ర ప్రతిపత్తిని అంగీకరించనని తేల్చి చెప్పాడు గ్రహరాజు. అందువలన

రవి జోక్యం చేసుకుని ఇది బ్రహ్మ దేవుని ఆనతి మనము తప్పక అంగీకరించాలని పైగా కలియుగంలో రాహు-కేతువులకు ప్రత్యేక ప్రాముఖ్యతను బ్రహ్మ కల్పించాడని వివరంగా నచ్చ జెప్పాడు శనికి. అందుకు శని కోపించి ఒక కలియుగంలోనే కాదు ప్రతియుగంలో కూడా నాదే ప్రత్యేకత, నన్ను కాదని ఫలితాలు ఎలా ఇస్తారో చూస్తా! గ్రహరాజును అన్న ధీమాతో నాకు ఆజ్ఞను జారీ చేస్తున్నావా! కలియుగంలోను ప్రధాన శత్రువు నీవే! తండ్రివైనా నిన్ను ఉపేక్షించను. నీవు ఇచ్చే ఫలితాలకు నేను వ్యతిరేక ఫలితాలను ఇస్తాను. సూర్యాస్తమయం తరువాత పుట్టిన వారికి పితృకారకుడను నేను కాగలను. ఇదే నా నిర్ణయం. మీకు చేతనైనది చేసుకొమ్మని తేల్చి చెప్పాడు శని. విశేషమైన శక్తివంతులైన శనీశ్వరునితో తమకు విరోధం ఎందుకని రాహు-కేతువులు శనికి పరమమిత్రుడైన శుక్రుని సహాయంతో శనిని వేడుకున్నారు. కొన్ని నిబంధనలతో వారి స్వయం ప్రతిపత్తికి మకర, కుంభరాశుల సంచారానికి అంగీకరించాడు. ఏలిననాటి శని ప్రభావానికి బద్ధులై ఉండాలని ఏదైనా రాశిలో తనతో కలిసి ఉన్నప్పుడు స్వతంత్ర ఫలితాలు ఇవ్వకూడదని, తాను ఇచ్చే ఫలితాలకు లోబడి ఉండాలని, శని షరతులు విధించాడు. పూర్ణ క్రూరగ్రహములు రాహు-కేతువులు సైతం చేయునది ఏమీలేక, శనీశ్వరుని షరతులకు అంగీకరించి నవగ్రహములలో ఛాయాగ్రహములుగా భాసిల్లుతున్నారు.



జాతక చక్రం పరిశీలించునప్పుడు జాతకం గురించి ఒక నిర్ణయం తీసుకునే ముందు రాహుకేతువుల బలాబల పరిశీలన జాతకచక్రంపై వారి సంపూర్ణ నియంత్రణ, మధ్యమ నియంత్రణ, అల్ప నియంత్రణ వీటిపై స్పష్టమైన అవగాహనకు వచ్చిన తర్వాతనే జాతక ఫలితాలను చెప్పాలి. "విషయోగము, అమృత యోగము" ఇవ్వగల అధికారము రాహుకేతువులు కలిగియున్నారని గుర్తుంచుకొనుట అత్యంత ఆవశ్యకము. వారు ఏయే నక్షత్రాలలో ఉంటే ఏయే ఫలితాలు ఇస్తారు? ఏ రాశిలో ఉంటే ఏయే ఫలితాలు ఇస్తారు? లగ్నవశాత్ చంద్ర లగ్నవశాత్ ఏ స్థానాలలో ఉంటే ఏయే ఫలితాలు ఇస్తారు? ఇవన్నీ సర్వ సాధారణమైన ప్రాథమిక అంశాలు. ఎన్నో జ్యోతిష్య గ్రంథాలలో వీటి గురించి వ్రాసియుంది. ఆచరణలో 90 శాతము అలా జరగడము లేదు.  జాతకచక్రంలో కీలక స్థానాలు సహజ, నైసర్గిక, మిత్ర సంబంధము, ఎన్నో గ్రహదశలుగా రాహువుదశ వచ్చింది, ఎన్నో గ్రహదశలుగా కేతువు వచ్చింది, రాహుకేతువుల నక్షత్రములలో ఇతర గ్రహాలు ఎన్ని ఉన్నాయి? ఉంటే వాటి సంఖ్య ఎంత? భాగ్యాధిపతి ఎక్కడ ఉన్నాడు? రాహుకేతువుల మిత్ర గ్రహాలు ఆ లగ్నానికి (పరిశీలిస్తున్న జాతక చక్ర లగ్నానికి) శుభులా? అశుభులా ? శని, కుజులు యోగ కారకులై బలంగా ఉండి వీరిని నియంత్రించే స్థితిలో ఉన్నారా! లేక అవయోగ కారకులై రాహుకేతువుల ఫలితాలను బలపరుస్తారా! పంచమాధిపతి బలీయుడా! అట్టి బలీయుడైన పంచమాధిపతి దశ ఉన్నదా?లేదా? రాహుకేతువుల నైసర్గిక క్షేత్ర  నక్షత్ర దృక్, యుతి హోర షడ్బల విచారణలో వారు బలవంతులా? బలహీనులా? బలవంతులైన ఎడల జాతకచక్రం యందు వారి ఆధిపత్యము ఏ స్థితిలో యున్నది ? ఇతర గ్రహముల షడ్బల విచారణలో యోగ కారకులైన వారు బలవంతులై వున్నారా? బలహీనులై యున్నారా?అట్టి వారు వీరిద్దరితో ఏవిధమైన పొంతన కల్గియున్నారు ? జాతకమందు బాలారిష్ట దోషములు రాహుకేతు గ్రహ సంబంధముగా ఉన్నవా లేక వీరి మిత్ర, శత్రుగ్రహ సంబంధమై యున్నవా అని పరిశీలించి నవాంశమందు ఈ బల విచారణ పునఃపరిశీలించి అన్వయించి, స్థిరమైన అవగాహనకు వచ్చి ఫలితాలను చెప్పడము చేయాలి. అయితే అట్టి ఫలితాలు జాతకునికా, తండ్రికా, తల్లికా, ఇతర సహోదరీ వర్గానికా అనేది చూసి, జ్యోతిష్యశాస్త్రజ్ఞుడు ఆచి తూచి ఫలితాలు చెప్పవలసి ఉంటుంది. కాలసర్ప దోషముతో కూడిన బాలారిష్టము యున్నదా! లేక అపసవ్య కాలసర్పదోషముతో కూడిన బాలారిష్టము యున్నదా! కాల సర్పము నుండి లగ్నముకాని ఏదేని గ్రహాలు కాని బయటపడినవా, అయిన వాటి బలము ఏమి? ఎంత? జాతకంలో జీవిత పర్యంతము వీరిద్దరి అవయోగాలు బయటపడిన ఆ గ్రహము నిలువరించగలదా! లేక తత్ దశా పర్యంతము వరకేనా లేక అది కూడా కాదా! లక్ష దోషాలను రూపుమాపే పూర్ణశుభుడు బృహస్పతి లగ్నమందు ఉండగా ద్వాదశంలో రాహువు వుంటే అప్పుడు ఫలితం ఏమిటి? ఫలితం నిర్ణయించటము శాస్త్రజ్ఞునికి అగ్ని పరీక్ష వంటిది. రాశి చక్రమందు అనేక యోగములుండి నవాంశము నందు కాల సర్పదోషము ఉండిన ఎడల ఆచరణలో ఫలితాలు తారుమారు అవుతాయి. నవాంశములో కాల సర్పదోషము లెక్కించక రాశి చక్రంలో ఫలితాలే చెప్పిన ఎడల అవి ఎంతవరకు నిజం అవుతాయి? ఇలాంటి పరిస్థితులలో గృహము నందు యజమాని భార్య, పిల్లలు విషయ ప్రాముఖ్యతను బట్టి మాతామహులు, పితామహులు, సంబంధిత విషయాల గురించి జాతకం పరిశీలించి వారందరి జాతకాలలో కూడా చెప్పదలచుకున్న ఫలితము నిర్ధారణ అయినచో యోగభావాలను విభజించి ఫలితం స్పష్టం చేయాలి, లేని యెడల ఫలితాలలో తప్పులు  ఉంటాయి.

జాతక చక్రములో యోగములు, రాజయోగములు, ముందుగా పరిశీలించక, వాటిని పక్కనుంచి రాహుకేతువులు అమృత యోగంలో ఉన్నారా, లేక విషయోగంలో ఉన్నారా? వారు బలహీనులా, బలవంతులా అని పరిశీలించి, వారు మంచి యోగంలో ఉంటే ఇబ్బంది లేదు. కనుక జాతక ఫలితాలు తెలియజేయవచ్చును. చెడుగా ఉండి బలహీనులైన ఎడల పెద్దగా అశుభ ఫలితాలు ఇవ్వలేరు. గనుక జాతక చక్రంలోని యోగాలను కొద్దిగా తగ్గించి ఫలితాలు నిర్ణయించవచ్చును. దుర్యోగంలో ఉండి బలంగా ఉంటే శుభయోగాలు, రాజయోగాలు ఖరారు చేయడం కష్టం. ఈ విషయాలు పట్టించుకొనక, దశ, అంతర్దశా ఫలితాలను చాటభారతంలా రాసుకుపోతే, జరిగే విషయాలు వాస్తవ జీవితంలో పరిశీలించాక వేరుగా  ఉంటాయి. ఈ విధంగా జాతకాలు, అభాసు పాలయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. రాహు కేతువుల వల్ల అవయోగం లేకుండా ఉంటే ఇతర గ్రహాలు రాజయోగం ఇచ్చినప్పుడే ఇస్తాయి. అప్పుడు యోగం అనుభవించవచ్చు.

***రాహు-కేతువుల సాధారణ లక్షణాలు***

స్వయం ప్రతిభ కలిగి ఉంటారు. ఇతరుల ప్రతిభా సామర్థ్యాలను చక్కగా గుర్తించగలరు. ఏ పనికి ఎవరు సరియైన వారో తెలివిగా నిర్ణయం చేయగలరు. గణితంలో మంచి పరిజ్ఞానం, జ్ఞాపకశక్తి, బంధుప్రీతి అధికంగా ఉంటాయి. సమస్యలు సృష్టించి పరిష్కరించినట్లుగా నటించే స్నేహిత వర్గం వీరికి ఉంటుంది. ఇతరుల నేర ప్రవృత్తిని గుర్తించగలరు. కాని ఋజువు చేయలేరు. పత్రికా రంగంలో రాణిస్తారు. రైటింగ్ వర్క్‌లో నేర్పరులు, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు సంబంధించిన స్కీములను సద్వినియోగం చేసుకోగల నేర్పు ఉంటుంది. మనీ రొటేషన్ చేయడంలో మంచి నేర్పరితనం ఉంటుంది. త్వరితగతిన ఇతరులపై నమ్మకం ఏర్పరచుకోరు. అయినా నమ్మి మోసపోతారు. మధ్యవర్తిత్వ సంతకాలు, ఇతరుల విషయంలో హామీ ఉండుట మొదలైనవి కలిసిరావు. వీలునామాలు, లిటిగేషన్ వ్యవహారాలు లాభిస్తాయి. మేధావులతో, ఆధ్యాత్మిక గురువులతో సన్నిహిత సంబంధాలు లాభిస్తాయి. అంతర్గత రాజకీయాలు ప్రతిచోటా ఇబ్బంది కలుగజేస్తాయి. కొంత పురోగతి సాధించిన తరువాత మిమ్ములను బైటకు పంపే ప్రయత్నాలు జరుగుతాయి. వివాహ జీవితంలో చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఉండవు. స్వయంకృతాపరాధాలు ఉంటాయి. శుక్రదశ యోగవంతమైనది. మధ్యస్థ జీవితం నుండి విలాస వంతమైన జీవితం గడుపుతారు. ఇబ్బందుల్లో ఉన్న స్త్రీలను ఆదుకొని కష్టాలు కొని తెచ్చుకుంటారు. సంతాన పురోగతి ప్రారంభంలో ఇబ్బందులకు గురి చేస్తుంది. ప్రింటింగ్, టెండర్లు, కాంట్రాక్టులు, న్యాయ సంబంధమైన వృత్తి వ్యాపకాలు రాణింపులో ఉంటాయి. బుధగ్రహం అనుకూలత వల్ల అధికార ప్రాప్తి, ప్రజల్లో మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అదే విధంగా సినీ, టీ.వి, కళారంగాల్లో కూడా అద్భుతంగా రాణిస్తారు. చెస్, క్రికెట్ మొదలైన క్రీడా రంగాల్లో కూడా మంచిగా రాణిస్తారు. బలమైన వర్గాన్ని ఏర్పరచుకుంటారు. వీరికి అనుకున్న కార్యక్రమాలకు, ఆశయాలకు లోబడి పనిచేసే అభిమాన వర్గం ఉంటుంది. హాస్య సంబంధమైన, అంచనాలకు సంబంధించిన రచనలు వెలుగులోకి వస్తాయి. వ్యాపార దక్షత కలిగి ఉంటారు. వ్యాపార విస్తరణ సంతృప్తికరంగా ఉంటుంది. బాగాలేని సంస్థ రూపు రేఖల్ని మార్చి మంచి దారిలో పెట్టగలరు. ప్రతి విషయం లోనూ చివరి వరకూ కొనసాగేలా చూసుకోండి. కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా పనికి రాదు. భూములు, పెద్దలిచ్చిన ఆస్తుల వంటివి అన్యాక్రాంతం అయ్యే అవకాశం ఉంది. కొన్ని వివాదాలు స్థిరాస్తులపరంగా తప్పకపోవచ్చు. మీ మనసుకు నచ్చిన విధంగా గృహం ఏర్పరచుకుంటారు. ప్రయివేటు వ్యక్తులు నడిపే చిట్‌ఫండ్స్ వ్యవహారాల పట్ల జాగ్రత్త వహించాలి. రవాణా వ్యాపారం కుజ దశలో యోగిస్తుంది. విష్ణు సహస్రనామ పారాయణ, సుదర్శన కవచ పారాయణ, సుదర్శన కవచ పారాయణ వల్ల మేలు కలుగుతుంది. గణపతి దేవుని అర్చన విశేష రక్షణ కవచం, ఉత్తరం, దక్షిణం రెండు దిక్కులూ లాభిస్తాయి. రాహువుకు - అధిదేవత- కనకదుర్గాంబ. కేతువునకు అధిదేవత - గణపతి.

**శ్రీ రాహుగ్రహము**

**శ్లో॥** అర్ధకాయం మహావీరం । చంద్రాదిత్య విమర్దనం।
సింహికాగర్భ సంభూతం । తం రాహుం ప్రణమామ్యహమ్॥

**శ్రీ కేతుగ్రహము**

**శ్లో॥** పలాశ పుష్ప సంకాశం తారకాగ్రహమస్తకం।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం । తం కేతుం ప్రణమామ్యహమ్॥

**మీ జాతకంలో రాహువు-కేతువులు అనుకూలంగా ఉన్నారా? లేక ప్రతికూలంగా ఉన్నారా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి శ్రీ ములుగు సిద్ధాంతి గారిని సంప్రదించండి.**

**శ్రీ ములుగు సిద్ధాంతి గారు రచించిన రాహు-కేతువుల పుస్తకం విడుదలై ప్రజాదరణ పొందింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తుంది. మీరూ చదివి మీ సందేహాలను నివృత్తి చేసుకోగలరు.**

## కుజుడు

ఇంద్రుని కోరికను మన్నించి సుబ్రహ్మణ్యస్వామి సర్వదేవతా సైన్యాలకు అధిపతిగా అభిషిక్తు డయ్యాడు. దేవసేనాని (సుబ్రహ్మణ్యస్వామి) మహోజ్జ్వల కాంతివంతమైన సువర్ణమణిమయ రత్నసింహాసనం అలంకరించగా శిరస్సుపై ఉజ్జ్వలమైన శ్వేతవర్ణ చక్రము, మేరు పర్వతశిఖరంపై వెలుగొందు పూర్ణ చంద్ర బింబమును పోలి ఉన్నది. ఏతత్ సమయమున సర్వదేవతల జయజయ ధ్వానము లతో సిద్ధ, సాధ్య, గంధర్వులు, దేవతా గణములు భక్తిపారవశ్యముతో సేవించుచుండగా భక్తవ శంకరుడైన మహాదేవుడు పార్వతీ సమేతముగా అచటికి వేంచేసి పుత్రప్రేమ అతిశయించగా కన్నులారా ప్రియపుత్రుడైన తన కుమారుని వైభవాన్ని చూసి ఆనందపరవశుడై మహాదేవుడు, మహాసేనాని (కుమారస్వామి)ని కౌగిలించుకుని సహస్ర శరచ్చంద్ర కాంతివైభవోపేతమైన కుమారుని ముఖమును చూసి ముద్దాడి, విశ్వకర్మచే నిర్మించబడిన బంగారు కుసుమ మాలను కుమారస్వామి మెడలో అలంకరింప జేసెను. కుమారస్వామికి స్కందుడని, కార్తికేయుడని



నామములు కలవు. ఇంద్రాణి సూచన మేరకు బ్రహ్మదేవుని ఆజ్ఞను అనుసరించి దేవసేన అను కన్యారత్నమును వివాహము చేసుకున్నాడు. నిర్మల విధివిధిజ్ఞుడైన బృహస్పతి మంత్రములు పఠించుచుండగా మంగళవాయిద్యాలు, కిన్నెర కింపురుషుల నాదస్వరములు మిన్ను ముట్టగా, అప్సరసలు నాట్యము చేసిరి. కల్ప వృక్షము నుండి కుసుమ వర్షములు స్కంధునిపై కురిసెను.

మందస్మిత వదనారవిందుడైన కుమారస్వామి దేవసేన పాణిని గ్రహించెను. కుమారస్వామి దేవసేనల వివాహమైన దినము షష్ఠి. ఈ దినము ఎంతో ప్రసిద్ధమైనది. దీనినే సుబ్రహ్మణ్య షష్ఠి అంటారు. తిథులలో శ్రేష్ఠి సుబ్రహ్మణ్య షష్ఠి అంటారు. దేవసేన సమేత కుమారస్వామిని స్తోత్రములలో దేవతా గణములు స్తుతించుచుండగా ఆ సమయమున సప్తమాతృకలు కుమారస్వామి ముందు నిలచి వరములు ప్రసాదించమని అర్థించెను. కుమారస్వామి పెంచిన మాతృకలు ఏడుగురు. వారినే సప్త మాతృకలు అంటారు. సప్తమాతృకలు కుమారస్వామిని కోరిన వరములు రెండు. మొదటిది ఇంతకు ముందున్న మాతృకల కంటే మమ్ములను ఎక్కువ భక్తితో కొలుచునట్లుగా వరమిమ్ము ఇందులకు కుమారస్వామి అంగీకరించక పూర్వము ఉన్న వారి ఆధిక్యతను తగ్గించుట న్యాయ సమ్మతము కాదని తెలిపి రెండవ వరము కోరుకోండి ప్రసాదించెదను అనెను. మేము ఈ లోకమున పిల్లలకు పీడను కలిగించు అధికారమును నీ అనుగ్రహము వెలుగొందునట్లు వరమును ప్రసాదించుము అనిరి. ఇందులకు కుమారస్వామి మిక్కిలి వ్యధ చెంది పిల్లలను పీడించుట న్యాయమా? మీకు ఇదేమి కోరిక అయినా వరమిచ్చితిని పిల్లలను పీడించుట న్యాయము కాదు. మిమ్ములను సేవించిన వారిని శరణు కోరిన వారి పిల్లలను దయతో కాపాడుడు. వారికి శుభములు ప్రసాదింపుము. ఏ తల్లికన్న బిడ్డలను మీరు ఎల్లకాలము బాధించజాలరు. 16 సంవత్సరముల వయస్సు వచ్చిన తదుపరి వారిపై మీ ప్రభావం ఉండదు. అని షరతు విధించి వరం ప్రసాదించాడు. యుగ ధర్మాన్ని బట్టి కలియుగంలో 13 ఏళ్ళ వరకే బాల బాలికపై సప్తమాతృకలకు అధికారం ఉంటుంది. వీరికి రక్షకుడుగా, పాలకుడిగా కుమారస్వామి బంగారు వన్నెగల "అంగారకుణ్ణి" తన అంశతో సృష్టించి సప్తమాతృకలకు అధిదేవతగా నియమించాడు. ఆ అంగారకుడే కుజుడు. గర్భస్థ శిశువుల వేదనకు బాల, బాలికల బాలారిష్ట దోషములకు, చిన్నతనములో వచ్చే వివిధ అరిష్టములకు వ్యాధులకు, ఆధిపత్యం వహిస్తున్నాడు. కుజునకు స్కంధాపస్మారక గ్రహమని మరో పేరు కలదు.

అంగారక గ్రహ అనుగ్రహం మానవ జీవితం మీద తిరుగులేని ముద్ర వేస్తుంది. ప్రతి మనిషి జీవితంలో సొంత ఇల్లు కనీస అవసరంగా మారింది. ఆ ఇల్లు కట్టుకోవడానికి కావలసింది భూమి. భూమికి కారకుడు కుజుడు, భూ సంపదల వల్ల అఖండ ఐశ్వర్యం లభించడానికి కుజుడే కారకుడు. వివాదంలో ఉన్న భూమిని లక్షల్లో కొని తదుపరి కోట్లలో లాభం పొందడానికి కారకుడు కుజుడే. అనేక పట్టణాలలో భూములు కొనుగోలు చేసి ఇళ్లు కట్టించి అమ్మే వ్యాపారంలో కోటానుకోట్లు గడించడానికి కుజ గ్రహ అనుగ్రహమే కారణం. నామమాత్రపు అద్దెకు 99 సంవత్సరాలు లీజుకు తీసుకొని అఖండమైన ధన సంపాదన పొందడానికి కుజుడే కారకుడు. ప్రభుత్వపరంగా నామమాత్రపు ధరలకు లేక ఉచితంగా విలువైన స్థలాన్ని పొందడం కూడా కుజ గ్రహ అనుగ్రహమే. భూమి కొనుగోలుకు నామమాత్రపు అడ్వాన్సు ఇచ్చి మారు బేరానికి అధిక రేట్లలో అమ్ముకొని ధనం సంపాదించడం శ్రమలేని పని. దీనికీ కుజుడే కారకుడు. తనవి కాని భూములను ఆక్రమించి దొంగ దస్తావేజులు సృష్టించి సామూహికంగా అమ్మకాలు చేసి లాభం పొందడానికి అంగారకుడే కారకుడు. కుజగ్రహ జాతకులు బంగారాన్ని అయినా వదులుకుంటారు గాని గజం స్థలాన్ని మాత్రం వదులుకోరు. దీర్ఘకాలికంగా కోర్టులలో నలిగిన అఖండ భూమి సంపద తీర్పుల ద్వారా స్వంతం కావడం అంగారక గ్రహ అనుగ్రహమే. లిటిగేషన్‌లో ఉన్న భూమిని ఇతరులను నమ్మించి అమ్మడం కూడా కుజ గ్రహజాతకులకే చెల్లుతుంది.

ఈ గ్రహ అనుగ్రహం వల్ల రాత్రికి రాత్రి జీవన రేఖ మారిన వాళ్ళు కోకొల్లలు. సంతకం చేయడం కూడా రాని వీళ్ళ దగ్గర మేధావులు, విద్యావంతులు చేతులు కట్టుకొని, జీతం కోసం పని చేస్తారు. వేలాది ఎకరాలు బినామీ పేర్ల మీద స్వంతం చేసుకోవడం కుజగ్రహ జాతకుల లక్షణం. తాను అనుకున్న భూమిని సాధించడానికి, సామదానభేద దండోపాయాలను ఉపయోగిస్తారు. అవసరమైతే ప్రాణాలు తీయడానికి ఎంతమాత్రం వెనుకాడరు. ఒకసారి వీళ్ళ సంపాదన భూములద్వారా మొదలైతే ఆపడం ఎవ్వరి తరం కాదు. స్వయం కృతాపరాధాలు, అత్యాశ వల్లనే వీరు దెబ్బ తింటారు. వ్యాపారం నిజాయితీగా చేసే వాళ్ళ సంఖ్య తక్కువ. **'కుజగ్రహం గురువుతో కలిసి లేక గురు గ్రహ నియంత్రణలో ఉంటే నీతిగా-నిజాయితీగా -స్థిరంగా భూమి వ్యాపారాలు చేస్తారు'.** లేని పక్షంలో నాసిరకం కట్టడాలు కట్టడం, ఎక్కువ ధరకు అమ్మడం చేస్తారు. చెప్పే దానికి, కట్టేదానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. కాంట్రాక్టు పనులలో కూడా నిజాయితీ ఉండదు. కూలిపోయే కట్టడాలు కట్టడంలో ప్రథమ స్థానంలో ఉంటారు కుజగ్రహ జాతకులు. పనులు చూడడానికి , కాగితాల మీద పనులు బాగుంటాయి.

వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుంది. అందువల్ల ఎంతమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా నష్టపోయినా వీళ్ళు పట్టించుకోరు. ఆంధ్రప్రదేశ్‌లో అంతగా పేరు లేని ఓ గ్రామంలో ఓ యువకుడు (సాంబశివరావు) జీవనం సాగక, వ్యవసాయంలో నష్టం వచ్చి పట్నం చేరాడు. రోడ్డు పక్కన ఓ చిన్న కాకా హోటల్ నడుపుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు. తిండి గడవడం కష్టంగా ఉంది. ప్రొద్దుటి నించీ సాయంత్రం వరకు హోటల్ చాకిరీ తర్వాత సరుకులు తెచ్చుకోవడం, రాత్రి ప్రొద్దుబోయి పడుకొని, తెల్లవారు జామున లేచి పిండి రుబ్బుకోవడం, ఉదయానికే అన్నీ సిద్ధం చేసుకొని వ్యాపారం ప్రారంభించడం ఇలా పడుతూ లేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. సాంబశివుడు జాతకంలో కుజుడు ఉచ్ఛ స్థితిలో గురుగ్రహ దృష్టి కలిగి ఉన్నాడు. సాంబశివరావుకి ఊళ్లో పనికి రాని భూమి ఓ పదిహేను ఎకరాలు ఉంది. దానిని కవులుకు తీసుకునే నాధుడు కూడా లేక వదిలేసి పట్నం వచ్చాడు. ఒక రోజు రాత్రికి రాత్రి ఆ పొలాలకు అదృష్టం పట్టింది. వాళ్ళ ఊరు కార్పొరేషన్‌లో కలిసింది. అక్కడ స్థానిక పరిస్థితుల వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరు అందుకుంది.

ఎకరం 2 కోట్ల రూపాయలకు బ్రతిమలాడి పోటీ బడి కొన్నారు. సాంబశివుడి జీవన రేఖ మారింది. పెద్ద హోటల్ లీజుకు తీసుకున్నాడు. గ్రానేట్స్ వ్యాపారం, వస్త్ర వ్యాపారం, రైస్ మిల్లు ప్రారంభించాడు. ఆర్థిక స్థితిని బట్టి ఇంతకన్నా ధనవంతుల కుటుంబం నుండి మంచి

సంబంధం కుదిరింది. దాంతో మామగారి ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారానికి అధిపతి అయ్యాడు. మానవ జీవితంలో అంగారక గ్రహ అనుగ్రహం వల్ల అదృష్టం స్పష్టమయ్యేలా ఫలితాలనిస్తుంది. ఇది వాస్తవ జీవితంలో జరుగుతున్న సంఘటనల్లో ఒకటి మాత్రమే. కుజగ్రహం అనుకూలత లేని జాతకులు వివాదాస్పద భూమిని కొని, సంపాదించినది, దాని మీద పెట్టి కోర్టుల చుట్టూ తిరుగుతారు. విలువైన భూమి అన్యాక్రాంతం అవుతుంది. ఇల్లు అద్దెకిస్తారు. అద్దె రాదు. వాళ్ళు ఖాళీ చేయరు. కష్టపడి కొనుగోలు చేసిన భూమి చాలా కాలం తర్వాత వేరేవాళ్ళదని తెలుస్తుంది. కుజ గ్రహం అనుకూలంగా లేని కారణంచేత అవసరం లేకుండా తమకు ఉన్న భూముల్ని, ఇళ్ళను అమ్ముతారు. దానికి కూడా సమయం,సందర్భం ఉండదు. అమ్మాలి అనే ఆలోచన దానిని అమలు చేయడం మూడు దంబిడీలకు ఇళ్ళను, పొలాల్ని,స్థలాల్ని అమ్మేస్తారు.

పొలం కవులు రావడం లేదని, స్థలం వల్ల ఉపయోగంలేదని, ఇల్లు పాతబడిపోయి అద్దె రావడం లేదని, రిపేరు చేయించడానికి డబ్బులేదని, ఎందుకివన్నీ అనవసరంగా! అమ్మి బ్యాంకులో వేస్తే వడ్డీ వస్తుంది. ఇదీ వీళ్ళు చెప్పే సమాధానం, చూపించే సాకులు. బ్యాంకులో డబ్బులు వేయరు. వేసినా తీసి ఖర్చు పెడతారు. అంతే... కొంతకాలం తర్వాత అత్యంత విలువైనవి పోగొట్టుకున్నామని తెలుసుకుంటారు. అదృష్ట దేవత మోహాన తలుపులు వేశామని బాధపడతారు. కుజగ్రహం అనుకూలంగా లేనప్పుడు జాతకుడు స్థిరాస్తులు అమ్మే వరకూ నిద్రపోడు. వాళ్ళు పుట్టిన సమయాన్ని బట్టి ఇతర వివరాలను అనుసరించి కుజగ్రహం అనుకూలమా! ప్రతికూలమా! అని జ్యోతిష్కుడు నిర్ణయించి తగిన సలహాలు చెప్పాలి. ఇదే జ్యోతిష్య శాస్త్రం వల్ల కలిగే ప్రయోజనం. సాంబశివుని జాతకం చూసి పొలం అమ్మవద్దని జ్యోతిష్య శాస్త్రపరంగా సలహా ఇవ్వడం జరిగింది. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.

### *కుజుని సాధారణ లక్షణములు*

జీవితంలో ఎదురయ్యే సంఘటనల ఆధారంగా అపార అనుభవాన్ని మేథస్సును సొంతం చేసుకుంటారు. ఎక్కువగా వింటారు అదే విధంగా మాట్లాడతారు. మంచి మాటకారితనం ఉంటుంది. ఎదుటివాళ్ళు మోసం చేయనంత వరకూ ఇతరులను మోసం చేద్దామన్న ఆలోచనే రాదు. బంధుప్రీతి,స్నేహితుల ఎడల అవ్యాజమైన అనుబంధం వీరి లక్షణం. బలహీనతకూడా. పక్కవాళ్ళ మాటలు విని వాస్తవాలు తెలుసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటారు. ఇది విమర్శలకు దారితీస్తుంది. తన లోపం ఏమిటో తెలుసుకున్నాక చేసిన పొరపాటును తిరిగి చేయరు. తన తప్పును అంగీకరించడానికి వెనుకాడరు. అందరిని సమభావంతో ప్రేమగానే చూస్తారు. తాను ద్వేషించే వ్యక్తులను అభిమానించే వారిని కూడా శత్రువులుగానే చూస్తారు. ఇందువల్ల వ్యక్తిగత ప్రయోజనాలు, సంబంధాలు దెబ్బతింటాయి. అయినా పద్ధతి మార్చుకోరు. సాత్విక స్వభావం, మాటమీద నిలబడే తత్వం ఉంటుంది. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది. సంతానం వాళ్ళ అభీష్టం మేరకు నడచుకొనక కొన్ని సందర్భాలలో ఇబ్బందులకు గురి చేస్తారు. నైతిక బాధ్యతలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. నమ్మిన వాళ్ళ కోసం పరిశ్రమిస్తారు. చిన్నతనం నుండి ఎక్కువగా శ్రమపడి ఉన్నతమైన ఆశయాలు చిన్నతనంలోనే ఏర్పరచుకొని అవి సాధించడానికి కృషి చేస్తారు.

అనుకున్న వాటిని ఏదో రకంగా సాధిస్తారు. పట్టుదల అంతర్గత ప్రతీకార వాంఛ, పోటీతత్వం ఎక్కువగా ఉంటుంది. సాధారణమైన శరీర సౌష్టవం. అమితమైన జ్ఞాపకశక్తి ఉంటుంది. రచనా, వ్యాసములు, పుస్తక రచన, పరిశోధన, నటన, కళా సంబంధమైన వృత్తి, ఉద్యోగాలలో విశేషమైన నిపుణత ఉంటుంది. అంటే వీళ్ళు చేసే ఏ పనికీ ఇతరులు ప్రత్యామ్నాయం అని చెప్పలేని విధంగా ఉంటుంది. అయితే వీళ్ళ మేథస్సు, ఆలోచనలు శ్రమ ఎక్కువ కాలం దోచుకోబడతాయి. లేక వెలుగులోకి రాకపోవడం జరుగుతుంది. ధనం సాధనే ధ్యేయంగా జీవించరు. ధనం ఏదోరూపంలో సర్దుబాటు అయి అవసరాలు గడుస్తాయి. అభిమానించే ప్రజానీకం నమ్మిన అనుచర వర్గం ఉంటారు. కుల,మత, వర్గాలకు అతీతంగా వారి ప్రవర్తన ఉంటుంది. స్త్రీల వలన అదృష్టం కలిసి వస్తుంది. దాంపత్య జీవితంలో టీ కప్పులో తుఫాను వంటి సంఘటనలు ఏర్పడతాయి. అంతకుమించి వీరికి ఇబ్బంది కలగదు. చాలామందికి తండ్రి వల్ల మేలు జరుగదు. జీవితంలో ఉన్నత స్థితికి ప్రజాభిమానే కారణం అవుతుంది. దైవానుగ్రహం కలిగిన వ్యక్తులుగా చెప్పవచ్చు. బంధువర్గం కన్నా బయటి వారి సహాయ సహకారాలు బాగా అందివస్తాయి. ఊహలు నిజం అవుతాయి. అంచనాలు వేయడంలో పొరపాట్లు దాదాపుగా జరగవు. శని దశ, శుక్ర దశ, బుధ దశ యోగవంతమైనది. ఆధ్యాత్మిక విషయాల్లో అంకిత భావం ఉంటుంది. సమాజసేవ, సామాజిక న్యాయాన్ని దైవంతో సమానంగా భావిస్తారు. జీవిత మధ్య కాలంలో మోకాళ్ళ నొప్పులు, కీళ్ళనొప్పులు వంటివి ఇబ్బంది పెడతాయి. ప్రధాన సంబంధాల ఆధారంగా వృద్ధి చెందే వృత్తి, వ్యాపార విషయాలు కలిసివస్తాయి.

**శ్లో॥** ధరణీ గర్భ సంభూతం । విద్యుత్కాంతి సమప్రభం ।
కుమారం శక్తి హస్తంచ । తం మంగళం ప్రణమామ్యహమ్॥

**మీ జాతకంలో కుజుడు అనుకూలంగా ఉన్నాడా? లేక ప్రతికూలంగా ఉన్నాడా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మొదలైన విషయాలు తెలుసుకోవడానికి శ్రీ ములుగుసిద్ధాంతి గారిని సంప్రదించండి.**

**శ్రీ ములుగు సిద్ధాంతి గారు రచించిన అంగారకుడు పుస్తకం విడుదలై ప్రజాదరణ పొందింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తుంది. మీరూ చదివి మీ సందేహాలను నివృత్తి చేసుకోగలరు.**

# మహోపాధ్యాయ భాష్యాలు

- కాశీలో గంగా సమీపమున నివసించువారు పాపరహితులు.
- కాళ్ళు కడుగుకొని పరిశుద్ధంగా భుజించడం వలన దీర్ఘాయువు కలుగుతుంది.
- తడికాళ్ళతో పడుకోరాదని ధర్మశాస్త్రం.
- సంధ్యాసమయంలో ప్రయాణాలు, నిద్రపోవటం, తినడం చేయకూడదు.
- తూర్పుముఖముగా కూర్చొని భోజనం చేయటం వలన ఆయుష్షు పెరుగుతుంది.
- పడమర ముఖముగా కూర్చొని భోజనం చేయటం వలన సంపద వృద్ధి కలుగుతుంది.
- మోక్షాన్ని కోరుకునేవారు ఉత్తర ముఖముగా భుజించాలి.
- కీర్తికాంక్ష కలిగినవారు, దక్షిణ ముఖముగా భుజించాలి.
- పూర్వజన్మలో చేసిన పాపమే ఈ జన్మలో వ్యాధి రూపములో బాధిస్తుంది.
- విధివ్రాతను తప్పించుకొనుటకు ఎవరూ సమర్ధులు కారు.
- ఒక చక్రంతో బండి నడువనట్లు దైవానుగ్రహం లేనిదే ఏదీ సాధ్యపడదు.
- అంతర్లీనమగు వైరాగ్యము విజయపథంలో నడిపిస్తుంది.
- ఆశను వదలనివాడు సుఖమును పొందలేడు.
- గుణహీనుడయిన వాని అందము వ్యర్థము.
- ఓర్పు గొప్పది – కోపము నుండి రక్షిస్తుంది.
- సంతోషమే అన్ని సుఖాలకు మూలం.
- అందరిలోనూ మంచిని చూడు – సాధ్యమైనంతవరకు ఆచరించు.
- విఘ్నములకు ఐకమత్యం ఎక్కువ కలిసికట్టుగా వస్తాయి.
- తెలుసుకొన్న కొద్ది తెలియవలసిన విషయాలు ఉంటూనే ఉంటాయి. విద్య అనంతము.
- సజ్జన సహవాసం ఎన్నో జన్మల పుణ్యఫలం.
- నిలకడలేని గెలుపుకన్నా దైవాన్ని నమ్ముకోవడం వలన స్థిరమైన మనశ్శాంతి కలుగుతుంది.
- అన్ని ఆశ్రమాలలోకి గృహస్థాశ్రమం గొప్పది.
- తొర్రలోని నిప్పు చెట్టును దహించినట్టు – దురాశ మానవుని దహించివేస్తుంది.
- తామరాకు మీద నీటి బిందువు వలె జ్ఞానులు మమకారం చెందరు.
- ధైర్యశాలియైన కార్యదక్షుడు అదృష్టాన్ని నమ్ముకోడు.
- మన ఆలోచన సరియైనప్పుడు మార్గాలు కూడా సుగమంగా ఉంటాయి.
- క్రమశిక్షణ విజయానికి పునాది.
- మంచి అలవాట్లను అలవరచుకోవడం సుసాధ్యమే. (ప్రయత్నిస్తే)
- లక్ష్యంలేని జీవితం–తీరం చేరని పడవ.
- మానవునికి ముసలితనం ఉందికాని, కోరికలు ఎప్పుడూ పడుచువే.
- యావజ్జీవితం సుదీర్ఘగ్రంథం పఠనం వల్ల తెలియని జ్ఞానం యోగుల అనుభవం ద్వారా తేలిగ్గా తెలుసుకోవచ్చు.
- రేపుకు రూపులేదు. కృషితో కానిది లేదు.
- ఆత్మవిశ్వాసమే అభివృద్ధికి తొలిమెట్టు.
- నిజమైన విజేత ఓటమికి కృంగిపోకుండా కారణాలు అన్వేషిస్తాడు.
- నిద్రించడానికి ముందు ఆరోజు చేసిన మంచి పనిని గుర్తు చేసుకోండి.
- సోమరికానంతవరకు విజయలక్ష్మీ కటాక్షం లభిస్తుంది.
- ఉభయ సంధ్యలలో నిద్రించువారికి – లక్ష్మీ ప్రసన్నం ఎప్పటికో?
- నిపుణుల సలహామేరకు చేసే పనులు త్వరితగతిన ఫలిస్తాయి.
- సజ్జన సాంగత్యం కల్పవృక్ష ఛాయ వంటిది – సర్వసుఖాలకు మూలం.
- గోమహాలక్ష్మికి అర్పించే గుప్పెడు పచ్చిక కొండంత పుణ్యాన్ని ఇస్తుంది.
- పాపపుణ్యముల వల్లనే జన్మ కలుగుతుంది.
- అధర్మం వల్ల పుట్టి అనుభవానికి చేదుగా ఉండే గుణమే దుఃఖం.
- చిత్త వృత్తులను నిరోధించడమే యోగం.
- కర్మరాహిత్యం వలన ఏర్పడిన ఆత్మానుభవమే మోక్షం.
- తల్లిదండ్రుల తరువాత హితాన్ని కోరేవాడు స్నేహితుడొక్కడే.
- పెద్దలు ఇచ్చే ఆశీర్వాదం వలన ఆయువు, యశస్సు, విద్యాబలం వృద్ధి చెందుతాయి.
- శరీరంతో ఆత్మకేర్పడే సంబంధమే జన్మ.
- మేధావికి ఏకాంతము – ప్రాణ మిత్రుడు.
- జ్ఞానాన్ని మించిన సుఖము – కోపమును మించిన అగ్ని లేవు.
- అన్నిటికన్నా ఆత్మబలం గొప్పది.
- ప్రియభాషిత్వం కార్యసాధకుని ప్రథమ లక్షణం.
- సజ్జన సహవాసము కలిగి ఉండటమే అదృష్టమునకు పునాది.
- సోమరితనము గలవారికి విద్య ఆమడ దూరంలో ఉంటుంది.
- ధనవంతులకు లోకమంతా బంధువులే.
- సూర్యనారాయణుని సేవించు – ఆరోగ్యం కలిగి ఉండు.
- సాత్వికాహారం తీసుకోవడం వలన సత్వగుణ వృద్ధి కలుగుతుంది.

* తీసుకొన్న దక్షిణతో బ్రాహ్మణుడు తృప్తి పడాలి.
* వేదము వినడం వలన శుభాలు కలుగుతాయి.
* భారతీయ విజ్ఞానమే వేద శాస్త్రములు.
* నిరంతరము దైవనామము చేయగలగినవాడు ధన్యుడు.
* కోపమును ధ్యానముతో జయించవచ్చు.
* తల్లిని దైవంగా పూజించువానికి భూమి మీద సకల సంపదలు లభిస్తాయి.
* కండబలముకన్నా బుద్ధిబలము గొప్పది.
* పండితులకు కీర్తికాంక్ష అధికంగా ఉంటుంది.
* సాధన లేకుండా సంగీతం – ప్రజ్ఞ లేకుండా కీర్తి కలగవు.
* ఆత్మబుద్ధి సుఖమును – పరబుద్ధి చేటును కలిగిస్తాయి.
* ఎవరు ఎట్టి ప్రయత్నము చేయుదురో వారికి అట్టి ఫలితమే లభించును.
* పూర్వజన్మ సుకృతం కలవారికే లలిత కళలు అబ్బుతాయి.
* పాపపుణ్యములే సుఖదుఃఖములకు మూలము.
* దాన ధర్మములు చేయువారికి – కీర్తి త్వరితగతిన లభిస్తుంది.
* మేరుపర్వతం కన్నా బాధ్యతలు బరువైనవి.
* పుస్తకపఠనానికన్నా అనుభవజ్ఞానమే గొప్పది.
* వర్తమానంలో శ్రమించేవారికి భవిష్యత్తు సుఖవంతంగా ఉంటుంది.
* వినడానికి తేలిగ్గా, ఆచరించడానికి కష్టంగా ఉండేది ధర్మం.
* కొండకంటే నింద బరువైంది.
* స్త్రీలను గౌరవించువారి ఇంట సంపదలు వృద్ధిచెందుతాయి.
* అన్ని సంపదలకన్నా ఆరోగ్యము ఎంతో ముఖ్యమైనది.
* ఎవ్వరి మనస్సు నొప్పించనివాడు ధన్యుడు.
* విద్య వల్లనే మానవుడు గౌరవింపబడుతున్నాడు.
* న్యాయముగా ఆర్జించిన ధనమే నిలకడగా నిలుస్తుంది.
* బ్రాహ్మణ, క్షత్రియులు వడ్డీ వ్యాపారం చేయరాదు.
* మృత్యువు కన్నా వ్యసనమునకే మానవులు భయపడాలి.
* అర్ధరాత్రియందు స్నానము చేయకూడదు.
* భోజనము చేసిన తరువాత స్నానము చేయకూడదు.
* గోభూదానముల కన్నా విద్యాదానం గొప్పది.
* క్రమపద్ధతిగా ప్రాణాయామం చేయడం వలన ఆయుర్వృద్ధి కలుగుతుంది.
* బ్రహ్మజ్ఞానానికి కర్మఫలము అంటదు.
* చిత్తశుద్ధి లేక చేయు దానములు ఫలించవు.
* వృధాగా కాలము గడుపువాడు వ్యర్థుడు.
* కామముతో సమానమైన వ్యాధి మరొకటి లేదు.
* ఆశను జయించినవాడు సర్వమునూ జయించినట్టే.
* ఆపదలలో ఆదుకొనువాడే నిజమైన మిత్రుడు.
* ఎన్ని కష్టములు వచ్చినా ఆత్మసాక్షికి విరుద్ధముగా పోరాదు.
* అందరిలోని మంచిని గుర్తించు.
* అన్ని వ్రతములలోకి అహింస గొప్పది.
* అన్ని ధర్మములలోకి స్వధర్మాచరణమే ముఖ్యమైనది.
* కలహ మూలకారణము ఈర్ష్యయే అవుతున్నది.
* భగవత్ సృష్టిలో వ్యర్థమైనది ఏదీ లేదు.
* ప్రయత్నశీలికి మాత్రమే భగవత్ సహాయం లభిస్తుంది.
* దేశకాలాదులననుసరించి ధర్మ స్వరూపము మారుతూ ఉంటుంది.
* మౌనమనే ఆయుధంతో కలహాన్ని జయించవచ్చు.
* అప్పులేనివాడు నిజమైన పొదుపరి.
* సద్గుణములు కలిగి ఉండటమే మహదైశ్వర్యము.
* నలుగురికి పంచి తాను తినవలసినది ప్రసాదం.
* సంతోషమును నలుగురితో పంచుకొనవలెను.
* రావిచెట్టుకు ఏడుసార్లు ప్రదక్షిణ చేయడం మంచిది.
* భగవంతుని స్మరించిన క్షణములే అమృత ఘడియలు.
* తల్లిదండ్రులను విడనాడినవాడు గొప్ప పాపి.
* లోకమున ధర్మార్జితమైన కీర్తి మాత్రమే శాశ్వతమైనది.
* ధర్మము నీడలో మెలిగేవారికి ఓటమి ఉండదు.
* ప్రతిఫలాపేక్ష లేక సహాయపడువాడే నిజమైన మిత్రుడు.
* ప్రపంచమున అన్నిటికన్నా చంచలమైనది మనస్సు.
* అన్నిటికన్నా నిత్యనూతనంగా ఉండేది ఆశ.
* ధర్మశీలుడు, సంతృప్తిపరుడు ఎన్నడూ ఎవరికి భయపడడు.
* కత్తి యుద్ధము కన్నా – వాగ్వివాదము వల్లనే కష్టనష్టములు ఎక్కువ.
* జ్ఞానికి ఎన్నడూ చింత ఉండదు.
* కార్యసాధకుడికి ఆరంభ శూరత్వము కూడదు.
* ధనసంపదనైనను వీడవచ్చు కాని ఆత్మ గౌరవమును వీడరాదు.

* ఎదుటివారిని యాచించనంతవరకే కీర్తి స్థిరముగా ఉంటుంది.
* పరోపకారబుద్ధి లేనివాడు భూమికి భారము.
* అహంభావము అగ్నికన్నా ప్రమాదమైనది. వివేకమును సైతం దహించివేస్తుంది.
* శ్రేయస్సు కోరువాడు కృతఙ్ఞుణ్ణి వెనువెంటనే వదిలివేయాలి.
* దైవభక్తి, దేశభక్తి లేనివాడు వ్యర్ధుడు.
* దేహసౌందర్యము కన్నా మానసిక సౌందర్యము గొప్పది.
* మరిణించినా వెంటవచ్చునది ధర్మమొక్కటే.
* సంపదలను పెంపు చేసుకుంటూ దానశీలుడైన ధనవంతుడు ధన్యుడు.
* కారణము లేకయే అతిగా బాధపడువాడు నిజమైన వ్యాధిగ్రస్తుడు.
* కష్టకాలం తరువాత వచ్చే సుఖం కొద్దిదైనా ఎక్కువ సుఖాన్ని ఇస్తుంది.
* శాంతిగలవాడు సూర్యుడికన్నా ఎక్కువగా ప్రకాశిస్తాడు.
* క్షమ, దయ, శాంతి వంటి సుగుణములను ఎప్పుడూ ఎల్లరూ కలిగి ఉండాలి.
* ప్రయత్నంతోనయినా పాప బుద్ధికి దూరంగా ఉండాలి. అప్రయత్నంగానైనా దానశీలత కలిగి ఉండాలి.
* తన ప్రవర్తనతో తల్లిదండ్రులను సంతోష పెట్టడం పుత్రధర్మం.
* సాధన వలన ఎంతటి మహత్కార్యాన్నయినా సాధించవచ్చు.
* ఆపదలలో వదలకూడని బంధువు - ధైర్యము.
* ఇతరుల వలన పొందిన చిన్న మేలునైనా మరువక యుండటమే మానవత.
* మానవుల పాపాలు దగ్ధం చేయడానికే భగవంతుడు గోవును సృష్టించాడు.
* అడగనిదే ఎవరికీ సలహాలు ఇవ్వరాదు.
* మితిమీరిన ఆత్మవిశ్వాసం మొదటికే చేటు.
* బంధువులను కూడా శత్రువుగా మార్చే శక్తి ధనానికి మాత్రమే ఉంది.
* దుష్టుడిని ఎదిరించడం కన్నా దూరంగా ఉండటం మేలు.
* భగవత్ నివేదితమైన అన్నము దేహ పుష్టిని, మానసిక పుష్టిని ఇస్తుంది.
* ఎంతటి ప్రయోజనమున్నా దుర్జనులను ఆశ్రయించకూడదు.
* పాలలో నెయ్యి దాగినట్లు అందరిలోనూ దైవం ప్రకాశిస్తోంది.
* వివేకవంతుడు గాని విద్యార్ధి- వాసనలేని పుష్పము ఒక్కటే.
* అన్ని గుణములలోకి క్షమాగుణము గొప్పది.
* ఆత్మబలం కలవాళ్ళు బక్కచిక్కినవారైనా బలవంతులు.
* తనలాగే అందరినీ చూసే మంచి గుణాలు కలిగినవాడే పండితుడు.
* అన్నిటికీ మనస్సే మూలం. మనస్సు స్వచ్ఛంగా ఉంటే ఎదుటివారు మంచివారుగా కనబడతారు. మనస్సు పాప పంకిలమైతే ఎదుటివారు దుర్మార్గులుగా తోస్తారు.
* ధనవంతునికి అహంభావము కూడా అలంకారమై వర్ధిల్లుతుంది. (ఇది కలియుగంలో లోక నీతి.)
* సంస్కారమును కలుగజేయని విద్య - సువాసన లేని పుష్పం వంటిది.
* దుష్ట మంత్రి వలన రాజు నశించునట్లు, భార్యాభర్తలలో ఏ ఒక్కరు సహకరించకపోయినా కుటుంబం రాణించదు.
* తామరల వలన కొలను అందంగా ఆహ్లాదకరంగా ఉంటుంది. సత్సంతానం వలన గృహస్థాశ్రమం ఆహ్లాదకరంగా ఉంటుంది.
* గురువులను ఎదిరించడం అధర్మం.
* సమయస్ఫూర్తితో మెలగటమే సత్పురుషులకు ప్రథమ లక్షణంగా చెప్పబడింది.
* ఎంతటి వ్యాధి అయినా ఔషధంవలన నశించినట్లు మంచి స్నేహం వలన ఎంతటి మానసిక దౌర్భల్యమైనా దూరం అవుతుంది.
* గురువులకు కూడా గురువిద్య - అది లేనివాడు వ్యర్థుడు.
* మేఘముల గర్జనలకు - భార్యాభర్తల కలహములకు ఆరంభం సూరత్వము ఎక్కువ. ఫలితం మాత్రం శూన్యం.
* అపాత్ర దానము, అడవికాచిన వెన్నెల ఒక్కటే.
* నీటిలో కనబడే సూర్యుని ప్రతిబింబమును చూడరాదు.
* గోవులను, తులసిని, మారేడు వృక్షమును, ధర్మము గలవారిని మహాలక్ష్మి ఎప్పటికి వీడకుండా ఉంటుంది.
* ఒకరు ధరించిన చెప్పులను వేరొకరు ధరించరాదు.
* ఉప్పు, నెయ్యి, నువ్వులు, పత్తి, నూనె, ఒకరి చేతి మీదగా వేరొకరు తీసుకొనరాదు.
* ఎదుటివారిని చూసి గేలి చేయరాదు. అలా చేసిన కాలము నిన్ను ఎగతాళి చేయును.
* మాటలతో జయించలేనిది - కోపముతో నశించనిది ఏదీలేదు.
* ధైర్యమే నిజమైన స్నేహితుడు.
* పండితులకు కూడా పరనిందవలన పాపం కలుగుతోంది. కనుక ఎవ్వరినీ పరనింద చేయరాదు.
* వర్షం వలనే వ్యవసాయం లాభించినట్లు, కృషివలనే మానవ ప్రయత్నాలు ఫలిస్తాయి.
* పితృకర్మలను సభక్తికంగా నిర్వహించడం వలన వంశవృద్ధి కలుగుతుంది.
* దయాదాక్షిణ్యాలు చూపలేని మానవజన్మకన్నా గుండె లేని బండ మేలు.
* భయంకరమగు వైతరణీ నదిని దాటించే శక్తి - దాన ఫలితానికి మాత్రమే ఉంది.

* గుడ్లగూబ సూర్యకాంతిని చూడలేనట్లు - దుర్మార్గులకు మంచివారే కనిపించరు.
* బుద్ధిమంతుడి దగ్గర ఉండే సంపద వల్ల పదుగురికి మేలు కలుగుతుంది. బుద్ధిహీనుని సంపద వానికి కూడా ఉపకరించదు.
* అహింసను మించిన ధర్మం-దానాన్ని మించిన వ్రతం మరి లేవు.
* పరుల సొమ్ముతో చేసే దానం బూడిదలో పోసిన పన్నీరవుతుంది.
* రజోగుణం వల్ల పుట్టిన కామక్రోధాలు మానవునికి ప్రధాన శత్రువులని భగవద్గీత ఉపదేశిస్తోంది.
* అందరి మంచిని మనసారా కోరుకోవడం దయ అనబడుతుంది.
* తాను సహాయం చేయలేకపోయినా, సహాయం చేసే దారినైనా చూపాలి.
* సంసారాన్ని అంటిముట్టకుండా వైరాగ్యాన్ని అవలంబించిన వారికే నిజమైన శాంతి లభిస్తుంది.
* పరాక్రమవంతుని కన్నా అదృష్టవంతుడు గొప్పవాడు.
* చుక్కలలో చంద్రుని వలే కలియుగంలో ధనవంతునికే ఖ్యాతి లభిస్తోంది.
* రాగద్వేషాలనే కత్తెరలో చిక్కకుండా తప్పుకు తిరుగువాడే నిజమైన ఆత్మజ్ఞాని.
* పుస్తక జ్ఞానముకన్నా అనుభవ జ్ఞానమే గొప్పది.
* నిరంతరము మంచి మాటలే వినడం వలన అప్రయత్నంగానే మంచి చేయగలుగుతాం.
* ధనవంతునికి అందరూ బంధువులే. బీదవానికి అందరూ విరోధులే.
* శరీరం అనే రథానికి బుద్ధి సారథి. ఇంద్రియాలే ఆ రథానికి గుర్రాలు, మనస్సే ఆ గుర్రాలకు కళ్ళెం.
* ఎవరి కర్మను వారే నిర్మించుకుంటారు. కనుక మంచి కర్మలు చేయటం ఉత్తమం.
* ఆశ విజయానికి తొలిమెట్టైతే - ఆత్మనూన్యతా భావం అపజయానికి తొలిమెట్టు.
* చరాచర జగత్తు యావత్తులో భగవంతుని చూడగలగడమే నిజమైన సాధన.
* మలినం కలిగిన అద్దంలో ప్రతిబింబం కనబడనట్లు, మాలిన్యం కలిగిన మనస్సుకు భగవంతుడు గోచరించడు.
* కష్టాలు వచ్చినా నిబ్బరంగా ఉండగలిగే వారు అరుదు.
* అనురాగంతో మనస్సును - ఓర్మితో కష్టాలను జయించవచ్చు.
* కక్షాకార్పణ్యాల వల్ల రాగద్వేషాలు - దయాదాక్షిణ్యాల వల్ల సుఖశాంతులు వర్ధిల్లుతాయి.
* స్త్రీలంతా దేవీ స్వరూపులని పురాణాలు చెబుతున్నాయి.
* నిండుకుండ తొనకనట్లే అల్పుల మాటలకు ధీరులు ప్రతిస్పందించరు.
* భార్య గర్భవతిగా ఉన్నప్పుడు భర్త దూరదేశ యానాలు చేయరాదు. ఇది ధర్మశాస్త్ర వచనం.
* క్రోధం ఆయుష్షును హరించి వేస్తుంది.
* అష్టకష్టాలకు మూలం అజ్ఞానమే అవుతోంది.
* ఆధ్యాత్మిక బలం ఉంటేగాని మానవుడు విజయకేతనం ఎగురవేయలేడు.
* నిష్కామమైన మనస్సే మంచి చెడుల తారతమ్యాన్ని తూచి ధర్మానికి బాటలు వేయగలుగుతుంది.
* అన్ని వ్రతాలలోకి కష్టమైనది, ఉత్కృష్టమైనది సత్యవ్రతాచరణ (ఎప్పుడూ సత్యమే పలకడం)
* ప్రాపంచిక సుఖాల వల్ల రోగం- పరమార్థిక చింతన వల్ల మోక్షం లభిస్తాయి.
* విచక్షణ అద్దం వంటిది. మనలోని ప్రకోపాలను అది ఎంతో చక్కగా చూపిస్తుంది.
* కోరికలు లేని వాడికి చెట్టునీడ కూడా సుఖాన్ని ఇస్తుంది. కోరికలు కలవానికి ఏడు అంతస్తుల మేడ కూడా ఎడారిగా తోస్తుంది.
* మోక్షానికి రాచబాట కారణ జన్మల సహచర్య భాగ్యం లభించడమే.
* శాంతమనే నందనవనంలోనే భగవంతుడు విహరిస్తున్నాడని తెలుసుకో.
* సముద్రంలోని అలలనైనా నియంత్రించవచ్చుకానీ మనస్సులో మెదిలే కోరికలను నియంత్రించడం చాలా కష్టం.
* అష్టకష్టాలలో "అప్పు" మొదటిది. "అప్పు- ముప్పు" అనే పదాలు ఎంత దగ్గరగా ఉన్నాయో గమనిస్తే ఆ సత్యం తెలుస్తుంది.
* మహాశక్తివంతమైన ఇంద్రియాలు మనలను మింగివేయకుండా భగవదనుగ్రహాన్ని ఆశ్రయించి ఉండాలి.
* చుక్కాని పడవను నడిపినట్లు, స్థిర చిత్తము విజయం వైపు నడుపుతుంది.
* అందరిలోనూ మంచిని చూసే కళ్ళు ఆనంద భాష్పాలు కారిస్తే, చెడును చూసే కళ్ళు అసూయతో ఎరుపెక్కి వేడికన్నీళ్ళు కారుస్తాయి.
* ఎన్నోజన్మల పుణ్యఫలంగా కోరకుండానే భగవంతుడు ఈ జన్మలో అనుకూలురైన భార్య లేక భర్తను అనుగ్రహిస్తాడు.
* జాగ్రత్త కలవారికి కాలం ఎప్పుడూ పూలబాటగానే తోస్తుంది.
* చీమల బారును చూసైనా ఐకమత్యంలో గొప్పతనాన్ని తెలుసుకోవాలి.
* స్వాధీనంలో లేని మనస్సు గమ్యం చేరని మార్గం వంటిది.
* ధనాన్ని ఇచ్చిపుచ్చుకొనే విషయంలో నిర్మొహమాటంగా వ్యవహరించాలి.
* అక్కరకు రాని చుట్టాలు, దానము చేయని ధనము, పదును లేని వజ్రాయుధం వంటివి. వాటి వలన ప్రయోజనం ఉండదు.
* ఇతర ప్రాణులను కూడా తన ప్రాణంతో సమానంగా చూడగలగడమే భూతదయ. భూతదయ కలవారికి గ్రహ బాధలు ఉండవు.
* లోకంలో గడ్డిపరకకన్నా తేలికగా చూడబడేవాడు యాచకుడొక్కడే అందుకనే ఎప్పుడు ఎవరిని యాచించరాదు.

- ✻ భవిష్యత్తు తెలుసుకొనే పరిజ్ఞానం లేదు కనుక వర్తమానంలోనే కావలసినవన్నీ సమకూర్చుకోవాలి.
- ✻ జింకలోని చురుకుదనాన్ని, చీమలలోని శ్రామిక శక్తిని గుర్తించు, ప్రకృతే మానవునికి అన్నీ నేర్పుతోందని గ్రహించు.
- ✻ వయోభారం కలిగిన వారిని వృద్ధులంటారు. చిన్న వయస్సులైన, విద్వాంసులైన వారిని జ్ఞానవృద్ధులంటారు. వయోవృద్ధునికన్నా ... జ్ఞాన వృద్ధుడు గొప్పవాడు.
- ✻ పరస్పర ఆత్మీయత లేని మిత్రత్వం - నూనెలేని దీపం వంటిది.
- ✻ రోగికి రుచికరమైన ఆహారం రుచించనట్లు పాపబుద్ధి గలవారికి మంచి మాటలు రుచించవు.
- ✻ ఎన్ని ఆస్తిపాస్తులు ఉన్నను తల్లిదండ్రులకు సంతానము పెంపు వలనే సంతోషం కలుగుతుంది.
- ✻ ఎన్ని కష్టములు వచ్చినా మహాత్ములు సంతోషంగానే ఉంటారు. సుఖదుఃఖాలు వారిని అంటవు. అటువంటి స్థితికి అందరూ ప్రయత్నించాలి.
- ✻ అమాయకత్వం ఇచ్చినంత నిశ్చింత ఇంకేదీ ఇవ్వదు.
- ✻ వాగ్ధాటి కలవారికే సభాజయం లభిస్తుంది.
- ✻ ముగ్గురు బ్రాహ్మణులు, తొమ్మిది మంది స్త్రీలు కలిసి ప్రయాణం చేయరాదని శాస్త్ర నియమం.
- ✻ దేవాలయములలోని కోనేరులందు స్నానమాచరించటం వలన శారీరక కాంతి పెంపొందుతుంది.
- ✻ దానము వలన కీర్తి - చెడుపనుల వలన అపకీర్తి కలుగుతాయి.
- ✻ ఏ పనిని ఆలోచించకుండా తొందరపడి చేయకూడదు. ఆవేశము తొందరపాటు అగ్ని హోత్రము వలె దహించి వేస్తాయి.
- ✻ స్వాతిచినుకులు ముత్యములైనట్లు - మహాత్ముల వాక్యములు ఎప్పటికి ఆచరణ యోగ్యము లవుతున్నాయి.
- ✻ బంధువుల మధ్య దరిద్రుడుగా జీవించేకన్నా అడవులయందు నివసించడం మేలు.
- ✻ ఎదుటివారి తప్పులనే కాని తన తప్పులను ఎంచకపోవటం మానవ లక్షణాలలో ప్రధానంగా కనబడుతుంది.
- ✻ నదులన్నీ సముద్రాన్ని చేరినట్లు సత్యవ్రతుని అష్టలక్ష్ములు చేరుతాయి.
- ✻ అన్ని దానాలలోకి అన్నదానం గొప్పది. అంతకన్నా విద్యాదానం ఇంకా గొప్పది.
- ✻ సంగీత సాహిత్యములు సరస్వతీదేవి స్తనద్వయమని ప్రతీతి.
- ✻ ధనమును ఆర్జించుట ఎంత కష్టమో పరిరక్షించుకొనుట అంతకంటే కష్టమని అనుభవజ్ఞుల మాట.
- ✻ సుఖవంతునికి అభ్యాస లోపము కలవారికి విద్యాసిద్ధి కలుగదు.
- ✻ స్త్రీలు, వృద్ధులు, వికలాంగులు, పిల్లల పట్ల కఠినంగా ప్రవర్తించువాడు మానవ రూపంలో ఉన్న దానవుడు.
- ✻ చేయవలసినవి చేయకపోవడం, చేయకూడనివి చేయటం కలియుగ ధర్మం.

✻✻✻

## యోగములు - 27

| | |
|---|---|
| విష్కాంభ | వజ్ర |
| ప్రీతి | సిద్ధి |
| ఆయుష్మాన్ | వ్యతీపాత |
| సౌభాగ్య | వరీయన్ |
| శోభన | పరిఘ |
| అతిగండ | శివ |
| సుకర్మ | సిద్ధి |
| ధృతి | సాధ్య |
| శూల | శుభ |
| గండ | శుక్ల |
| వజ్రుద్ధి | బ్రహ్మ |
| ధృవ | ఇంద్ర |
| వ్యాఘాత | వైధృతి |
| హర్షణ | |

## శుక్లపక్ష తిథులు - 15

| | |
|---|---|
| పాడ్యమి | నవమి |
| విదియ | దశమి |
| తదియ | ఏకాదశి |
| చవితి | ద్వాదశి |
| పంచమి | త్రయోదశి |
| షష్ఠి | చతుర్దశి |
| సప్తమి | పూర్ణిమ |
| అష్టమి | |

## ఋతువులు - 6

| | |
|---|---|
| వసంత ఋతువు | శరదృతువు |
| గ్రీష్మ ఋతువు | హేమంత ఋతువు |
| వర్ష ఋతువు | శిశిర ఋతువు |

| కరణములు శుక్లపక్షంలో కరణములు | కరణములు బహుళపక్షంలో కరణములు |
|---|---|
| కింతుఘ్నం - బవ | తైతుల - గరజి |
| బాలవ - కౌలవ | వణిజ - భద్ర |
| తైతుల - గరజి | బవ - బాలవ |
| వణిజ - భద్ర | కౌలవ - తైతుల |
| బవ - బాలవ | గరజి - వణిజ |
| కౌలవ - తైతుల | భద్ర - బవ |
| గరజి - వణిజ | బాలవ - కౌలవ |
| భద్ర - బవ | తైతుల - గరజి |
| బాలవ - కౌలవ | వణిజ - భద్ర |
| తైతుల - గరజి | బవ - బాలవ |
| వణిజ - భద్ర | కౌలవ - తైతుల |
| బవ - బాలవ | గరజి - వణిజ |
| కౌలవ - తైతుల | భద్ర - శకుని |
| గరజి - వణిజ | అమావాస్య |
| భద్ర - బవ | చతుష్పాత్ - నాగ |
| బాలవ - కౌలవ | |

## కృష్ణపక్ష తిథులు - 15

| | |
|---|---|
| పాడ్యమి | అష్టమి |
| విదియ | నవమి |
| తదియ | దశమి |
| చవితి | ఏకాదశి |
| పంచమి | ద్వాదశి |
| షష్ఠి | త్రయోదశి |
| సప్తమి | చతుర్దశి |
| | అమావాస్య |

# నక్షత్రాల ఫలితాలు

## *1. అశ్వినీ నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు*

**27** నక్షత్రములలో అశ్వినీ నక్షత్రము మొదటిది. ఇది కేతు గ్రహ నక్షత్రము. ఈ నక్షత్రానికి అధి దేవతలు అశ్విని దేవతలు. దేవగణ నక్షత్రము, ఆది నాడి జంతువు గుఱ్ఱము, దిక్కు నైఋతి పురుషా జాతిఅడ్డరస వృక్షానికి నియంత్రణ నక్షత్రము. అశ్విని నక్షత్రము. అశ్విని నక్షత్రములో ఏ పాదములో జన్మించినవారైనను తానున్న వృత్తి ఉద్యోగాలలో ప్రథమ స్థానాన్ని కోరుకుంటారు. అందుకోసం విశేషంగా కృషి చేస్తారు. ఎంతో మందిని సలహాలు అడిగి చివరికి తన నిర్ణయాన్నే అమలు చేస్తారు. సంగీత వాయిద్యాల మీద, వనమూలికలు, ఆయుర్వేద వైద్యము, హోమియో వైద్యము, క్రికెట్, ధనుర్ విద్యలయందు ఆసక్తి ఉంటుంది. వైద్యరంగం లోనూ, క్రీడా రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ ఆసక్తి కలిగి ఉంటారు. అవకాశం వస్తే ఆ రంగంలో పురోగతి సాధిస్తారు. జీవితంలో 24 సంవత్సరాలు వచ్చే వరకూ కష్ట సుఖాలతో సంబంధం లేకుండా గడిపేస్తారు. సహోదర, సహోదరీ వర్గం వలన చికాకులు ఎదురవుతాయి. స్వశక్తితో అంచలంచెలుగా ఎదుగుతారు. స్థిరాస్తుల సంపాదిస్తారు. భూమి మీద మోజు అధికం పరస్త్రీల యందు ఆసక్తి కలిగి ఉంటారు. పైకి కనిపిస్తున్న జీవితం వేరు అంతర్గత జీవితం వేరు సుమారుగా 50 సంవత్సరాలు వచ్చే వరకూ వీళ్ళ యోగానికి ఎటువంటి భంగం వాటిల్లదు. బంధువులలో ఒక వర్గం, స్త్రీలతో విబేధాలు వర్గ వైషమ్యాలు, కుల, మత, వర్గ వైషమ్యాలు అత్యున్నత స్థితికి వెళ్ళకుండా అడ్డుకుంటాయి. అంతరంగిక వర్గం సలహాలు స్వీకరించకుండా ఉంటే వీళ్ళు గొప్పవాళ్ళు అవుతారు. గణపతి పూజ, గోపూజ చేయడం వల్ల మంచి జరుగుతుంది. పూజలు తొందరగా ఫలిస్తాయి.

భూమి సంబంధమైన వ్యవహారాలలో అదృష్టం కలిసి వస్తుంది. జీవితభాగస్వామితో భేదాభిప్రాయాలు ఉంటాయి. పుత్రసంతానం పట్ల ఆపేక్ష ఎక్కువ. గుప్త దానాలు చేస్తారు. శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి పూజల వల్ల అభిషేకాల వల్ల విశేషంగా కాలం కలిసి వస్తుంది. సహోదరులు, భాగస్వాములు మోసం చేస్తారు. దుర్మార్గులను నమ్మి నష్టపోతారు. ఈ సంవత్సరం శ్రీలక్ష్మీ గణపతి హోమం విధివిధానంగా చేయాలి.

## *2. భరణీ నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు*

**భ**రణీ నక్షత్రాధిపతి శుక్రుడు అధిదేవత యముడు మానుష్యగణము. మధ్యనాడి జంతువు ఏనుగు స్త్రి జాతికి చెందినీ నక్షత్రము దేవదారు వృక్షానికి నియంత్రణా నక్షత్రము. భరణీ నక్షత్రంలో పుట్టిన వారు అందంగా ఉంటారు. పరిశుభ్రతకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. వీరు నిర్ణయాలను సమయానుకూలంగా మార్చుకుంటారు. ఎదుటి వారిని ఎంత గొప్పగా పొగుడుతారో అదే నోటితో అంత కఠినంగా విమర్శిస్తారు. రెండు వాదనలను సమర్థించుకుంటారు. ధనంపట్ల, స్త్రీల పట్ల మోజు లేనట్లు నటిస్తారు. వీరి ఆంతర్యం వేరే విధంగా ఉంటుంది. విలాసవంతమైన, అధునాతనమైన వింత వస్తు సామాగ్రిని కొనుగోలు చేయడంలో వారు ముందుంటారు. అలంకరణలు, విదేశీ సుగంధ పరిమళాల పట్ల ఎక్కువ ఆసక్తి, భార్య వల్ల అదృష్టం కలిసివస్తుంది. విబేధాలు కూడా సంభవం. వీరికి స్త్రీ సంతానం ఎక్కువగా ఉంటుంది. ప్రేమ కూడా వాళ్ళ మీదే ఉంటుంది. సంఘంలో ప్రతిష్ఠ, గౌరవం వ్యక్తిగత సంపాదన కలిగి ఉంటారు. అనేక మందికి జీవనోపాధిని కలిగిస్తారు. వృద్ధాప్యంలో సుఖించడానికి అవసరమైన ప్రణాళికను రూపొందించుకుంటారు. తాను నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వరు. వైఖరిలో మార్పు తెచ్చుకోరు. దీని వల్ల అనుకున్న స్థాయిలో అభివృద్ధి సాధించడానికి ఆటంకాలు ఎదురవుతాయి. వీరు నిత్యం మహాలక్ష్మిదేవి పూజ చేయడం వల్ల, సంవత్సరానికి ఒక్కసారైనా, ఇంద్రాణీ హోమం చేయించడం వల్ల మంచి జరుగుతుంది. వీళ్ళ పట్ల సమాజంలో భయంతో కూడిన గౌరవం ఉంటుంది. వీళ్ళను నమ్మి భాగస్వాములుగా చేర్చుకోవచ్చు. వీరి వ్యూహ రచన చాలా గొప్పగా ఉంటుంది. సలహాదారులుగా గొప్పగా రాణిస్తారు.

కళాసాహిత్యరంగాలలో రాణిస్తారు. రాజకీయాలు చేయడంలో సిద్ధహస్తులు, ప్రభుత్వ సంబంధమైన ఆర్డర్లు, లీజులు, కాంట్రాక్టులు లాభిస్తాయి. కొందరికి పునర్వివాహం జరుగుతుంది. పోటీ పరీక్షలలో నెగ్గి మంచి ఉద్యోగం సాధిస్తారు. ఈ సంవత్సరం రుద్రపాశుపతహోమం విధివిధానంగా చేయాలి. రాజకీయ పదవి లభిస్తుంది.

## *3. కృత్తిక నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు*

**కృ**త్తిక అగ్ని నక్షత్రము. ఇది రవిగ్రహ నక్షత్రము. అధి దేవత అగ్ని దేవుడు. రాక్షస గణములోని ఈ నక్షత్రము అంత్యానాడిలోకి చెందినది. జంతువు మేక. ఇది పురుష నక్షత్రము. నియంత్రణా వృక్షము జూదంబర వృక్షము. ఈ నక్షత్రంలో ఏ పాదములో జన్మించినను బాల్యంలో ధనిక జీవితాన్ని గడుపుతారు. మంచి పోషణ, పెంపుదల ఉంటుంది. వైద్య విద్య, అత్యున్నత అధికారము ఇచ్చే చదువు, అన్య భాషల యందు నేర్పరితనము, విశేషమైన పోటీ తత్వము కలిగి ఉంటారు. చిన్న విషయాలకే అబద్ధాలు ఆడే మనస్తత్వము, స్త్రీలతో విబేధాలు జీవితంలో చెప్పుకోదగిన ప్రభావాన్ని చూపిస్తాయి. అన్నింటా అధికృత కొనసాగాలని ప్రయత్నించే ఫలితాలు మూడు వంతులు ఫలిస్తాయి. ఒక వంతు వికటిస్తాయి. అవమానాన్ని సహించలేరు. ఇతరుల సలహాలు స్వీకరించరు. స్వశక్తితో అనేక స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. మంచి జీర్ణశక్తి కలిగి ఉంటారు. అయిన మధుమేహ వ్యాధి పొంచి ఉంటుంది. సంతానాన్ని సమదృష్టిలో చూస్తారు. క్రమశిక్షణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. దురభ్యాసాలు కూడా ఒక పద్ధతి కలిగిఉంటాయి. స్నానానికి, పరిశుభ్రతకు, వస్త్ర ధారణకు మంచి ప్రాముఖ్యతనిస్తారు. అనేక అధికార పదవులు కలిగి ఉంటారు. విశేషంగా దానం చేసే గుణం ఉంటుంది. అపాత్రదానం ఎక్కువ. సందర్భాన్ని బట్టి అభిప్రాయాన్ని మార్చుకుంటారు. ఈ నక్షత్రంలో జన్మించిన వారు పురాతన వస్తువుల మీద

మక్కువ కలిగి సేకరిస్తారు. స్త్రీ ఆధిపత్యం వలన జీవితంలో కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు చేయలేరు. మధ్యవర్తిత్వము బాగా చేయగలరు. స్నేహానికి ప్రాణం ఇస్తారు.

ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు కలిసి వస్తాయి. దేశవిదేశాలు తిరుగుతారు. ద్వంద్వ నీతి కలిగి ఉంటారు. మనోధైర్యం కలిగి ఉంటారు. ఈ సంవత్సరం మహా పాశుపతహోమం విధివిధానంగా చేయాలి.

### 4. రోహిణి నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది చంద్రగ్రహమునకు ఇష్టమైన నక్షత్రము. రోహిణి ప్రియయా చంద్రహా అన్నారు. సర్పయోనికి చెందిన ఈ నక్షత్రమునకు అధిదేవత బ్రహ్మ. అంత్యనాడి, మనుష్యగణము, నియంత్రణ వృక్షము జంబు(నేరేడు) వృక్షము. ఈ నక్షత్రములో జన్మించినవారు మానసిక దృఢత్వము కలిగి క్రీడలయందు, సాహస క్రీడల యందు మంచి ప్రవేశము కలిగి గుర్తింపు పొందుతారు. జీవితంలో అడుగడుగునా స్త్రీల ఆధిపత్యము, సహాయ సహకారాలు అండదండలు అన్ని మిశ్రమ ఫలితాలను ఇస్తాయి. వీళ్ళ వ్యక్తిగత సామర్థ్యము వలన, అదనపు వైవిధ్య లక్షణముల వల్ల, మంచి ఉద్యోగాలకు ఎంపిక అవుతారు. మాతృ వర్గం మీద విశేషమైన అభిమానం కలిగి ఉంటారు. దూరప్రాంత ప్రయాణాలు, విదేశాలలో చదువు. అధునాతన విద్యల యందు రాణిస్తారు. జల సంపద కలిగి భూ సంపదను సంపాదిస్తారు. ఎన్ని విషయాల్లో విమర్శలు వచ్చినా వాటిని మనస్సులోనే ఉంచుకొని తాను అనుకున్న విధానం అమలు చేస్తారు. తొందరగా కోపం రాదు. చిరునవ్వుతో ఉంటారు. విదేశీ సంబంధిత ఎగుమతి, దిగుమతి వ్యాపారాలలో పురోగతి ఆర్థిక స్థిరత్వం సాధిస్తారు. జీవితంలో ఒడిదుడుకులు చాలా ఎక్కువగా ఉంటాయి. అపనిందలు, ఆరోపణలు జీవితంలో ఒక భాగం అవుతాయి. రోహిణి నక్షత్ర జాతకులు హాస్య ప్రియులు, కళాప్రియులు, కళారంగంలో మంచి స్థితిని సాధిస్తారు. ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ అవార్డులు పొందుతారు. గురు మహార్దశ, శని మహార్దశ యోగిస్తాయి. సంతానంతో బేధాభిప్రాయాలు ఉంటాయి. కోర్టు వ్యవహారాలలో క్రీడలలో ఎక్కువ శాతం విజయం సాధిస్తారు. ప్రేమ వివాహాలు అచ్చిరావు. భార్యా, భర్తల అన్యోనత బాగుంటుంది. వీలైనంత వరకు జీవితంలో సుఖపడటానికి, తన ప్రక్కవాళ్ళను సుఖపెట్టడానికే ప్రయత్నిస్తారు. వంశానికి, కుటుంబానికి మంచి పేరు తీసుకొని వస్తారు. తాను అనుకున్న విధంగా సంతానాన్ని తీర్చిదిద్దుతారు. గజ ఈతగాళ్ళు అవుతారు.

ఈ సంవత్సరం వివాహాది శుభకార్యాలు కలిసి వస్తాయి. కోర్టు,తీర్పులు అనుకూలంగా వస్తాయి. రుద్రపాశుపతహోమం విధివిధానంగా చేయాలి.

### 5. మృగశిర నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

మృగశిర దేవగణ నక్షత్రము. మధ్యనాడి, సర్పయోని ఇది కుజ గ్రహ నక్షత్రము. నియంత్రణ వృక్షము చంద్ర. ఈ నక్షత్రంలో పుట్టిన వారు అదృష్ట జాతకులుగా చెప్పవచ్చు. ఉన్నత వ్యాపార సంస్థలు, స్థిరాస్తులు వంశపారంపర్యంగా వస్తాయి. బాల్యం విలాసవంతంగా గడుస్తుంది. స్నేహితులను ఆదరిస్తారు. సహాయం చేసే గుణం ఉంటుంది. చెప్పుడు మాటలు విని మంచి వాళ్ళను దూరం చేసుకుంటారు. అంతర్గతంగా స్త్రీలతో స్నేహ బంధాలు ఉంటాయి. వస్తు నాణ్యతను చక్కగా నిర్ణయిస్తారు. ఇతరులు చెప్పే విషయాలు పూర్తిగా వినరు. ఆధునిక విద్యలతో రాణిస్తారు. దేశభక్తి, బంధుప్రీతి ఎక్కువ. దూర ప్రాంత విషయాలు,ప్రేమ వివాహాలు లాభిస్తాయి. జీవితం పట్ల కనీసమైన క్రమశిక్షణాయుతమైన ప్రణాళిక ఉండక గొప్పగా రాణిస్తారు. నరములకు సంబంధించిన వైద్యంలో, కీళ్ళ ఎముకలకు సంబంధించిన వైద్యంలో రాణిస్తారు. సంగీతంలో ప్రఖ్యాతి వస్తుంది. అభిరుచులు కలిగిన పనులు చేస్తారు. ఇది వృథా ఖర్చుగా చాలా మంది భావిస్తారు. తల్లిదండ్రుల పట్ల ప్రేమ గౌరవం అంతర్గతంగా ఉంటుంది. జీవితంలో త్వరితంగా పైకి వస్తారు. పుత్ర సంతానం విషయంలో కొంత శ్లేషము ఉంటుంది. ఋణాలు త్వరగా చేస్తారు. త్వరగా తీరుస్తారు. దైవభక్తి అధికం. అనారోగ్యం జీవితానికి ఆటంకం కాదు. ఆయుర్దాయ కాలం ఎక్కువ. శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అర్చన వల్ల ఉన్నత స్థితికి చేరుకుంటారు. పోటీ ప్రపంచంలో దైవానుగ్రహం ఎప్పుడూ వెన్నంటి ఉంటుంది. ఈ సంవత్సరం ఉద్యోగంలో ప్రమోషన్, నిరుద్యోగులకు ఉద్యోగ ప్రాప్తి సంభవం. **మహాపాశుపత హోమం** విధివిధానంగా చేయాలి. మరిన్ని మంచి ఫలితాలుంటాయి.

### 6. ఆరుద్ర నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది రాహుగ్ర నక్షత్రము. అధిదేవత రుద్రుడు. ఆది నాడి మనుష్య గణము. నియంత్రణ వృక్షము రేల, శునకయోని. ఈ నక్షత్రమందు జన్మించిన వారికి వాక్ చాతుర్యం, జ్ఞాపకశక్తి, అద్భుతమైన హాస్య సంభాషణలు చేయగలరు. వ్యాపార పరంగా నైపుణ్యం ఉంటుంది. అనేక రంగాల్లో పరిచయముగా మీ నిపుణత కూడా ఉంటుంది. ఇతరులు ఉన్నత స్థాయికి వెళ్ళడానికి ఇటుక రాళ్ళ వలె ఉపయోగపడతారు. కృతజ్ఞత వీరి జీవితంలో అడుగడుగునా వ్యతిరేక ప్రభావం చూపిస్తుంది. ఎన్నిసార్లు జారిపడినా పట్టువదలక ఉన్నత స్థితి సాధిస్తారు. కీర్తియోగం ఎప్పుడూ వెన్నంటి యుంటుంది. ఆర్థిక పరమైన విషయాలపై సరియైన సమయంలో మంచి నిర్ణయాలు చేయలేరు. తప్పుడు సలహాలు, శక్తిసామర్థ్యాలు పట్టుదల ప్రతీకార వాంఛ, పలుకుబడి మొండితనం జీవితంలో ఉత్థాన పతనాలకు, ఒడిదుడుకులకు కారణం అవుతాయి. ఆవేశంతో తీసుకున్న నిర్ణయాలు అమలు చేస్తారు. అవమానాన్ని సహించరు. లౌకికం తక్కువ. జీవితంలో కావలసినవన్నీ వాటికవే ఏర్పడుతాయి. తల్లిదండ్రుల వల్ల, సహోదరీ, సహోదరుల పట్ల విశేషమైన ప్రేమ కలిగి ఉంటారు. రాత్రి పూట ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. ఇన్‌ఫిరియారిటీ కాంప్లెక్స్ కొంతకాలం వేధిస్తుంది. అందులో నుండి సుపీరియారిటీ కాంప్లెక్స్‌లోకి వస్తారు. ఎంతమంది వీడి వెళ్ళి పోయినా, అసాధారణ శక్తి సామర్థ్యాలు, తెలివి తేటలతో ఏ క్షణంలో నైనా సమాజంలో ఉన్నత స్థాయి సాధిస్తారు. సామూహిక జనాన్ని నమ్మించగల శక్తి సమ్మోహన శక్తి ఉంటుంది. స్త్రీల పట్ల గౌరవం కలిగి ఉంటుంది. సంపూర్ణ ఆయుర్దాయం కలిగియుంటారు.

ఈ సంవత్సరం వృత్తి,ఉద్యోగాల పరంగా మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. ప్రజలలో పలుకుబడి పెరుగుతుంది. అనారోగ్య సమస్యలు తొలగిపోతాయి. **రుద్రపాశుపతహోమం** విధివిధానంగా చేయాలి.

### 7. పునర్వసు నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది గురుగ్రహ నక్షత్రము. అధి దేవత అధిపతి. పురుష జాతికి చెందిన ఈ నక్షత్రము దేవగణ నక్షత్రము. ఆది నాడి మార్జల యోని. నక్షత్ర నియంత్రణ వృక్షము "వెదురు". ఈ నక్షత్రములో జన్మించిన వారు ఇతరుల విషయాలకై అనవసరపు దృష్టి సారించరు. అవసర సమయంలో ఆదుకునే గుణం ఉంటుంది. సువర్ణం పట్ల మోజు ఉంటుంది. ధనుర్విద్య, షూటింగ్, అలసట కలిగిన క్రీడల పట్ల ఆసక్తి, అభిప్రాయాలు మాటలు స్పష్టంగా ఉంటాయి. సమాజంలో ఉన్నత స్థాయి వర్గానికి నాయకత్వం వహిస్తారు. పరపతి బాగా ఉపయోగపడుతుంది. పరిచయాలను కార్యసిద్ధికి ఉపయోగించుకుంటారు. సొంత పనులకంటే ఇతరుల పనులు బాగా నెరవేర్చగలుగుతారు. సంసార జీవితంలో బేధాభిప్రాయాలు ఉంటాయి. అవి ప్రాథమిక దశలోనే సర్దుబాటు చేసుకోవటం వలన మేలు జరుగుతుంది. చెప్పిన విషయాన్నే పదే పదే చెప్పడం అతి జాగ్రత్తలు నమ్మి ఇతరుల మీద కార్యాభారం అప్పగించని స్థితి మొదలైనవి. ధైర్యం లేని వ్యక్తిగా ప్రచారం జరిగే అవకాశం ఉంది. సువర్ణము, భూమి, ఆయుర్వేద వైద్యం, ఎగుమతి దిగుమతులు లాభిస్తాయి. సౌకర్యవంతమైన ఉద్యోగాలలో స్థిరపడతారు. సంతానానికి సంబధించిన క్లేశం కొంతకాలం ఇబ్బంది పెడుతుంది. మొత్తం మీద సమస్యలను పరిష్కరించగల వ్యక్తిగా, స్వయం శక్తి, వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా గుర్తింపు లభిస్తుంది. ఈ సంవత్సరం **"భృగుపాశుపత హోమం"** చేయాలి.

### 8. పుష్యమి నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది శని గ్రహ నక్షత్రము. అధి దేవత బృహస్పతి. పురుష జాతికి చెందిన ఈ నక్షత్రము దేవగణ నక్షత్రము. మధ్య నాడి, నియంత్రణ వృక్షము పిప్పలి, మేకయోని. ఈ నక్షత్రములో జన్మించిన వారు బాల్యము నుండి యవ్వనము వరకు కష్టపడి ఒక స్థాయికి చేరుకుంటారు. తదుపరి వ్యాపారరంగంలో గాని, రాజకీయ సినీరంగాల్లో గానీ రాణిస్తారు. విస్తృతమైన పరిధి, విస్తృతమైన ప్రజాబాహుళ్యమును నియంత్రించనటువంటి వృత్తి ఉద్యోగాలకు ఎంపికవుతారు. పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉన్నతి స్థితి సాధిస్తారు. యవ్వనం వచ్చినప్పటి నుంచి అదృష్టానికి దగ్గరిగా జాతకం నడుస్తుంది. వీరి ప్రజా సంబంధాలు, స్నేహ సంబంధాలు పటిష్టంగా ఉంటాయి అధికంగా ఉంటాయి. ఎగుమతి, దిగుమతి, వ్యాపారాలు లాభిస్తాయి. తక్కువ వ్యవధిలో ఎక్కువ ఆలోచనలు చేయకుండా ముఖ్యమైన నిర్ణయాలు చేయుట ప్రత్యేక లక్షణం. మంచి దాన స్వభావం, నిర్మొహమాటంగా మాట్లాడేతత్వం కలిగి ఉంటారు. మంచి సలహాదారులు వీళ్ళకి లభిస్తారు. ఒకరిద్దరు తప్పుడు సలహాదారులు దగ్గరవుతారు. వాళ్ల వల్ల సంస్థలోను, వ్యక్తిగత జీవితంలోను, ప్రజా జీవితంలోను కొన్ని అపశృతులు దొర్లుతాయి. మచ్చలేని మనుషులుగా పేరొందిన తప్పుడు సలహాదారుల వల్ల కొంత అపఖ్యాతి మూట కట్టుకుంటారు. జీవితంలో గొప్ప విజయాలు అపజయాలు కూడా ఉంటాయి. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది చాలా ఇబ్బంది కరమైన అంశముగా మారుతుంది. నైతిక విలువ లేని వైరివర్గం, బంధువర్గం ఇబ్బందులకు గురి చేస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. ఆర్థికంగా మంచి స్థితి సాధించగలరు. సామాజిక వర్గ సమీకరణలు ప్రకృతి వైపరీత్యాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా నష్టానికి కారణం అవుతాయి. వైవాహిక జీవితం ఒడిదుడుకులు లేకుండా సాగిపోతుంది. ఆధ్యాత్మిక రంగంలో మంచి మనశ్శాంతిని పొందగలుగుతారు. దైవ కార్యాలు చేస్తారు.

ఈ సంవత్సరం రాజకీయం, ఆర్థికస్థితి లాభిస్తుంది. **మహాపాశుపత హోమం** చేయండి.

### 9. ఆశ్లేష నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది బుధ గ్రహ నక్షత్రము అధిదేవత సర్పములు. రాక్షస గణములకు చెందిన ఈ నక్షత్రము అంత్యనాడి మార్జల యోని. నక్షత్ర నియంత్రణ వృక్షము నాగకేసరి. ఈ నక్షత్రములో జన్మించిన వారు వివిధ రకాల సౌఖ్యాలను కోరుకుంటారు. ఏదో విధంగా కోరికలను తీర్చుకోగలుగుతారు. పట్టుదల ప్రతీకారం స్పష్టమైన భావాల రాజకీయ యోచన కలిగి ఉంటారు. స్త్రీల వల్ల, పెద్దల వల్ల జీవితంలో చెప్పుకోదగిన ఇబ్బందులు ఎదురౌతాయి. న్యాయపరమైన చిక్కులను అధిగమిస్తారు. అత్యున్నత విద్యాభ్యాసం పూర్తి చేస్తారు. కష్టపడి సుఖవంతమైన జీవితం ఏర్పరచుకున్న అపార్థాలు, అపోహల వల్ల మానసిక ప్రశాంతత తగ్గుతుంది. నమ్మకం లేని వ్యక్తుల తోటి సహజీవనం చేయాల్సివస్తుంది. సంతాన పరంగా ఇబ్బందులను ఎదుర్కొంటారు. భూమి సంబంధమైన, గృహ సంబంధమైన వ్యాపారాలు కలిసి వస్తాయి. ఉద్యోగంలో నిపుణతను నిరూపించుకోగలరు. వర్గ రాజకీయాలు సమర్థవంతంగా నడపగలరు. యూనియన్‌లలో ప్రజా జీవితంలో మంచి పేరు వస్తుంది. ఉన్నతాధికారుల వల్ల సమాజంలో ఉన్నత స్థానాలలో వున్న వారి వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. వయస్సు గడుస్తున్న కొద్ది సుఖవంతమైన జీవితానికి దగ్గరవుతారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ఎంతో ఓర్పును ప్రదర్శిస్తారు. ఎంత కాలమైనా వేచి ఉంటారు. నమ్మక ద్రోహులు స్నేహితులు కావడం దురదృష్టకరంగా పరిణమిస్తుంది. స్థిరాస్తులు దక్కించుకో గలుగుతారు. గనులు, పాల వ్యాపారం, పెట్రోలు బంకులు, వస్త్ర వ్యాపారం ఆయుర్వేద మందులు వనమూలికలు,కాంట్రాక్టులు లాభిస్తాయి. అర్హులైన వారికి దానం చేస్తారు. వివాదాస్పదమైన విషయాల జోలికి తొందరగా వెళ్ళరు. జీవితం స్థిరంగా నడుస్తుంది.

ఈ సంవత్సరం జీవితాశయం నెరవేరుతుంది. సంతాన పురోగమనం బాగుంటుంది. **అఘోరపాశుపతహోమం** విధివిధానంగా చేయాలి.

### 10. మఖ నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది కేతుగ్రహ నక్షత్రము. అధి దేవతలు పితృదేవతలు. రాక్షస గణానికి చెందిన ఈ నక్షత్రము అంత్యనాడి మూషిక యోని. నియంత్రణ వృక్షము మర్రి. ఈ నక్షత్రములో జన్మించిన వారు ప్రతి విషయంలోను జాగ్రత్తగా ఉంటారు. సాహసోపేతమైన నిర్ణయాలు చేయరు. పొదుపు, జీవితం పట్ల అభద్రతాభావం ఉంటుంది. ఇతరులకు ఎప్పుడూ మంచి విషయాలు నూరి పోస్తుంటారు. వీళ్ళు చెప్పే జాగ్రత్తలు,సూచనలు హేళనకు గురిఅవుతారు. ఆపదకు ముందు జాగ్రత్తలు చెబుతారు. ఆపద వస్తే మాత్రం ఆదుకునే స్థితిలో ఉండరు. తనకు సంబంధించిన వస్తువులు ప్రతి నిత్యం ఉపయోగించే చిన్న చిన్న వస్తువులు సైతం భద్రంగా దాస్తారు. వాటిని ఎవరైనా ముట్టుకున్నా, ఉపయోగించినా ఊరుకోరు. ఎన్నో ఏళ్ళ నుండి వాడుతున్న వస్తువులైనా వీరి దగ్గర కొత్త వస్తువుల వలె ఉంటాయి. ఇతరుల సొమ్మును ఆశించరు. ఇతరులకు తన సొమ్మును ఇవ్వరు. గణతంలోనూ, అడ్మిస్ట్రేషన్‌లోనూ నిపుణత పద్ధతి కలిగి ఉంటారు. నిద్ర లేమిని భరించలేరు. ఉదయం నుండి రాత్రి వరకు కష్టపడతారు. తన వారిని ఇంకొకరు గుర్తు చేసే స్థితి తెచ్చుకోరు. అన్యాయార్జితం మాత్రం స్వీకరించరు. జరిగిపోయిన సంఘటనలు మరిచిపోరు. వాటిని తలచుకొని బాధపడతారు. జీవితంలో దేనికీ లోటు ఉండదు. అయినా సంతృప్తి చెందరు. మంచి మనుషులుగా పేరు తెచ్చుకుంటారు. సౌమ్యులు, సంతానయోగం, గృహోపయోగం అర్థిక యోగం, విదేశీయాన యోగం మొదలైనవి కలిసి వస్తాయి. స్పెక్యులేషన్ వ్యాపారాల్లో భాగస్వామిగా ఉంటే మంచి స్థితికి (ఆర్థికంగా) పొందగలరు.

ఈ సంవత్సరం విదేశీయాన సంబంధమైన విషయాలు లాభిస్తాయి. రుద్రపాశుపతహోమం విధివిధానంగా చేయాలి.

### 11. పుబ్బ నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది శుక్ర గ్రహ నక్షత్రము. అధిదేవత "భర్గుడు". మనుష్య గణ నక్షత్రము. మధ్యనాడి, మూషిక యోని, నియంత్రణా వృక్షము మోదుగ. ఈ నక్షత్రము నందు జన్మించిన వారు ఆకస్మిక అదృష్టానికి దగ్గరగా ఉంటారు. చేతికి వచ్చిన అవకాశాలను ఉపయోగించుకొని తన వర్గాన్ని బలోపేతం చేసుకుంటారు. అర్హత లేని వారికి కూడా మన మనిషి అనుకుంటే అందలం ఎక్కిస్తారు. ఇతరుల అభిప్రాయాలు ఖాతరు చేయరు. ప్రజలు ఏమనుకుంటున్నారన్న భావన సమాజ స్పృహ ఉండదు. అలాగని సమాజానికి వ్యతిరేకం కాదు. దాన ధర్మాలు, అన్నదాన సత్రాలు, విద్యాదానం చేతనయినంత వరకు చేస్తారు. మీరు ఒక ఉత్తరం వ్రాసినా, సివిల్ క్రిమినల్ కేసులను ఎదుర్కొంటారు. తాను కష్టపడి సాధించుకున్న స్థానాన్ని శత్రు వర్గానికి చేజేతులా స్వయంకృతాపరాధాలతో అప్పజెప్పుతారు. కొందరు స్నేహితుల ఉచ్చునుండి జీవితాంతం బయటపడలేరు. పైకి కనిపిస్తున్న జీవితం కాకుండా రహస్య జీవితం గడుపుతారు. వేరు ప్రాంతంలో గడిపిన జీవిత కాలము గోప్యంగా ఉంటుంది. సన్నిహితులు, కుటుంబ సభ్యులు సైతం నళ్ళి లోపాలను ఎదురుగా చెప్పలేరు. ఆ అవకాశం వారు ఆర్థిక విషయాల పురోగతి బాగుంటుంది. అన్యభాషలు సైతం అనర్గళంగా మాట్లాడతారు. తన జీవిత శైలికి భిన్నంగా సంతానాన్ని వేరు రంగాల్లో ప్రోత్సహిస్తారు. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రవేశం ఉంటుంది. దేశ విదేశాలలో మంచి పరిచయాలు ఉంటాయి. స్నేహానికి వీరి జీవితం అంకితం సమాజ సేవలో మంచి చురుకైన పాత్ర పోషిస్తారు.

ఈ సంవత్సరం శుభకార్య సంబంధమైన విషయాలు, ఆర్థిక స్థిరత్వం లాభిస్తుంది. **భృగుపాశుపతహోమం** విధి విధానంగా చేయాలి.

### 12. ఉత్తర నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది రవి గ్రహ నక్షత్రము. అధిదేవత ఆర్యముడు. మనుష్య గణమునకు చెందిన ఈ నక్షత్రము ఆదినాడి,గో యోని నియంత్రణా వృక్షము జువ్వి. ఈ నక్షత్ర మందు జన్మించిన వారు తండ్రి ద్వారా ప్రయోజనాలు పొందుతారు. సహోదర వర్గం బలంగా ఉంటారు. నైతిక బాధ్యతలు అధికం. సకాలంలో వివాహం. ఉద్యోగం, లేక వ్యాపారం ఉంటుంది. అదృష్టానికి దగ్గరగా జాతకం నడుస్తుంది. స్థాయికి మించిన వ్యాపార వ్యవహారాలు కలిసి వస్తాయి. గుప్తంగా ధనం, స్థిరాస్తులు అధికంగా ఉంటాయి. తనకు అంతగా పరిచయం లేని రంగంలో ఉన్నత స్థితి సాధిస్తారు. పరోపకారం చాలా తక్కువ. చౌకగా ఆస్తులను కొనుగోలు చేస్తారు. సంపాదనలో బంధుత్వానికి, పాపభీతికి చోటు ఉండదు. డబ్బు విషయంలో ఉదార స్వభావులని భావిస్తారు. ఆచరణలో పైసా ఖర్చు బెట్టరు. ఖర్చుబెట్టిన దానికి వందరెట్లు ప్రతిఫలం ఉంటే ఖర్చు చేస్తారు. అతరులను అవమానించడం వీళ్ళకు అత్యంత సంతోషకరమైన పని. సంతానం వల్ల చిక్కులు ఎదుర్కొంటారు. తేనెటీగలాగా కూడబెట్టి వృద్ధిచేయడమే జీవితాశయం. సంఘ వ్యతిరేక, చట్ట వ్యతిరేక పనులకు ముందు ఉంటారు. అంతర్గతంగా పిరికి మనస్తత్వం, భార్య ఆధిపత్యం అధికం, వరిబీజం వంటి సమస్యలు, మర్మాంగంలో రోగాలు సంభవం. మంచి ఆశయాలతో ముందుకు వచ్చినా వీళ్ళను ప్రజలు సక్రమంగా అర్థం చేసుకోలేరు. రాజకీయ, వ్యాపార రంగాలు బాగుంటాయి. ఇతరుల కుర్చీ లాగి అందులో వీరే వాళ్ళను కూర్చోబెట్టడం వీరి రాజకీయ చదరంగంలో ఓ భాగం. జీవితంలో రహస్యాలు బైటపడనంత వరకూ ఇబ్బంది లేదు. జీవితం మీద ఉన్న భయం వీరిని అనేక ఆర్డరులలో నడిపిస్తుంది. రాహు,గురు దశలు యోగిస్తాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

ఈ సంవత్సరం సంతాన పురోగతి బాగుంటుంది. ఉద్యోగం లభిస్తుంది. సహస్రలింగార్చన, **రుద్రపాశుపత హోమం విధివిధానంగా చేయండి.**

### 13. హస్త నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది చంద్రగ్రహ నక్షత్రము. నక్షత్రాధి దేవత రవి. దేవగణ నక్షత్రము ఆదినాడి, మహిష యోని, నియంత్రణా వృక్షము కుంకుడు.

ఈ నక్షత్ర జాతకులు ఆకర్షణ కలిగి ఉంటారు. ఎదుటి వాళ్ళకష్ట సుఖాలను తేలికగా అర్థం చేసుకోగలరు. అడక్కుండా సహాయం చేస్తారు. మంచి మిత్రబృందం ఉంటుంది. ఆత్మీయవర్గం కూడా ఉన్నత భావాలు కలిగిన వాళ్లు లభిస్తారు. ప్రేమ వివాహాలు జీవితంలో ప్రధాన ప్రస్తావనాంశం అవుతాయి. రహస్యమైన ఆలోచనలు వ్యూహంలో ఉన్నా కొందరికైనా ఉన్న విషయాన్ని చెబుతారు. చేసిన తప్పును బేషరతుగా ఒప్పుకుంటారు. దూర ప్రాంత చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు జీవితంలో మంచి మలుపు. ఇవి కలిసి వస్తాయి. వృత్తి, ఉద్యోగాలలో శక్తి సామర్థ్యాల గుర్తింపునకు కొంతకాలం వేచియుండాల్సి వస్తుంది. కోర్టులను ఆశ్రయించవలసి రావచ్చు. బలహీనులైన వారు మంచి స్థానాలు సాధిస్తారు. వాళ్ళ సలహాలు తీసుకున్న వాళ్ళు ఉన్నత స్థానంలో ఉంటే వీళ్ళుమాత్రం అదే రంగంలో తక్కువస్థానంలో ఉంటారు. తల్లిదండ్రులకు, పెద్దలకు గౌరవం ఇస్తారు. తగిన విధంగా చూసుకుంటారు. వైవాహిక జీవితం సర్దుకు పోవడం వల్ల సజావుగా నడుస్తుంది. వ్యాపారాలు స్వంత తెలివితేటలతో అభివృద్ధి చేస్తారు. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తారు. సహోదరీ వర్గం పట్ల మంచి అభిమానం కలిగి యుంటారు. ఇష్టమైన విద్య అనుకున్న చోట చదువుకుంటారు. బంధువుల వల్ల కొన్ని అపోహలు కొంతకాలం ప్రచారంలోకి వస్తాయి. వంశాభివృద్ధి కీర్తి ప్రతిష్ఠలు సంభవం. ఈ సంవత్సరం ఆర్థిక, వ్యాపార, ఉద్యోగ పరిస్థితులు బాగున్నాయి. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరము. **అంగారక పాశుపతహోమం** విధివిధానంగా చేయాలి.

### *14. చిత్త నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు*

ఇది కుజ గ్రహ నక్షత్రము. అధిదేవత త్వష్ట. రాక్షస గణ నక్షత్రము. మధ్యనాడి, వ్యాఘ్రయోని, నియంత్రణ వృక్షము “తాటిచెట్టు”. ఈ నక్షత్రములో జన్మించిన వారు నిగూఢ మనస్తత్వం కలిగి ఉందరు. బాల్యంలో ఇబ్బందులు, దత్తు పోవుట, లేక స్వజనులకు దూరంగా పెరుగుట సంభవం. ఇతరుల ఆర్థిక సహాయం మీద జీవితంలో ముఖ్య ఘట్టాలు పూర్తి చేస్తారు. అనుభవించిన బాధలు తనవాళ్ళు పడకూడదని, అవిశ్రాంతంగా కృషి చేస్తారు. అర్థ రహితమైన క్రమశిక్షణ వల్ల స్వజనులు దారి తప్పుతారు. ఎక్కువగా అభిమానించి ప్రాణప్రదంగా భావించిన వాళ్ళు జీవితంలో దూరమవుతారు. వాదనా పటిమతో న్యాయస్థానాలలో, ప్రజాబాహుళ్యంలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. కాని కుటుంబంలో దానికి పూర్తి వ్యతిరేక ఫలితాలు వస్తాయి. సహచరులందరూ సఖ్యతగా ఉండి ఈ నక్షత్ర జాతకులను దూరంగా ఉంచుతారు. పెద్దలు ఉన్నత స్థానాలలోని వారు అన్యాయమైన తప్పులు చెబుతారు. విపరీతమైన కోపం, శపథాలు, పోరుబెట్టడం, జరిగిపోయిన వాటిని పదేపదే గుర్తు చేసుకోవడం లాంటి చర్యల వల్ల కాణీ ఖర్చు లేకుండా అందరికీ దూరం అవుతారు. ప్రయోజనం లేని చర్చలు కోప తాపాలు జీవితంలో చేదు అనుభవాలకు కారణం అవుతుంది. సంతానం మంచి స్థితి సాధిస్తారు. విదేశీ మహా హోరులు ఆలస్యంగా కలిసి వస్తాయి. వస్తువుల రిపేరు, సాంకేతిక పరిజ్ఞానం, సాహస కృత్యాలు,అగ్నిని ఉపయోగించే వ్యాపారాలు కలిసి వస్తాయి. అందరిలో ప్రత్యేకత సాధించాలకున్న కోరిక వివాదాస్పదం అయి అనుకూలిస్తుంది. దాంపత్య జీవితంలో భార్య అన్ని విషయాల్లో సర్దుకుపోతుంది. స్థిరాస్తులు జీవిత మధ్య భాగంలో కలిసి వస్తాయి. పాడిపంట, వ్యవసాయం పట్ల ప్రత్యేక అభిరుచి ఉంటుంది. కోడిగుడ్ల వ్యాపారం మంచిది కాదు.

ఈ సంవత్సరం పోటీలలో విజయం సాధిస్తారు. ప్రజాభిమానం కలుగుతుంది. బంధువుల్లో, సమాజంలో ప్రతిష్ఠ పెరుగుతుంది. **మహాపాశుపత హోమం** విధివిధానంగా చేయించాలి.

### *15. స్వాతి నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు*

ఇది రాహు గ్రహ నక్షత్రము. అధి దేవత వాయువు. దేవగణ నక్షత్రము, అంత్య నాడి, మహిషి యోని, నియంత్రణ వృక్షము మద్ది. ఈ నక్షత్రములో జన్మించిన వారు మంచి మేధావులుగా, అధికారులుగా, సైంటిస్టులుగా రాణిస్తారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేసి చరిత్రలో శాశ్వత స్థానం పొందుతారు. ఆకస్మిక రాజకీయ జీవితం ఏర్పడుతుంది. విద్య, ఉద్యోగం, ఆర్థిక స్థితి.క్రమక్రమంగా వృద్ధి చెందుతారు. సౌందర్యాన్ని, సంగీతాన్ని, సాహిత్యాన్ని ఆరాధిస్తారు. సినిమా రంగంలో సంచనాలను నమోదు చేస్తారు. కళారంగంలో ప్రవేశం రాణింపు ఉంటుంది. కొన్ని విషయాలకు వీరే ప్రామాణికం, మార్గదర్శకత్వం అవుతారు. గుప్తమైన ధనం కలిగి ఉంటారు. నమ్మిన వాళ్ళ దగ్గర అబద్ధాలు చెప్పరు. వస్త్రధారణ పట్ల, అలంకరణ పట్ల విశేషమైన ఆసక్తి ఉంటుంది. వీరు సెలక్షన్ చేసిన వస్తు, వస్త్ర సామాగ్రి అందరికీ నచ్చుతుంది. సామాజిక స్పృహ కలిగి ఉంటారు. అంతర్గత, బహిర్గత శత్రువులు ఉంటారు. నిందలు, ఆరోపణలు వస్తాయి. వాటిల్లో ఏ మాత్రం నిజం ఉండదు. సామాజిక వర్గ విచక్షణకు లోను అవుతారు. ఇతరుల అసూయా ద్వేషాలు మనోవేదనకు కారకులవుతారు. సేవలు చేసి మాటలు పడతారు. ఒకే వైపు వాదనలు విని నిర్ణయం తీసుకోవడం వీళ్ళ లక్షణం. ఇది నష్టానికి దారి తీస్తుంది. వీళ్ళకు తెలియకుండానే చాలా మందికి దూరం అవుతారు. ఆర్థిక ఖ్యాతి సాధించడానికి సమాజ అభిప్రాయం పట్టించుకోరు. ధనం ఖర్చు చేసే విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉంటారు. దాతృత్వాన్ని ప్రోత్సహిస్తారు. కాని దానం చేయరు. ముఖ్యమైన విషయాల్లో నిర్ణయాలు బాగుండవు. అయితే స్వయం అభివృద్ధికి నష్టం లేదు. ప్రపంచంలో అనేక దేశాలు చూస్తారు. విదేశా ధనం ఆర్జిస్తారు. శని మహర్దశ, బుధ మహర్దశ యోగిస్తుంది.

ఈ సంవత్సరం అవివాహితులకు వివాహం జరుగుతుంది. గ్రీన్‌కార్డ్ కొరకు ప్రయత్నించే వారికి సానుకూల ఫలితాలు లభిస్తాయి. స్వయం శక్తితో అభివృద్ధి సాధిస్తారు. **కాలభైరవహోమం** విధివిధానంగా చేయించాలి.

### *16. విశాఖ నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు*

ఇది గురు గ్రహ నక్షత్రము, అధి దేవతలు ఇంద్రుడు, అగ్ని, రాక్షస గణ నక్షత్రము, అంత్యనాడి, వ్యాఘ్రయోని, నియంత్రణ వృక్షము నాగకేసరం. ఈ నక్షత్రములో జన్మించినవారు మొండితనం

కలిగి ఉంటారు. తనకు తోచినదే అమలు చేస్తారు. సలహాలు చెప్పి మార్చాలనుకోవడం వ్యర్థం. ఇతరుల ద్వారా సేవలు పొంది వాళ్ళకు సహాయం చేయడానికి చేయిరాదు. చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపిస్తారు. అనర్హులైన వారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించి వాళ్ళ వల్లనే ముప్పు తెచ్చుకుంటారు. భార్య, లేక స్త్రీ సహకారం లేనిదే వీళ్ళు జీవితంలో రాణించలేరు. వైద్య, వ్యాపార, సాంకేతిక రంగాల్లో ఆర్థిక పరమైన వ్యాపారాల్లో (వడ్డీ వ్యాపారం) మంచి పట్టు సాధిస్తారు. రాజకీయంగా ప్రవేశం చేస్తే ఉన్నత పదవులే వస్తాయి. మంచి సలహాదారుల వల్ల లాభం పొందుతారు. స్థిరాస్తులు వంశ పారంపర్యంగా లభిస్తాయి. స్వంతంగా అంతకంటే ఎక్కువ కూడబెడతారు. సంతానం వల్ల ప్రఖ్యాతి ఆధ్యాత్మిక రంగంలోని వారి వల్ల మోసపోతారు. అన్యభాషలు నేర్చుకుంటారు. సాంకేతిక విద్య ఆధారంగా ఇతర రంగాల్లో ప్రవేశించి ఆ రంగంలో ప్రముఖులుగా రాణిస్తారు. చదివిన చదువులకు చేసే ఉద్యోగానికి సంబంధం ఉండదు. ఉద్యోగంలో బదిలీలు పొంచి ఉంటాయి. అవినీతి ఆరోపణలు వస్తాయి. రాజకీయ నాయకులతో సంబంధాలు జాగ్రత్తగా నడపాలి. వాళ్ళ వలన ఉపయోగం, నష్టం సరిసమానంగా ఉన్నాయి. విదేశీ పౌరసత్వం లభిస్తుంది. కఠినమైన మనస్తత్వం ఉంటుంది. జీవితంలో కనీస అవసరాలను నెరవేర్చుకుంటారు. కుటుంబ సభ్యుల మీద మినహా ఇతరులపై ప్రేమాభిమానాలు తక్కువ. జీవితంలో జాగ్రత్త, భయం, పొదుపు, విజ్ఞానం సరిసమానంగా ఉంటాయి.

ఈ సంవత్సరం బాగానే ఉంది. **మన్యుపాశుపతహోమం** విధివిధానంగా చేయండి.

### *17. అనూరాధ నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు*

**ఇ**ది శని గ్రహ నక్షత్రము, అధి దేవత సూర్యుడు, దేవగణ నక్షత్రము, మధ్యనాడి, జింకయోని, నియంత్రణా వృక్షము పొగడ. ఈ నక్షత్రములో జన్మించిన వారు జలసంబంధమైన క్రీడల యందు ప్రవేశం ఆసక్తి కలిగి ఉంటారు. నైతిక ధర్మం, పెద్దలు వృద్ధుల పట్ల గౌరవం భక్తి కలిగి ఉంటారు. అవసరమైన మేరకు మాత్రమే ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకుంటారు. కాస్త ఆలస్యంగా జీవితంలో స్థిరపడతారు. పెద్దల ద్వారా స్వల్పంగా అయినా ఆస్తులు వస్తాయి. ప్రేమ వివాహాలు చేసుకుంటారు. ఎలాంటి సర్టిఫికెట్ లేకుండా కొన్ని విద్యలలో పురోగతి కలిగి ఉంటారు. విద్య పట్ల ఆసక్తి, ఉన్నత విద్యలు, అభ్యసించి అధికార పదవులు పొందుతారు. కుటుంబ ప్రతిష్ఠ కొరకు ప్రజా జీవితంలో పదవులు చేపడతారు. కీలక సమయంలో బంధువర్గం నుండి నమ్మక ద్రోహం ఎదురవుతుంది. బంధువుల్లో ఒక వర్గంతో దీర్ఘ కాల పోరాటం జరుగుతుంది. తల్లిమీద విశేషమైన అనురాగం, తండ్రి పద్ధతులు నచ్చవు. సహోదరీ, సహోదర వర్గం బాధ్యతలు నెత్తిన వేసుకుంటారు. యంత్రాలు, వాహనాలు, గృహాలు, భూములకు సంబంధించిన వ్యవహారాలు లాభిస్తాయి. విదేశీయానము, దూరప్రాంత ఉద్యోగం, విద్యా, విధానం మీద కలిసి వస్తాయి. సలహాలు చెప్పి మార్గాలు చూపి అనేకమంది పురోగతికి పునాది వేస్తారు. ఎందరు ఆత్మీయులు ఉన్నా ఏకాంతంగా ఉన్న అనుభూతి, సాహిత్య, కళారంగాలను వైరాగ్యం, వేదాంతం మిశ్రితం చేసి చూస్తారు. అలాంటి ప్రయోగాలు చేస్తారు. వైద్య విద్యలో రాణిస్తారు. సంతానం వల్ల ప్రఖ్యాతి కలుగుతుంది. ఎవ్వరిపట్లా శాశ్వత బంధం ఉన్నట్లుగా భావించరు. స్పెక్యులేషన్ లాభించదు. ఒకసారి లాభాలు పొందిన రంగంలో తిరిగి ప్రవేశించరు. నికరంగా, నిలకడగా ఉండే వృత్తి, వ్యాపార ఉద్యోగాలలో స్థిరపడతారు. వృద్ధాప్యంలో అన్ని విధాలుగా బాగుంటుంది.

ఈ సంవత్సరము మొండికిబడిన పనులు, సమస్యలు వీడిపోతాయి. మనోబలం పెరుగు తుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అందరిలో పరువు దక్కిందన్న సంతోషం మిగులుతుంది. **రుద్రపాశుపతహోమం** విధివిధానంగా చేయాలి.

### *18. జ్యేష్ఠ నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు*

**ఇ**ది బుధ గ్రహ నక్షత్రము. అధి దేవత ఇంద్రుడు, రాక్షస గణము. ఆది నాడి, నక్షత్ర యోని, హరిణి, నియంత్రణ వృక్షము విష్టి. ఈ నక్షత్రములో జన్మించినవారు రహస్యాలు కాపాడు కొనడానికి ఇతరుల రహస్యాలు తెలుసుకొనడానికి ప్రయత్నిస్తారు. చిన్న విషయాలను కూడా జాగ్రత్తగా పరిశీలించి, లోపాలను ఎంచుతారు. తగాదాలు పెట్టడమే ధ్యేయంగా జీవిస్తున్నారన్న విమర్శలు వస్తాయి. తనకు శక్తి లేక పోయినా కార్యం సాధించడానికి ప్రయత్నిస్తారు. ఇతరుల సహాయాన్ని హక్కులుగా వాడుకుంటారు. విమర్శలు సహించలేరు. ఓరకమైన ఆత్మ న్యూన్యతా భావం ఉంటుంది. ఎదుటివాళ్ళు సరదాగా చేసిన వ్యాఖ్యలు కూడా తమను కించ పరచడానికేనని వీరి ఉద్దేశ్యము. మిత్ర బేధం కల్పించడంలోను, తప్పుడు సలహాలు ఇచ్చి ప్రజలలో అపఖ్యాతి పాలు చేయడంలోను అందెవేసిన చేయి. నమ్మిన స్నేహితులు కూడా వీళ్ళని అలాగే మోసం చేస్తారు. తీవ్రమైన ద్వేషం పెంచుకుంటారు. విశేషమైన దైవభక్తి ఉంటుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటారు తన జోలు రానంత వరకు ఏ సమస్య అయినా వీరికి అందమైన ద్వీపము. భాషలకు భాష్యాలు వ్రాయగలిగిన పాండిత్యం, సౌకర్యవంతమైన ఉద్యోగం అన్యోన్య దాంపత్యం. కొందరికి సంతాన నష్టం ఉంటుంది. అయినా సంతానప్రాప్తికి, వంశవృద్ధికి ఇబ్బంది లేదు. అన్నమాట, ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోరు. సందర్భానుసారంగా అభిప్రాయాలు మార్చుకుంటారు. శాశ్వత విరోధం, శాశ్వత మిత్రత్వం ఉండదు. సాంకేతిక వైద్యవిద్యలలో ఓ ప్రత్యేక విభాగంలో నిపుణత ఉంటుంది. విదేశాల పట్ల మోజు, విహారయాత్రల పట్ల ఆసక్తి ఉంటుంది. వ్యసనాలకు దూరంగా ఉంటే జీవితం బాగుంటుంది.

ఈ సంవత్సరం ఆర్థికపురోగతి ఆశించిన స్థాయిలో ఉంటుంది. ఉద్యోగం, వివాహం సానుకూలపడతాయి. భృగుపాశుపత హోమం విధివిధానంగా చేయండి.

## 19. మూల నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది కేతు గ్రహ నక్షత్రము. అధి దేవత నిరుతి. రాక్షస గణము, ఆదినాడి, శునక యోని, నియంత్రణా వృక్షము వేగిస. ఈ నక్షత్రములో జన్మించిన వారు శక్తివంతులు అసాధారణమైన ప్రతిభా విశేషాలు వీరి స్వంతము. చిన్నతనంలో బంధువుల ఆత్మీయుల నిరాదరణకు లోను అవుతారు. జీవితంలో ప్రతిమెట్టునూ స్వయం కృషితో రూపొందించుకుంటారు. పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావడానికి అవసరమైనన్ని తెలివితేటలూ ఉంటాయి. ఎక్కిన, వచ్చిన ప్రతిమెట్టునూ దిగి కృతజ్ఞతలు చెప్పరు. జీవితంలో సాగిపోవడమే ధ్యేయం. అభివృద్ధి, అధిపత్యమే లక్ష్యం. బంధుత్వాలకు, స్నేహాలకు, నైతిక ధర్మానికి, దైవభీతికి తావు ఉండదు. కుటుంబం కోసం, పెద్దల కోసం మాత్రం కొన్ని త్యాగాలు చేస్తారు. అణుకువగా ఉండి సంసారం అన్యోన్యంగా ఉందనిపించుకుంటారు. ఆర్థిక సంబంధాలు, వ్యవహారాలు నిర్మొహమాటంగా నడిపిస్తారు. తాను పడు కష్టాలు ఇతరులు పడుతుంటే సాయం చేయరు. తనకు తెలిసినా మంచి మార్గాలు, సూచనలు, వేరొకరికి చెప్పరు. రవి, చంద్రకుజ దశలు యోగిస్తాయి. స్త్రీ సంతానం పట్ల మానసిక సంతోషం వాళ్ళు మంచి అభివృద్ధిలోకి వస్తారు. శుభకార్యాలు చేయడం కష్టతరమైన యజ్ఞంగా మారుతుంది. కీలక సమయాల్లో బంధువర్గం అండదండలు నయానో, భయానో, సాధిస్తారు. ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం. డాక్యుమెంట్స్ పరంగా మోసపోయే అవకాశం ఉంది. భాగస్వాములు లెక్కల్లో మోసం చేస్తారు. ఆకస్మికంగా ప్రజా జీవితంలోకి వస్తారు. స్త్రీ దేవతా అర్చన ఉపావాసం లాభిస్తుంది. ఆకాశయానం లాభిస్తుంది. ఆధ్యాత్మిక చింతన, దానగుణం, సామాన్యం.

ఈ సంవత్సరం స్థిరత్వం ఏర్పడుతుంది. స్వయం శక్తితో కొన్ని మంచి విజయాలు సాధిస్తారు. శుభకార్యాలు ఫలప్రదమగుతాయి. **అంగారకపాశుపతహోమం** విధివిధానంగా చేయాలి.

## 20. పూర్వాషాఢ నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది శుక్రగ్రహ నక్షత్రము, అధి దేవత గంగ. మనుష్యగణమునకు చెందిన ఈ నక్షత్రము మధ్యనాడి, వానర యోని, నియంత్రణా వృక్షము నిమ్మి. ఈ నక్షత్రము నందు జన్మించిన వారు ప్రత్యేక ఆకర్షణ కలిగి ఉందురు. విలాసవంతమైన జీవితాన్ని కోరుకొని సాధిస్తారు. స్త్రీలు జీవితంలో ఉత్థాన, పతనాలకు కారణం అవుతారు. పూర్వీకుల ఆస్తులు హరించుకుపోయి కొంతభాగం మాత్రం మిగులుతాయి. బాల్యంలో బంధువర్గం కుటుంబాన్ని మోసం చేస్తారు. పుట్టిన ప్రాంతానికి దూరంగా రాణిస్తారు. నాయకత్వ లక్షణాలు ఉంటాయి. జీవితంలో అనేక రకాల కారణాలను చూసి అనుభవించి అనుభవం గడిస్తారు. స్నేహితుల సహాయ సహకారాలతో మంచి స్థానం సాధిస్తారు. స్నేహితులతో ఉమ్మడిగా జీవితంలో చెప్పుకోదగిన విజయాలు సాధిస్తారు. విద్యా, వ్యాపార, రాజకీయ రంగాల్లో ఖ్యాతి, రాణింపు. కొంతకాలం తర్వాత మీకున్న రంగంలోనే మీ స్నేహిత వర్గం ఉన్నత సాధించే మిమ్ములను దూరంగా ఉంచుతారు. మీ ఓర్పుకి, సహనానికి పరీక్షించే సంఘటనలు ఎదురవుతాయి. ఎక్కువకాలం ఓర్పు వహించలేరు. సమాజంలో గౌరవం, స్థానంలో భయం చోటు చేసుకుంటుంది. ఏ రంగంలోనయినా ఓటమిని అంగీకరించరు. సహోదర వర్గం వల్ల అపఖ్యాతి, నమ్మిన సేవకాజనం మోసం చేస్తారు. సహోదరీ వర్గం అన్ని విధాలుగా అండగా నిలుస్తారు. ఆధ్యాత్మిక విషయాలంటే ఆసక్తి, స్వామీజీల పట్ల సదభిప్రాయం, దైవభీతి ఉంటుంది. విదేశీయానం. అక్కడ వ్యాపారాలు, వ్యవహారాలు బాగుంటాయి. సంతానం మీద ఎవ్వరి నీడ పడకుండా జాగ్రత్త వహిస్తారు. వ్యక్తిగత విషయ వ్యాపార రాజకీయ, ఉద్యోగ అధికార సంబంధమైన న్యాయస్థానాలకు సంబంధించిన అంశాల నీడలు ఏవీ కుటుంబం మీద ప్రభావం చూప కుండా జాగ్రత్త వహిస్తారు. కుటుంబ జీవితం వేరు సామాజిక జీవితం వేరు. వీటి మధ్య గోడ నిర్మిస్తారు. ఇది మంచికి దారి తీస్తుంది.

ఈ సంవత్సరం బాగుంది. ప్రతిష్ట నిలబడుతుంది. ఒక గౌరవ స్థానం లభిస్తుంది. **కుబేరపాశుపతహోమం** విధివిధానంగా చేయించండి.

## 21. ఉత్తరాషాఢ నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది రవిగ్రహ నక్షత్రము, అధి దేవత విశ్వే దేవతలు, మానుష్య గణమునకు చెందిన ఈ నక్షత్రము అంత్యనాడి, ముంగిస యోని, నియంత్రణా వృక్షము పనస. ఈ నక్షత్రములో జన్మించిన వారు సాధారణ జీవితంతో ఆరంభములు, జీవితంలో మంచి స్థితిని చేరుకుంటారు. అరుదైన అవకాశాలు లక్ష మందిలో ఒక్కరికి లభించే వీరికి లభిస్తాయి. వీరు మిత భాషలు, వినయం, విధేయత కలవారు. స్వజనులతో ప్రేమగా ఉంటారు. స్నేహాలు, పరిచయాలు వినోదంగా భావిస్తారు. సెంటిమెంట్స్‌ను కీలక సమయంలో లెక్క చేయరు. అన్యాయమైన ప్రవర్తన గలిగిన వారికి అండగా నిలబడవలసి వస్తుంది. అందరూ తప్పించుకోలేని అనేక కారణాలు ఉంటాయి. ప్రలోభాలకు లొంగరు. బంధుత్వానికి, బంధానికి కట్టుబడి అనేక కష్టనష్టాలు అనుభవిస్తారు. నిందలు పడతారు. ఇతరుల అభిప్రాయాలు ప్రచారాలు ఎంత కఠినంగా ఉన్నా స్వజనులకు అండగా ఉంటారు. సరియైన సమయంలో నిజం చెప్పే అవకాశం వచ్చినా చెప్పరు. విద్యారంగంలో, వ్యాపారరంగంలో గొప్ప ఫలితాలు సాధిస్తారు. రాహుదశ యోగిస్తుంది. పూల తోటలు, పాలు, పాడి పంటలకు చెందిన వ్యాపారాలు లాభిస్తాయి. విదేశీయాన ప్రయత్నాలు లాభిస్తాయి. మరికొందరికి అవకాశం కల్పిస్తారు. భూమి, వ్యాపారం, గనుల వ్యాపారం, శీతలపానీయాలు, ఔషధ సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. సంతానం మంచి తెలివి తేటలు గలిగి ఉంటారు. చదువు విజ్ఞానంతో తల్లిదండ్రులను మించి పోతారు. కొందరికి ఆలస్యంగా సంతానం, అల్ప సంతానం సంభవం దేవుడి పట్ల అచంచల విశ్వాసం ఉంటుంది. సేవా సంస్థలకు దేవాలయాలకు శక్తికి తగిన విధంగా సేవచేస్తారు. ధన వ్యయం చేస్తారు. తెలిసిన వాళ్ళకు అప్పుకూడా ఇవ్వరు. ఆర్థిక రహస్యాలు దాచుకోవడంలో వీరికి వీరే సాటి.

ఈ సంవత్సరము నూతన వ్యాపారాలు లాభిస్తాయి. రాజకీయ పదవి లభిస్తుంది. చదివిన చదువులకు సార్థకత చేకూరుతుంది. శనిగ్రహం వల్ల మేలు చేకూరుతుంది. **రుద్రపాశుపతహోమం** విధివిధానంగా చేయించండి.

**22. శ్రవణా నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు**

ఇది చంద్రగ్రహ నక్షత్రము, అధి దేవత మహా విష్ణువు, దేవగణమునకు చెందిన ఈ నక్షత్రము అంత్యనాడి, వానర యోని, నక్షత్ర నియంత్రణా వృక్షము జిల్లేడు. ఈ నక్షత్రములో జన్మించిన వారు ఎక్కువగా విని వీలైనంత తక్కువగా మాట్లాడుతారు. తీర్పులు చక్కగా చెబుతారు. అంతర్గత ఆలోచన మేధస్సు, ఎవ్వరికీ అర్థం కాదు. ఓర్పు ఉంటుంది. దానికి కూడా ఓ హద్దు ఉంటుంది. చనువుగా మాట్లాడే స్వభావం ఉంటుంది. అయితే నెత్తికెక్కించుకోరు. ఎవరికి ఏ విధమైన మర్యాద ఇవ్వాలో, ఎవరిని ఎక్కడ ఉంచాలో వీరిని చూసి నేర్చుకోవాలి. ఆభరణాలు, విలువైన వస్తువులు, స్థిరాస్తులు కొద్దిగా సంప్రాప్తిస్తాయి. అధికంగా స్వార్జితమే ఉంటుంది. మనోధైర్యంతో నిబ్బరంతో సాహసతవంతమైన నిర్ణయాలు తీసుకుంటారు. విజయాలు సాధించి అఖండ ఖ్యాతిని పొందుతారు. ఊహ తెలిసినప్పటి నుండి ధనానికి ఇబ్బంది పడరు. జీవితంలో అంచెలంచెలుగా పైకి వస్తారు. శత్రువర్గం ప్రతికోణంలోనూ ఇబ్బంది పెడుతుంది. ఓ బలమైన వర్గానికి నాయకత్వం వహిస్తారు. బంధుప్రీతి, స్నేహితులకు సహాయం చేయడం వంటివి చేస్తారు. ఒకరికి చేసిన సహాయాన్ని మరొకరికి చెప్పరు. కుడి చేత్తో చేసే పని ఎడం చేతికి తెలియ నివ్వరు. చదువు పట్ల శ్రద్ధ, సమాజంలో గౌరవస్థానం, వచ్చిన అవకాశాలను సద్వినియోగపరచు కొన్నది. సందర్భానుసారంగా వ్యూహం మార్చుకుంటారు. మొండి వాళ్ళని అందరూ అనుకుంటారు కాని సున్నితమైన, విశాలమైన మనస్సును గ్రహించలేరు. వ్యాపారంలో ప్రాథమికంగా భాగస్వాముల వల్ల నష్టపోయినా తదుపరి వ్యాపారంలో మంచి లాభాలు గడిస్తారు. వారసత్వ విషయాలు లాభిస్తాయి. ప్రతిష్ఠ నిలబెట్టుకుంటారు. జీవితంలో ఊహించని స్థాయికి చేరుకుంటారు. బాల్యంలో జీవితానికి,జీవితంలో చేరుకున్న అంతస్తులకు ఎంతో తేడా. ఎంతో అభివృద్ధి. దైవానుగ్రహం పుష్కలంగా ఉంటుంది. అడుగడుగునా దైవం కాపాడుతారు. దైవభక్తి, గుప్త దానాలే ఇందుకు కారణం. వైవాహిక జీవితం బాగానే ఉంటుంది. సంతానం పల్ల ప్రఖ్యాతి లభిస్తుంది.

ఈ సంవత్సరం వృత్తి, ఉద్యోగాల పరంగా మేలు జరుగుతుంది. శుభకార్యాలు ఓ కొలిక్కి వస్తాయి. దిగులు తీరుతుంది. **మహాపాశుపతహోమం** విధివిధానంగా చేయాలి.

**23. ధనిష్ఠ నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు**

ఇది కుజగ్రహ నక్షత్రము అధి దేవత అష్టవసుడు, రాక్షస గణమునకు చెందిన ఈ నక్షత్రము మధ్య నాడి, సింహయోని, నక్షత్ర నియంత్రణా వృక్షము జమ్మి. ఈ నక్షత్రమందు జన్మించినవారు మంచి బుద్ధి కుశలత గలిగినవారు. తెలివితేటల్ని సక్రమమైన మార్గంలో ఉపయోగిస్తే శాశ్వత కీర్తి లభిస్తుంది. జీవితంలో ఉన్నత శిఖరాలు పెద్దగా శ్రమ లేకుండా అంది వస్తాయి. అండగా నిలబడే బలవంతులైన వ్యక్తులు, జీవితంలో ప్రతి సంఘటనలోను ఆదుకుంటారు. అధికారులుగా, వ్యాపార వేత్తలుగా, రాజకీయ నాయకులుగా రాణిస్తారు. మంచి వాక్ చాతుర్యం ఉంటుంది. రహస్యాలు దాచలేరు. దానగుణం ఉంటుంది. మూర్ఖమైన నిర్ణయాలు తీసుకొని నష్టపోయి స్వజనులను కష్టపెడతారు. అనవసరమైన విషయాలను గోప్యంగా ఉంచే ఆత్మీయులను దూరం చేసుకుంటారు. ధనం పొదుపు చేయాలని భావిస్తారు. ఆచరణలో సాధ్యం కాదు. అందరికీ సాయం చేస్తారు. డబ్బు చేతిలో నిలబడదు. స్థిరాస్తుల రూపంలోనే నిలబడతాయి. మేధావులుగా భావిస్తారు. తప్పులేదు. కాని ఇతరులతో సంప్రదించకుండా కనీసం ఆత్మీయ వర్గంతో సంప్రదించకుండా చేసే నిర్ణయాలు నష్టం తెస్తాయి. దుష్టులను భాగస్వాములుగా ఎన్నుకొని వ్యాపారం వాళ్ళకి అప్పజెప్పుతారు. ఫలితాలు కూడా తగినట్లుగానే ఉంటాయి. మధ్యవర్తి సంతకాల వల్ల కోర్టు తీర్పుల వల్ల నష్టపోతారు. పైసాకు చెల్లని వ్యక్తిత్వం లేని మనుషులను నెత్తికెక్కించుకొని ఆపై అందలం ఎక్కించి కష్టాలు కొని తెచ్చుకుంటారు. చదువు సంస్కారం ఉపయోగపడి మంచి అధికారిగా రాణిస్తారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉంటేనే జీవిత పురోభివృద్ధి. సంతానాన్ని గారాబం చేయడం సహజం అందులో అతి పనికి రాదు. పెంపకంలో లోపాలు ఉన్నా సంతానం బాగుపడతారు. కుటుంబానికి ప్రఖ్యాతి తెస్తారు. శని, బుధ, మహర్దశలు, శుక్ర మహర్దశ యోగిస్తాయి.

ఈ సంవత్సరం వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. శుభకార్యయత్నాలు ఫలిస్తాయి. ఎలాంటి పోటీపరీక్షలలోనైనా నెగ్గుతారు. ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తారు. నిరుద్యోగులకు మంచికాలం **మహాపాశుపతహోమం** విధివిధానంగా చేయాలి.

**24. శతభిష నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు**

ఇది రాహు గ్రహ నక్షత్రము, అధి దేవత వరుణ దేవుడు, రాక్షస గణమునకు చెందిన ఈ నక్షత్రము ఆదినాడి, అశ్వయోని, నియంత్రణా వృక్షము అరటిచెట్టు. ఈ నక్షత్రములో జన్మించిన వారికి అన్నిరంగాల్లో స్నేహితులు ఉంటారు. వీళ్ళవలన ఉపయోగాలు ఆశించరు. వాళ్ళకు ఎక్కువగా సహోదరి, న్యాయపరమైన, రాజకీయపరమైన చిక్కులు తెచ్చుకుంటారు. ఇంట్లో అనాదరణ, వ్యతిరేక వాతావరణం కలుగుతుంది. స్పెక్యులేషన్ లాభిస్తుంది. అధిక మొత్తంలో ధనాన్ని త్వరగా సంపాదిస్తారు. ఎగుమతి వ్యాపారం కలిసి వస్తుంది. రవాణా వ్యాపారం కొంతకాలం కలుసుబాటు. మధ్యవర్తిగా, కమీషన్ ఏజెంట్‌గా, బిజినెస్ ప్రమోటర్స్‌గా రాణిస్తారు. పురాతన సంపద వల్ల లాభాలు చిక్కులు వస్తాయి. వీలునామా వల్ల లాభపడతారు. స్థిరమైన ఉద్యోగం, సంపాదన లేక కొంత కాలం ఇబ్బందులు సంభవం. శని మహర్దశలో స్థిరత్వం సాధిస్తారు. రాజకీయ వ్యూహం ఫలిస్తుంది. ఉద్యోగంలో ఇబ్బందులు ఎప్పుడూ ఉంటాయి. వాటిని ఎప్పటికప్పుడు అధిగమిస్తారు. ఆర్థిక సహాయం ఎల్లవేళలా ఎవరికో ఒకరికి చేయాల్సి వస్తుంది. జూదం వల్ల జీవితంలో అపశృతులు, సంతానం మంచి స్థితి సాధిస్తారు. వాళ్ళ కోసమే జీవితంలో అనేక సౌఖ్యాలు త్యాగం చేస్తారు. వివాహాది శుభకార్యాలు మొండికి బడతాయి. పట్టుదలతో వాటిని పూర్తి చేస్తారు. కోరికలు, అవసరాలు అనంతాలు ఒకదాని వెంట ఒకటి పుట్టుకొస్తాయి. ఇది మీ విషయంలో నిజం అవుతుంది. పొదుపుగా ఉంచడం ఆత్మీయతతో

అన్ని విషయాలు అరమరికలు లేక తెలియజేయడం వల్ల మేలు జరుగుతుంది ఎవరి మెప్పుకోసమో సొంత వారిని దూరం చేసుకోవద్దు. ఆధ్యాత్మిక చింతన నైతిక ధర్మం ఎల్లవేళలా కాపాడుతుంది. ఈ సంవత్సరం నూతన ఉద్యోగం, నూతన బాధ్యతలు నిర్వహిస్తారు. సమాజంలో మీ స్థాయి పెరుగుతుంది. **అఘోరపాశుపతహోమం** విధివిధానంగా చేయాలి.

### 25. పూర్వాభాద్ర నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది గురు గ్రహ నక్షత్రము. అధి దేవత అజైక పాదుడు. మానుష్య గణమునకు చెందిన ఈ నక్షత్రము ఆదినాడి, సింహయోని, నియంత్రణా వృక్షము మామిడి.

ఈ నక్షత్రములో జన్మించిన వారు గురువు వల్ల, మేధావుల పట్ల సలహాదారుల వల్ల మంచి స్థితిని సాధిస్తారు. చాలా రంగాలకు సంబంధించి అవగాహన హరిజ్ఞానం ఉంటుంది. పెద్దల పట్ల గౌరవం, భయం కలిగి ఉంటారు. వృత్తి, ఉద్యోగాల పరంగా ఎవ్వరి సలహాలు తీసుకోరు. ఏక పక్ష ధోరణి ఇందువల్ల కష్టాల నెదుర్కొంటారు. అన్నీ తనకే తెలుసునన్న భావన మంచికి దారి తీయదు. స్నేహాలు, విరోధాలు, వెంటవెంటనే ఏర్పడతాయి. వ్యతిరేకమైన అభిప్రాయాలను వ్యక్తం చేయడం వల్ల నష్టం కలుగుతుంది. సమయం వచ్చే వరకు వేచి ఉండే ఓర్పు ఉండదు. నిజాయితీ, సత్ప్రవర్తన ఉద్యోగపరంగా వృత్తి పరంగా ఉంటుంది. నిజాయితీపరులకు అందరూ విరోధులేనని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. వీరి శక్తిని ఇతరులు చెబితే తప్ప సద్వినియోగం చేసుకోలేరు. కళా సాహిత్యరంగాల్లో రాణిస్తారు. దేశదేశాలు విహరిస్తారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉంటాయి. కాని ధనం ఎప్పటికప్పుడు జీవితంలో అదృష్టం వల్ల పైకి వచ్చారన్న ప్రచారం ఉంటుంది. సంతానాన్ని అతి గారాబం చేస్తారు. లేకపోతే విచక్షణారహితంగా బాదుతారు. ఆర్థికంగా స్థిరత్వం సాధించిన తదుపరి దాన గుణం ఉంటుంది. తనకు మాలిన దానం చేయరు. పిసినారులు కారు. దైవభీతి ఉంటుంది. సామాజిక సేవలో పేరు వస్తుంది. రాజకీయ పదవులను సద్వినియోగం చేసుకుంటారు. అధిపత్య పోరు ప్రతిచోటా ఇబ్బందిపడుతుంది. వైవాహిక జీవితం అన్యోన్యత సామాన్యం.

ఈ సంవత్సరము చాలా బాగుంది. ఆర్థిక పురోగతి పొదుపు ఉద్యోగం, వివాహం కలిసి వస్తాయి. స్త్రీల వలన మేలు జరుగుతుంది. అధికార స్థానాన్ని పొందుతారు. మీ అంతస్తు పెరుగుతుంది. **రుద్రపాశుపతహోమం** విధివిధానంగా చేయాలి.

### 26. ఉత్తరాభాద్ర నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది శని గ్రహ నక్షత్రము, అధి దేవత అహిర్బుధ్న్యుడు. మానుష్య గణమునకు చెందిన ఈ నక్షత్రము మధ్యనాడి. గోవు యోని, నక్షత్ర నియంత్రణావృక్షము వేప. ఈ నక్షత్రములో జన్మించిన వారు వినయ విధేయతలు కలిగి ఉంటారు. పెద్ద, చిన్న వయస్సు తారతమ్యాలను గమనించి మసలుకుంటారు. చదువు మీద మంచి స్థాయి సాధిస్తారు. ఉన్నత విద్యాభ్యాసం, విదేశీ విద్యాభ్యాసం, అధికార పదవులు కలిసి వస్తాయి. వివాహ జీవితం బాగుంటుంది. ఎప్పటికి చక్కని వ్యూహరచనతో, పొదుపుగా సంసారాన్ని కొనసాగిస్తారు. హెచ్చులు చెప్పుకొనడం ఇతరులను కించరచడం చేయరు. ఇతరులకు అనవసరం రూపాయి ఖర్చు చేయరు. ఇతరుల సొమ్ము పైసా కూడా ఆశించరు. భూమి వాహన మీద హోదాలు కలిసి వస్తాయి. కుటుంబ చరిత్ర వల్ల తండ్రి వల్ల మేలు కలుగుతుంది. సంతానం వల్ల ప్రఖ్యాతి వస్తుంది. ఇతర భాషలు నేర్చుకుంటారు. మంచి హాస్య ప్రియులు అన్ని విషయముల పట్ల అవగాహన కలిగి ఉంటారు. అబద్ధాలు చెప్పి ఇతరులను మోసగించలేరు. మంచి స్నేహ స్ఫూర్తి కలిగి ఉంటారు. ఉన్నతమైన స్థానాలలోని వ్యక్తులకు ఇష్టులుగాను, సలహాదారులుగా ఉంటారు.

ఈ సంవత్సరం మీ సమస్యలను ఇతరులు భుజానికెత్తుకొని పరిష్కరిస్తారు. ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. వివాహ ప్రయత్నాలు వాయిదా వేస్తారు. అయినా మంచి సంబంధం కుదురుతుంది. రాజకీయం లాభిస్తుంది. రుద్రపాశుపతహోమం విధివిధానంగా చేయండి.

### 27. రేవతి నక్షత్రములో జన్మించిన వారి సాధారణ లక్షణములు

ఇది బుధ గ్రహ నక్షత్రము, అధి దేవత పూషణుడు, దేవగణ నక్షత్రమునకు చెందిన ఈ నక్షత్రము అంత్యనాడి, గజయోని,నియంత్రణా వృక్షము విప్ప. ఈ నక్షత్రములో జన్మించిన వారు కనిపించని మేధావులు, ఆడంబరం తక్కువ. గణితంలో మంచి ప్రజ్ఞ కలిగియుంటారు. దౌర్జన్యం, తగాదులకు దూరంగా ఉంటారు. అనేక రకాల విజ్ఞానం గ్రంధాలను పఠిస్తారు. వేద వేదాంగాలసారాన్ని తెలుసుకోవాలన్న తపన ఉంటుంది. ఇతరుల ధనానికి ఆశపడరు. కష్టపడేతత్వం, తొందరగా కోపం రాని తత్వము. ప్రశాంతంగా, నిబ్బరంగా సమాధానాలు చెప్పడం అన్ని సమస్యలన్ని పక్కనబెట్టి చక్కగా నిద్రించడం, స్నానం పట్ల మక్కువ. వీరి లక్షణాలు ఆర్థికంగా మంచి స్థితిని జీవిత మధ్య భాగం నుండి సాధిస్తారు. వ్యాపారంలో మోసం చేసే భాగస్వాముల ఎత్తుల నుండి తప్పించుకుంటారు. ముఖ్యమైన ఘట్టాలలో వెన్నుదన్నుగా ఉంటే ఆత్మీయ వర్గం ఉండదు. ఒక సందర్భంలో ఉన్నా వాళ్ళ వల్ల పెద్ద ప్రయోజనం ఉండదు. దూరప్రాంతాలు సందర్శిస్తారు. అక్కడ చదువుకునే యత్నాలు స్థిరపడే యత్నాలకు బంధువుల నుండి మంచి సహకారం లభిస్తుంది. వినూత్నమైన వ్యాపారాలలో కీలకమైన అధికార పదవులలో రాణిస్తారు. ప్రజలలో మంచి పేరు ఉంటుంది. కుటుంబాన్ని, నమ్ముకున్న వాళ్ళనుపైకి తీసుకురావాలని ప్రయత్నిస్తారు. సహాయం చేస్తారు. వివాహ జీవితం ఆరంభంలో కొన్ని ఒడి దుడుకులుంటాయి. తదుపరి సర్దుకుపోతారు. వీరి జ్ఞాపకశక్తి, సాహిత్యరంగంలో అభిరుచి. పాడిపంటలకు సంబంధించిన వ్యాపారాలు కలిసి వస్తాయి. సంతానం ప్రేమగా, గౌరవంగా చూస్తారు. మంచితనంతోనే జీవితంలో ముఖ్యమైన విషయాలను అనుకూలం చేసుకుంటారు.

ఈ సంవత్సరం స్థిరాస్తుల పరంగా మంచి ఫలితాలు సాధిస్తారు. కుటుంబంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుంది. ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ విషయాలు విజయవంతం అవుతాయి. **అంగారకపాశుపతహోమం** విధివిధానంగా చేయండి.

***